
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

5-9-80
90 పైసలు




ఆఫీసరుగారి గేదె!

ఈ నవయువకుడుగారు ఓ బ్యాంకులో ఆఫీసరు. బ్రాంచి మేనేజరు.... కానీ, రోజూ తెల్లారక ముందే లేచి గేదెను తోలుకుంటూ ఊళ్లోని వాడకందార్ల ఇళ్లకు వెళ్ళి, పాలు పితికి పోసి వస్తుంటాడు. ఏ లోటూలేని ఈ కొత్త పెళ్లికొడుకు అన్ని సరదాలూ, సుఖాలూ చంపుకుని ఇలా ఎందుకు చేస్తున్నాడు? ఇదేమన్నా జబ్బా...? లేక...?
విశ్వకథా విపంచి ''విపుల'' సెప్టెంబరు సంచికలో తమిళ కథ ''బ్యాంక్ అల్లుడు'' చదివితే తెలుస్తుందీ నిగూఢ రహస్యం. దేశంలో కెల్లా అత్యధిక పాఠకుల చేత చదువబడే వార, మాస పత్రికలు తమిళ భాషలోనే ఉన్నాయి. మరి ఆ భాషలో వెలువడుతున్న కథానికా సాహిత్యం ఎటువంటిది? సెప్టెంబరు ''విపుల'' ప్రత్యేకంగా విభిన్న రకాల తమిళ కథలను అందజేస్తోంది. కథానికాభిమానులకు ఇదొక సదవకాశం.

కథలు గాక అదనంగా ఎన్నో కార్టూన్లు, జోకులు, విచిత్ర విశ్వ విశేషాలు
కూడా ప్రచురిస్తోంది 'విపుల'. ప్రతి కథకూ రెండు రంగుల్లో ఆకర్షణీయ
చిత్రాలు, రంగుల ఆఫ్‌సెట్ ముద్రణ.
132 పేజీలు, వెల **125** పైసలే!

విపుల

ప్రతి నెలా 1 వ తేదీకి వెలువడే విశ్వకథా వేదిక!




జుట్టు అసలు ఎందుకు ఊడుతుందని ?
జుట్టుపైన ప్రకృతిలోని చాలావాటి ప్రభావం పడుతుంది. వాటి ఋతువులు, మార్పు వాతావరణం, ఎండ, చెమట, అస్వస్థత, ఆందోళన, కుళాయి నీళ్ళలో కలిసిన క్లోరిన్ ఇవి సరే. జుట్టు పూడి, రాలి పోవడానికి ఇటన్నిటి కన్న ముఖ్యమైన కారణం, దానికి సరియైన ప్రమాణంలో పోషణ అందక పోవడం. మరి వచ్చే చిక్కేమిటంటే, మీకు బజార్లో ఎక్కువగా దొరికే కేశ సంరక్షణ కోసం వాడే నూనెలు శుద్ధమైనవి కాకపోవడం. దాంతోటే, ఆధునిక నాగరికత మోజులో పడి ప్రకృతి సహజమైన నూనెలపైన విముఖత పెరగటంతో యిది మరి చిక్కు సమస్య అయింది.
కొబ్బరినూనె తర తరాలనుంచీ, అంటే మీ అమ్మమ్మగారి, వాళ్ళమ్మగారి, వాళ్ళ అమ్మమ్మ గారి అందమైన తలకట్టు, జుట్టులోని కీలకం.
తరాలనుబట్టి స్త్రీలు శుద్ధమైన, తాజా కొబ్బరి నూనె వాడి ఒత్తయిన జుట్టు పెంచుకుంటూ, ఆ జుట్టు ఊడి పోకుండా కాపాడు కుంటూన్నారు.
అసలు కొబ్బరినూనె పరిశుద్ధత, తాజాదనం ఋజువు చేసుకోడానికి 3 ఉపాయాలు :
మీరు వాడే కొబ్బరి నూనెను పారాచూట్ కొబ్బరి నూనెతో పోల్చి చూడటానికి తేలికైన 3 పరీక్షలని చెయ్యండి.
1. చూడండి. ఆ నూనె పారదర్శకమై అటూ యిటూ కనిపించేలా ఉండాలి.
2. వాసన చూడండి. ఇది పాచి వాసన లేకుండా తాజాగా సరియైన వాసనతో ఉండాలి.
3. ఈ నూనె సరిగ్గా, ఆగకుండా, సహజంగా పొరగలిగి ఉండాలి.
మరి మీ జుట్టుకు యీ పరీక్షలకి నిలవ గలిగిన శుద్ధమైన, తాజాదనంగల కొబ్బరి నూనెనే రాసుకోండి.
పారాచూట్
కొబ్బరి నూనె—
నూనెల్లో సర్వోత్తమం, ప్రకృతి సహజత్వం, పరిశుద్ధత, తాజాదనం, వీటి సంగమం.
PARACHUTE
COCONUT OIL
స్వచ్ఛంగా, తాజాగా, సువాసనతో, బలాన్నిచ్చే వాటితో నిండినది.
SIMOES/BOI/3/80A TL

పట్టిన కలం ప్రక్కన పెట్టిని

కథక చక్రవర్తి కొడవటిగంటి


తెలుగులో కథల సామ్రాజ్యాన్ని మకుటంలేని చక్రవర్తిగా ఏభైయేళ్ళు పరిపాలించిన "చందమామ" కుటుంబరావుగారు పదవీ విరమణ చేశారు. పట్టిన కలం ప్రక్కన పెట్టని రచయిత కామ్రేడ్ కొడవటిగంటి డెబ్బై ఒక్కఏళ్లకే ఆగస్టు 17న అంతిమశ్వాస తీసుకున్నారు. ఆర్భాటంలేని కథాకథన శైలితో వస్తువుకి సిద్ధాంతానికి కథలలో ప్రాధాన్యత ఇవ్వవలెనన్న ఆదేశిక సూత్రాలను పాటించిన కుటుంబరావుగారిని ఆధునికరచయితల కుటుంబాలు నాలుగైదు తరాలుగా పెద్ద దిక్కుగా చూసుకుంటూ వస్తున్నాయి !

'జర్నలిస్టు' అంటే 'జెనరలిస్టు' అన్నమాట— అనే వారుట ఆయన. ఆంధ్రపత్రిక వీక్లీ డైలీలలో పని చేసిన సీనియర్ జర్నలిస్టు కొడవటిగంటి వారి 'కలానికి' అటూ ఇటూ కూడా "వాడి"—వ్యాసాలు రాసి చర్చలు లేవదియ్యడంలో ఆయనదొక ఒరవడి —మార్క్సిస్టు సిద్ధాంత అధ్యయనంలో అందెవేసిన చెయ్యి—

"కథల కర్మాగారంగా" ఆయన్ని మిత్రులు, అభిమానులు చెప్పుకుని మురిసిపోయే వాళ్ళు. పట్టుమని పదినవలలే రాసినా 'తార'అన్న నవలకి రాష్ట్ర సాహిత్యఅకాడమీ అవార్డు అందుకుని ఆయనఆ అవార్డుకి ఒక విలువను అందించారు. 'చదువు' జీవితం, ఉద్యోగం అన్నవి ఆయన నవలలపేర్లు.ఆయనమూడు రంగాలను అన్వేషించి, శోధించి, రచనలు చేశారు. 'ఫిజిక్సు'ని తెలుగులో 'అరటిపండు' వలచి అందించినట్లు రాసి, "పాప్యులర్ సైన్సు" రచనలకి 'ఒజ్జబంతి' అయిన యీ బహుముఖ ప్రజ్ఞాశాలి ప్రభావం తెలుగులో వచనం రాసుకునే వాళ్లందరికీ ఏదో ఒక దశలో అనుసరణీయయోగ్యమైన పంథాగా తోచి ఉంటుంది.

ముప్పై ఏళ్లనాటి "ఆంధ్రజ్యోతి" మాస పత్రికలో కాబోలు ఆయన రాసిన కథలు యివాల్టి దాకా, జ్ఞాపకంవుండి పోయాయి! డిటెక్టివ్ రచనలు సినిమా రివ్యూలు కూడా నేను చేయగలనంటూ టి.వి.శంకరమ్ [ఏ.ఏ.ఫెంయర్‌లాగ] నాటిస్వతంత్రలో ఆయన చేసిన రచనలు కూడా సాహిత్య విలువలు గలవిగా అభిమానులు అందుకున్నారు.

తెనాలి [1909] లో పుట్టి విజయనగరంలోను కాశీలోను చదువుకుని, మద్రాసు మెట్టిన కుటుంబరావుగార్ని తెలియకుండా, చదవకుండా తెలుగులో రచనలు చేసే వాళ్ళు ఎక్కాలురాకుండా లెక్కలు చేస్తున్నట్లు అవస్థలుపడతారు! శ్రీ కొడవటిగంటికుటుంబ



రావుగారు మనోవిశ్లేషణ ప్రాధాన్యత గల కథలను రాస్తూ, మధ్యతరగతి ప్రజల మనోభావాలకు అద్దంపట్టడమేగాక యీ "జాతి"ని జాగృతం చేయడానికి నిరంతరం తన కథలలో తంటాలుపడ్డ సాహిత్య వీరుడు!

అంత రాసినా కూడా యీ "కథక భీష్ముడు"కి కీర్తి కండూతి ఉండవలసినంతలేదు. సినిమాతారలు క్రీడారంగ తారలుపోయినప్పుడు ఒకోసారి అంటూంటాము వాళ్ల ఆస్తిపాస్తులు,అంతులేనన్ని ఉన్నాయి— లెక్క పెట్టలేం అని. అట్లాగా కుటుంబరావుగారి ఆస్తి అయిన "రచనల" కోశాగారంలో ఎంత ఆస్తి ఉందో తెలియదు. అంత "కథైశ్వర్యాన్ని" తరువాతి తరాలవారికి వదిలేసి వెళ్లిపోయాడాయన. ఆయన భౌతికంగాలేని లోటును కుటుంబ సభ్యులతోపాటు 'తెలుగు అక్షరాస్యులంతా' పంచుకుంటున్నారు.

(పీ రా జీ)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–1972]
శుక్రవారం : 5-9-'80
రౌద్రినామ సం. శ్రావణ బ. ఏకాదశి
సంపుటము 73 : సంచిక 54
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 49-40
ఆరు మాసాల చందా రు. 24-70
విడి ప్రతి వెల 90 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
మిస్ సింథల్ కపాడియా
[ఫోటో : జగ్‌మోహన్]

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

1980 దీపావళి కథల పోటి

మొత్తం రు. 5000 ల బహుమతులు

ఈసారి కూడా దీపావళికి కథానికల పోటీ పెడుతున్నాము.... పోయినేడాదిలాగే యీ ఏడు కూడా సంపాదకుని ఎన్నికలో ఉత్తమంగా వచ్చిన ఐదు కథలను ఆంధ్ర సచిత్ర వారపత్రిక **దీపావళి** సంచికలో, ఆ తరువాతి సంచికలో వేస్తాము. అటు తరువాత పాఠకుల బ్యాలట్ నిర్వహిస్తాము.

ముగింపు తేదీ **15-9-'80** సోమవారం

పోటీలో ఎన్నికైన ఐదు కథలకు ఒక్కొక్కదానికి రు **600** లు చొప్పున బహుమతులు యిస్తాము. అటు తరువాత బ్యాలెట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో వచ్చిన మూడు కథలకు రు. **600**, రు. **500**, రు. **400** వంతున అదనపు బహుమతులు యివ్వడమే గాక మిగిలిన రెండు కథలకు రు. **250** ల చొప్పున కన్సొలేషన్ బహుమతులను అందజేస్తాము.

★ 'కథానిక' ఆంధ్ర సచిత్ర వారపత్రికలో నాలుగు పేజీలు మించకుండా వుండాలి. 12 అరటావులు దాటకుండా వ్రాస్తే చాలు. నిడివి ఎక్కువ అయిన కథలకు బహుమతి రావటం అవకాశాలు చాలా తక్కువ అని గమనించాలి.

★ కథావస్తువు తెలుగువారి సామాజిక జీవితానికి సంబంధించి వుండాలి.

★ అనువాదం, అనుసరణ, అనుకరణ, కాపీ కథలు పంపకూడదు. ప్రసారమైన, ప్రచురణ అయిన లేదా ఇతర పత్రికలకు పంపబడి పరిశీలనలో వున్న కథలు అసలే పంపకూడదు.

★ పై అంశాల మేరకు హామీ పత్రం ప్రతి కథతో పాటు విధిగా వుండి తీరాలి. కలం పేరు వాడినా అసలు పేరు, యింటి పేరు సహా పూర్తిగా విడిగా స్పష్టంగా పూర్తి చిరునామాతోపాటు అందిన కథలనే పరిశీలించ వీలవుతుంది.

★ కథలతోపాటు రచయితల పేర్లు వడవు, బ్యాలెట్ తరువాత వారి పరిచయంతోనే వేస్తాము.


★ రచనపై పేచీలు వస్తే రచయితలే బాధ్యత వహించవలసి వుంటుంది.

★ పోటీలో నెగ్గిన కథల రచయితలు తమ ఫోటో జీవిత విశేషాలు మొదలైనవాటిని పంపి వాటి ప్రచురణకు అంగీకరించాలి.

★ ముగింపు తేది దాటిన తరువాత అందిన కథలను మామూలు ప్రచురణకు వీలువెంబడి పరిశీలిస్తాము. పోటీకి పంపిన కథలను ఏ పరిస్థితులలోను త్రిప్పిపంపలేము.

—సం॥

లోకంపోకడ *



ఉత్తరాలు

ముఖచిత్రం

22—8—80నాటి మా అభిమాన ఆంధ్ర పత్రిక వారపత్రిక మురళీమోహన్, రాజ్యలక్ష్మి జంట ముఖచిత్రంతో ఎంతో ఆకర్షణీయంగా ఉంది. కథల్లో మనిషికథ పత్రికకే హైలైట్.

ఎస్. మాధవరావు, ఎస్. అప్పారావు (విలసగ్రామము)

1—8—80న తేదీన వెలువడిన మా అభిమాన వారపత్రికపై ముఖచిత్రం అక్కినేని (మా అభిమాని) చూడముచ్చట కలుగుతున్న అతని గంభీరత్వమును ఈవారము ఈ పత్రిక చాలా ఆనందమును కలిగించినది.

ఇందులోని కథలు మనసడికోసం, పాడవేలరేడికా బాగున్నాయి. ఇక పోతే సీరియల్ క్రొత్తగా ప్రచురిస్తున్న మువ్వలమురళి ఇంతవరకు బాగానే సాగుతోంది. రాబోవు పత్రికకోసం ఎదురుచూడవలసివస్తున్నది. ఈ పత్రిక మాకు చాలా ఆలస్యముగా అందుతున్నది. కారణం యీ ప్రాంతానికి పత్రిక అభిమానులు తక్కువ అని అనుకుంటున్నాను. మా ఏజెంటుని బాగా వత్తిడిచేసి మరీ తెప్పించుకొనుట జరుగుచున్నది. మధ్యలో ఏ వారం డైనా తప్పితే మనస్సు చాలా బాధాకరంగా ఉంటుంది.

దేవరకొండ మోహన్‌రాం (వెంగుళూరు)

కార్టూన్స్

15—8—80 ఆంధ్ర పత్రిక వారపత్రికకు మా అభిమాన నటుడు కృష్ణంరాజు ముఖచిత్రం ఎంతో శోభాయమానంగా ఉంది. మంచి మంచి సీరియల్స్ వేస్తున్నందుకు మీకు మా అభినందనలు. కార్టూన్స్, జోక్స్ ఆడువులు పన్నుతున్నాయి. కథలు చాలాబాగున్నాయి. "పాలాక్షుని డైరీ" అను పేజీలో మాకు తెలియని విషయాలు కూడ తెలుస్తున్నాయి.

కుమారి మునిగెల శోభారాణి [ఘణంగూర్‌కాలనీ]

పాలాక్షుని డైరీ

మురళీమోహన్, రాజ్యలక్ష్మి ముఖచిత్రంలో వెలువడిన ఈవారం పత్రిక నున్నుల్ని విశేషంగా ఆకట్టుకుంది.

ముఖ్యంగా ఈ వారం 'సారూప్యం' 'తేడా' అన్న కథలు మాకు బాగానచ్చాయి. జీవితగమ్యం, మువ్వల మురళి సీరియల్స్ గల గల పారుతున్న సెలయేరులా హాయిగా సాగిపోతున్నాయి. ప్రపంచంలో జరిగే వింతలను పాలాక్షుని డైరీ ద్వారా అందిస్తున్నందుకు మా స్పెషల్ థాంక్స్.

టి. హనుమంతరెడ్డి, బంగ్లబాబు, పెంటయ్య
వై. ప్రేమలత [పర్వ]



సీరియల్

జీవితగమ్యం

శ్రీమతి యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

గేటు తెరిచేవుంది. రిక్షా దిగి, రిక్షావాడికి డబ్బులిచ్చేసి పంపించి లోనికి వెళ్ళింది. కాంపౌండులో ఓ మూల మధ్యవయస్కులో ఉన్న వాడొకడు పూలమొక్కల చుట్టు మొలచిన గడ్డిని త్రవ్వితీస్తున్నాడు.

కోమలి ఆ ఇంటి తలుపును తోసుకుని హాలులోనికి వెళ్ళింది. అక్కడెవరి సందడి వినిపించలేదు. 'ఈ ఇల్లేం ఇంత నిశ్శబ్దంగా ఉందేమి చెప్మా', అని అనుమానంతో బాటు చిన్న జంకు మళ్ళీ కల్గింది.

హాలులో నిలబడి– "సార్!" అని గట్టిగా కేకేసింది. ఎవ్వరు పలక లేదు. ఎందుకేనా మంచిది, తిరిగి వెళ్ళిపోదామని అనుకుంది. అంతలో మేడపైని బాల్కని లోకి మోహనరావు వచ్చేడు.

"హలో– మిస్ కోమలి! వచ్చేరా, మేడ పైకి రండి. మీకోసమే వెయిట్ చేస్తున్నాను."

మంత్రముగ్ధలా కోమలి హాలో ఉన్న మెట్లెక్కి మేడపైనున్న గదిలోకి మోహనరావు వెనుక వెళ్ళింది. అది ఓ పడక గది. ఏయిర్ కండీషన్డు గది. చల్లగా హాయిగా ఉంది. గది మధ్యలో చక్కని తివాసి ఉంది. దాని ప్రక్కన రెండు మంచాలున్నాయి. డన్ లప్ పరుపులు, వాటి పైన చక్కని డిజైన్లతో ఉన్న పిల్లో దుప్పటి, ఓ వారగా కిటికి వద్ద ఓ మెత్తని సోఫా, ప్రక్కన డ్రెస్సింగు టేబిలు పైని విన్నెన్నో ఖరీదైన టాయిలెట్ సామాన్లు. కిటికీలకు నీలం రంగుపిల్లు కర్టెన్లు. ఆ గది చాలా సుందరంగా ఉంది. కోమలి ఆ గదిలోకి ప్రవేసించగానే తలుపులు వాటంతట అవే మెల్లగా మూసుకున్నాయి. మోహనరావు గదిలో సోఫా దగ్గర నిల్చుని సిగిరెట్టు కాలుస్తున్నాడు. టేబిలు పైన నగంత్రాగి ఉంచిన బ్రాంది గ్లాసుంది.

"ఏమిటసార్! మీ భార్య పిల్లలు ఏరి? మీ ఫామిలీ ఫ్రండ్సు ఏమయ్యేరు? మీ నౌకరి వాళ్ళేరి?"

"వాళ్ళందరి గొడవ ఇప్పుడెందుకు?"

"సార్! ఉత్తరాలన్నారు– ఏవవి? టైపు మిషను ఏది? ఈ గదిలో నేనుండడం భావ్యంకాదు. నేను క్రింద హాలు లోనికి పోతాను," అని వెను తిరిగింది. వెంటనే మోహనరావు తలుపు దగ్గరకు వచ్చి–

"ఆగు కోమలీ, తొందరపడకు! ఒక్క సారి నా మాట విను. నిన్ను నేను విలితగాఢ ప్రేమిస్తున్నాను."

"ఏం, మీ భార్యను మీరు ప్రేమించడం లేదా?"

"లేదు, అందుకే నువ్వు నాకు కావాలి"

"అంటే మీరు మీ భార్యకు విడాకు లిస్తారా? నన్ను పెండ్లి చేసుకుంటారా?"

"డోంట్ బి సిల్లీ– నాకు పిల్లలున్నారు. అందుకే అది సంభవం కాదు. మనం ప్రేమికులుగా వుందాం."

"అంటే నన్ను మీరు ఉంపుడుకత్తెగా ఉంచుతారా?"

"అంత పెద్దమాటవనకు. నిన్ను నేను నా హృదయంపై వుంచుతాను. నీకు కావల్సినంత జీతమిస్తాను. నీకు కావల్సిన నగలు, చీరలు కొనిస్తాను. నామాట విను. నాకోరిక తీర్చు" అని కోమలి వైపుకు రెండడుగులు వేశాడు.

కోమలి కోపంతో, అసహ్యంతో ఊగి పోతూంది.

"ఆగండి. ముందుకు రావద్దు– ఇది మీ నిజస్వరూపమనుకొంటాను. ఇందుకేనా అప్లికేషన్సుతో బాటు ఫోటోలు కూడ పంపమన్నారు. సిగ్గు లేదూ! ఒంటరిగ ఉన్న ఆడపిల్లను, మీ ఇంటికి మోసంచేసిరప్పించి

జరిగినకథ 12 విమలమ్మ భర్త గోపాలం బ్యాంకులో చీఫ్ అకౌంటెంట్‌గా పని చేస్తుంటాడు. వీరి పిల్లలు భాస్కర్, కోమలి. గోపాలం బావ రాఘవరావు విలాస పురుషుడు. ఉద్యోగంలో చేరిన దగ్గర్నుండి గోపాలం కూడబెట్టిన డబ్బును, వ్యాపారంలో నష్టమొచ్చిందనే నెపంతో రాఘవరావు నోటు వ్రాసి తీసుకుంటాడు. గోపాలం అన్న బలరాం కూతురు లక్ష్మి రామునాయుడిని ప్రేమిస్తుంది. అతనితో లేచిపోతూ ఉత్తరం వ్రాసి పెట్టి పోతుంది. ఓ యాక్సిడెంట్‌లో గోపాలం మరణిస్తాడు. అతనికి వెనకతను వ్రాసిచ్చిన నోటును అపహరిస్తాడు రాఘవరావు. విమలమ్మ ఇంట్లో తన కుటుంబంతో అద్దెకుంటున్న ధనంజయరావు ఆమెను బలాత్కారం చేయబోగా, అతనిని ఇంటినుండి గెంటివేస్తుంది. మొదట్నుంచి అనుకుంటున్నట్లుగా, తన కూతురు కోమలిని శేఖర్‌కిచ్చి మేనరికం చేద్దామని అడగడానికి వచ్చిన విమలమ్మను రాఘవరావు అవమానిస్తాడు. తన మేనమామ విశ్వనాథం కూతురు సరోజని కాదని, తమ ప్రక్క వాటాలో అద్దెకుంటున్న జనార్థనస్వామి కూతురు శ్రీదేవిని ప్రేమించి పెండ్లి చేసుకొని ఆమె ద్వారా టాటా నగర్‌లో వచ్చిన ఉద్యోగంలో చేరతాడు భాస్కర్. బలవంతం చేయబోయిన సత్యానికి తగినబుద్ధి చెబుతుంది కోమలి. తన పెద్దకొడుకు ఇంజనీరు శేఖర్ విషయంలో రాఘవరావు పెంచుకున్న ఆశలు అడుగంటిపోతాయి. అతను పైసా కట్నం తీసుకోకుండా ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ ఈశ్వరయ్య కూతురు జానకిని ప్రేమించి పెండ్లి చేసుకొంటాడు. ఆమె తన భర్త తరపు వాళ్ళనిగాని, చివరకు అత్తమామలను కూడా ఆదరించి ఇంట్లో ఉండనిచ్చేదికాదు. రామచంద్రయ్య కొడుకు కృష్ణమూర్తితో కోమలి పెండ్లి నిశ్చయమైన తరువాత, కొన్ని అనివార్య కారణాలవల్ల ఆ సంబంధం చెడిపోతుంది. ఆ తరువాత కృష్ణమూర్తితో సరోజ పెండ్లి జరుగుతుంది. కూతురు పెళ్ళి ఆగిపోయిందనే దిగులుతో విమలమ్మ చనిపోగా కోమలిని భాస్కర్ తనతో తీసుకువెళ్తాడు. అక్కడ శ్రీదేవి కోమలిని నానాబాధలూ పెడుతూ వుంటుంది. శ్రీదేవి చెప్పే ఇంటి పనులు చెయ్యలేక ఆమెను ఎదిరించి, ఆ ఇంటినివదిలి తన పెదనాన్న బలరాం కొడుకు ప్రభాకరం ఇంటికి చేరుకుంటుంది కోమలి. కోమలికి కాకినాడలో ఉద్యోగం రాగా వెళ్ళి జాయిన్ అవుతుంది. అక్కడ ఆమెకు మాలినితో పరిచయమేర్పడుతుంది. మేనేజర్ మోహనరావు అసలురూపం మాలిని ద్వారా తెలుసుకొని తగు జాగ్రత్తగా వుంటుంది కోమలి.

గా ప్రవర్తిస్తున్నారు? ఇలా ఎంతమంది స్త్రీలను ఇంతకు ముందు మోసం చేసారు చెప్పండి. దారికడ్డం తొలగండి, నేను ఇంటికి పోవాలి."

"ఎలా పోతావో నేనూ చూస్తాను. నువ్వు అరిచి, మొత్తుకున్నా నిన్ను రక్షించే నాథుడెవడు లేడు ఈ నిర్జన ప్రదేశంలో" అని ఒక్క ఉదుటున వచ్చి కోమలిని గాఢంగ కౌగిలించుకున్నాడు. గుప్పుమని బ్రాంది వాసన కోమలి ముఖాన్ని తాకింది. భయంతో వణకి పోయింది.

"నన్ను వదలు, నీచుడా !"

"నోరుమ్ముయ్యి! ఇంకా పేలేవంటే పీక నులిమేస్తాను, జాగ్రత్త! నిన్ను ఉద్యోగంలోంచి తీసేసి వీధిపాలు చేస్తాను జాగ్రత్త! నా మాట విని నా కోరిక తీర్చావంటే నిన్ను అందల మెక్కిస్తాను."

"నీ వెధవ ఉద్యోగం ఎవరికి కావాలి— నీలాంటి కాముకుడి దగ్గర పనిచేసేకన్నా వీధిలో ముష్టెత్తుకోడం ఇంకా గౌరవంగా ఉంటుంది" అని మాట్లాడుతూనే అతడి కబంధ హస్తాల నుండి తప్పించుకుందుకు పెనుగులాడుతూంది. కాని మోహనరావు బలిష్ఠుడు. ఆమెను మెల్లగా మంచం వైపుకి నడిపించేస్తున్నాడు కౌగిలిని సడలించకుండానే. కోమలికి భయం ఎక్కువై పోయింది. కండ్లు చీకట్లు కమ్ముతున్నాయి. కోమలిని మంచం మీదకు తోసేసాడు.

సత్యం గేటు దగ్గర రిక్షా దిగి లోనికి వెళ్ళాడు. తోటమాలి సత్యాన్ని చూడలేదు. వాడు మరోమూల పని చేస్తున్నాడు. సత్యం ఇంటి గుమ్మంలోకి చేరవేసున్న తలుపుల్ని తోసుకుని హాలులోకి వచ్చేడు. సత్యం బుర్రలో ఎన్నో సందేహాలు వస్తున్నాయి. ఈ ఇంట్లో కోమలి ఏం చేస్తున్నట్టు? ఇల్లు నిశ్శబ్దంగా ఉంది. ఇంతలో మేడ మీదున్న గది తలుపు తోసుకొని మేడపైనున్న బాల్కనీలోకి వచ్చి పడింది కోమలి. వెనువెంటనే గదిలో నుండి మోహనరావు వచ్చి ఆమె రెండు చేతులను వెనక్కిలాగి గుంజి గదిలోనికి ఈడ్చుకోబోయేడు. బాధతోను, విపరీతమైన భయంతోను కోమలి వణకిపోతూంది. ఆ క్షణంలో హాలులో మర్రిచెట్టులా దృఢంగా, పొడవుగా ఉన్న బావ సత్యం వింటున్న మేడ పైకి వస్తుండడం కోమలి చూసింది. ఆమెకు చాలా ధైర్యం కలిగింది.

"బావా! రక్షించు," అని పెద్దగ కేక పెట్టింది.

"రాస్కెల్! ఆమెను విడిచిపెట్టు," అని పెద్దగా అరచి మేడ మీదకు, నాలుగు అంగల్లో అక్కడకి వెళ్ళాడు సత్యం. మోహనరావుని చేరి బలమంతా ఉపయోగించి తన కాలుతో మోహనరావు పక్కలో జోడుతో తన్నేడు. ఆ దెబ్బకు మోహనరావు కోమల్ని వదిలేసి, తూలి, పొట్టను చేత్తో పట్టుకుని గోడ దగ్గర పడ్డాడు.

కోమలికి ఇంకా భయం పూర్తిగా పోలేదు. తొందరగా హాలులోకి దిగిపోవాలన్న ధ్యాసతో పరుగెత్తి మెట్లు దిగబోయింది. కాని చీర కుచ్చెళ్ళు పాదాలలో చిక్కుకుని తూలి మెట్లమీద పడి, దొర్లిపోయింది క్రిందకు. అంతటితో ఆమెకు స్పృహపోయింది. తలమీద బలమైన గాయమైంది. చేతులు బాగా చెక్కుకు పోయేయి. దేహానికి దెబ్బలు తగిలేయి. హాలులోకి పడిపోయి, కారుతున్న రక్తంలో మెల్లగా తడుస్తూంది.

మోహనరావు, సత్యం ఈ విపరీత పరిణామానికి నిర్విణ్ణులయేరు.

సత్యం క్రోధోద్రేకంతో— "రాస్కెల్ ఎంతపని చేసేవురా- నిన్ను చంపుతా ముందు." అని మోహనరావు పై ఉరకబోయేడు. మోహనరావు ఈ యముడు లాంటి వాడ్నిచూసి భయపడిపోయేడు.

"ఆగు! ముందు ఆమెను హాస్పిటల్‌కి తీసుకుని వెళ్ళి బ్రతికించు ఇవిగో నా కారు తాళాలు. నీకు డ్రైవింగు వచ్చా?"

"వచ్చు- తే ఆ తాళాలు," అని అందుకుని క్రిందకు పరుగెత్తేడు. గేరేజిలో నున్న కారును తెచ్చి గుమ్మం ముందు పెట్టేడు

హోటల్లోకి వచ్చి, మోహనరావు అందించిన గుడ్డ ఆమె తలకు కట్టుకట్టి, రెండు చేతులతో పసిపిల్లను ఎత్తినట్టు ఎత్తేడు.

"ఇంతకీ మీరెవరు?" అని మోహనరావు ప్రశ్నించేడు.

"నేను ఆమె మేనమామ కొడుకుని. మీరెవ్వరూ నా వెంట రావద్దు. నేనెప్పుడు ఆవేశం పట్టలేక నిన్ను చంపేస్తానో నాకే తెలియదు. నీ కారును నేను హాస్పిటల్ ఆవరణలో వదిలేస్తాను. తరువాత వచ్చి తీసుకుపో."

కోమలిని కారు వెనక సీటులో పడుకోబెట్టి, తొందరగా కారును నడిపి జనరల్ హాస్పిటల్‌కి తీసుకుని వచ్చి, ఆమెను ఎమర్జెన్సీ వార్డులో చేర్పించాడు.

30

ఆ మరునాటికి గాని కోమలికి తెలివి రాలేదు. తెలివొచ్చేసరికి మంచం పక్కన దిగులుతో కూర్చున్న సత్యం బావ అగుపించాడు. కోమలి తలకు, చేతులకు, ఒక కాలుకు కట్లు కట్టబడి ఉన్నాయి. తలలో మిక్కుటమైన నొప్పి. కాళ్ళు చేతులు కదిపే స్థితిలో లేదు. తన స్థితికి తనే జాలిపడి, బాధ కల్గి వెక్కి వెక్కి ఏడ్వనారంభించింది. ఆమెలోని వ్యధను అలాగ తగ్గనివ్వమని కోమలిని కాసేపు ఏడ్వనిచ్చి, అయిదు నిముషాల తరువాత ప్రక్కనున్న తువ్వాలుతో ఆమె కండ్లను సత్యం ఒత్తేడు.

"ఏడవకు కోమలి- ఏడవకు."

"నా బ్రతుకెందుకు ఇలా అవాలి- సత్య బావా! నేనేం పాపం చేసేనని నా జీవితం ఇలా అడుగడుక్కీ విచ్ఛిన్నమౌతూంది సత్య బావా?"

"కోమలీ- అదంతా పాడు కలగనుకో. ఆ కాళరాత్రి ఆనాటితో ముగిసిందనుకో. ఇక నీ బ్రతుకు నాటి వెలుతురు మయమే. నీ జీవితంలో చీకటి మరి ప్రవేశించకుండ చూసే బాధ్యత నీ బంధువుగా నేను తీసుకుంటున్నా. నీ దగ్గర నుండి నేనేవిధమైన ప్రతిఫలం ఆశించను. నన్ను విశ్వసించి నువ్వు విశ్రాంతిగా పడుకో. ఏ విచారమూ పెట్టుకోకు."

గంభీరంగా, ఆత్మస్థైర్యంతో అంటున్న బావ ముఖంలోకి కోమలి మొదటిసారిగ పరీక్షగ చూసింది. సత్యం బావ చాల [illegible] అనుకుంది. సుమారు ఆరడుగుల విగ్రహం. ఆ పొడవుకు తగ్గ ఒళ్ళు వచ్చి, ఆ దృఢమైన శరీరానికి ఓ హుందాతనం వచ్చింది. దారిద్ర్యంతో బాటు శరీర ఛాయ మెరుగుపడ్డది. ఒత్తయిన జుత్తు, నిర్మలంగ ఉన్న ఆ చూపు చూసేసరికి— గారేజిలో పనిచేసే సన్నగా తీగలాగుండే, ఒకప్పుడు ఆవేశంతో మోహపూరితమైన దృక్కులతో తనను కౌగిలించుకున్న వాడేనా ఇతడు అన్న సందేహం కోమలికి కల్గింది. కాదు ఆ సత్యంబావ వేరు. ఇతను వేరు అన్న భావన స్ఫురించింది. సత్యాన్ని చూస్తుంటే అతడి మనో నిబ్బరం తన మనస్సులోకి చేరిందనిపించింది కోమలికి.

"బావా! దేముడిలా నువ్వు వచ్చి నన్ను ఆ సమయంలో రక్షించకపోతే నేనేమయ్యేదాన్నో తలచుకుంటేనే, గుండెలు విలవిలా అయిపోతున్నాయి."

కవి

మనసున్నవాడు మనుజుడు
అది లేనివాడు వనుజాశనుడు
గుండె ఉన్నవాడు సిపాయి
అది లేనివాడు పిరికి చెవలాయి
ఆకాశంలా విస్తరించిన మనసూ
ఎప్పుడూ తూట్లుపడే గుండె ఉన్నవాడు
కవి

— మల్లిక

సత్యం మెల్లగా లేచి కోమలి కనులను చేతితో మృదువుగా తాకి రెప్పలు మూసి "ఇక నువ్వు మాట్లాడకుండ పడుకో. నువ్వు మామూలు మనిషవడానికి చాల రోజులు పడుతుంది. లేనిపోని బెంగలు, భయాలు పెట్టుకుని నీ ఆరోగ్యాన్ని పాడు చేసుకోకు- నిద్రపో," అని చిన్నపిల్లను మందలించినట్టు మందలించేడు.

కోమలి నిశ్చింతగ నిద్రపోయింది. తన వాడొకడు తనను రక్షించడానికి తన చేరువలో ఉన్నాడన్న సంగతి ఆమెకు ఎంతో మనోబలాన్ని, శాంతిని కల్గించింది.

రెండు రోజుల తరువాత కోమలిని స్పెషల్ వార్డులోకి సత్యం మార్పించేడు. రోజు విడిచి రోజు హాస్పిటల్లో కట్లు తీసి మందు వేసి కొత్త కట్లు కడుతున్నారు. దేముడు మేలుచేసి ఎముక లేమి విరగలేదు. తలకి మాత్రం పెద్ద గాయమే తగిలింది. చాల రక్తంపోయింది. ఆమె గ్రూపు రక్తం వేళకు హాస్పిటల్లో దొరక్కపోతే సత్యం రక్తం ఆ గ్రూపుదే అవడంచే సత్యం తన రక్తాన్నిచ్చి కోమలిని కాపాడుకున్నాడు. కోమలి కాలి మడమలు రెండు బాగా వాచిపోయేయి. పాదం క్రింద పెట్టి రెండడుగులు కన్న ఎక్కువ నడవలేని స్థితిలో ఉంది.

సత్యం విశాఖపట్నంలో తన పార్ట్‌నర్ మురళికి ఉత్తరం వ్రాసేడు — కాకినాడలో తనకు తెల్సిన ఓ స్నేహితునికి ఓ చిన్న ప్రమాదం జరిగిందని, అతడు హాస్పిటల్లో ఉన్నాడని అందుచేత కనీసం తను వచ్చేసరికి పదిహేను రోజులైన పడుతుందని తెలియజేసేడు. తన గురించి ఏమి ఆందోళన పడొద్దని వ్రాసాడు.

సత్యం నిర్విరామంగ, శ్రమ, విసుగు లేకుండ ఎంతో అభిమానంతో కోమలికి సపర్యలు చేస్తున్నాడు. రెండు పూటల ఫలహారం, కాఫీ, భోజనం, పాలు, పండ్లు తేవడం చేసేవాడు. కోమలిని మెల్లగ మంచం మీద కూర్చోపెట్టి ఫలహారం, భోజనం చిన్నపిల్లకు తినిపించినట్టు తినిపించేవాడు. ప్రక్కన కూర్చుని మెల్లగా వేడి పాలను త్రాగించేవాడు. పై మీదున్న తువ్వాలుతో మెల్లగ కోమలి మూతిని తుడిచేవాడు. చేతిని గిన్నెలో కడిగి తుడిచేవాడు. తల్లిలా ఆ రోగికి సేవ చేసేవాడు. అర్ధరాత్రి కోమలి మూలుగు వినిపించినవెంటనే లేచి, నీళ్ళు కావాలంటే నీళ్ళు త్రాగించి, ఏదైన బాధగ ఉంటే నర్సుని పిలుచుకుని వచ్చి మందిప్పించేవాడు.

సత్యం చూపిస్తున్న ఈ అనురాగానికి, చేసే సపర్యలకు కోమలి హృదయం కృతజ్ఞతతో నిండిపోతూంది. సత్యం చేష్టలలో ఏమాత్రం మోహము లేదు. అతడి చూపులో ఆమె దైన్య స్థితికి జాలి, కరుణ స్ఫురించేవి. భార్యను, భర్త కష్టంలో ఆదుకున్నట్టుగ ఉండే సహజత్వం, మమత, ప్రేమ సత్యం సేవలో గోచరించేవి. అప్పుడప్పుడు చూపులో, ఆ చిరునవ్వులో, ఆ ప్రశాంతమైన ముఖంలో కోమలి మీద అతడికున్న ప్రేమ చిరుగాలిలా తోచేది. ఆ మధురమైన భావనకు కోమలి శరీరమంతా ఆనందంతో పులకించేది.

/ఇంకా వుంది/

ఫాలాక్షుని డైరీ

చెంపదెబ్బ!

ధర్మపురికి చెందిన ఆదియమాన్‌కోట అనేవూరిలో 25 ఏళ్ల నటరాజన్ పొలంలో పని చేస్తూండగా అతని మేనల్లుడు నాలుగేళ్ల సుకుమారన్ వచ్చి "మామా! నేను నీతో ఆ మట్టిలో పని చేస్తా"నని మారాం చేశాడట. "ఒద్దు రాజా" అని ఎన్నిసార్లు చెప్పినా వినక మారాం చేసి ఏడవసాగాడట. దాంతో ఒక్కటిస్తే కిక్కురు మనకుండా ఊరుకుంటావు అని అరిచి చాచి ఆ పసివాడిని లెంపకాయ కొట్టాడట. కాని ఆ దెబ్బతో ఆ నాలుగేళ్ల సుకుమారన్ కిక్కురు మనకుండా పడిపోయాడట. ఏమయ్యిందని చూస్తే చనిపోయాడట. అందుకే మన పెద్దవారు చిన్న పిల్లల్ని దవడమీద కొట్టనివ్వరు. నవరకణతకు తగిలితే ప్రాణమే పోతుందంటారు.

అమ్మాయిల అపహరణ!

మధురలో 3వ తేదీ 12 ఏళ్ల ఇవాంజలిన్, 12 ఏళ్ళ మహేశ్వరి, 11 ఏళ్ల వసంత కుమారి అనే ముగ్గురమ్మాయిలూ స్కూలుకు వెళ్తూండగా నంబరుప్లేటులేని తెల్ల ఎంబాసిడర్ కారు వారి ముందు ఆగిందట. ఆ కారులోంచి ఓ ముగ్గురు వ్యక్తులు దిగి వారికి ఏదో మందు యిచ్చి, దాన్ని వాసన చూడమన్నారట. ఆ మందు వాసన చూసిన ముగ్గురమ్మాయిలూ మాటామంతీ లేకుండా తిన్నగా ఆ కారులో ఎక్కి కూర్చున్నారట. కారు సర్రున కొడైకెనాల్‌కు దూసుకు పోయిందట. మధ్య మార్గంలో చంపకనూరు అనే వూరివద్ద సాయంత్రం ఆరున్నర గంటల ప్రాంతంలో ఆగిందట. రోడ్డు వారగా ధాన్యం ఎండపోసుకుంటున్న రైతులు కారును, తలపాగాలతో ఉన్న ఆ ముగ్గురు వ్యక్తులను, మరబొమ్మలా కూర్చున్న ఆ ముగ్గురమ్మాయిలనూ చూసి సందేహపడి ఎవరుమీరు, ఏంకథ అని అడిగేసరికి ఆ ఆడపిల్లలు ముగ్గురూ కారు దిగారట. ఆ రైతులు గొంతుపెంచి మరోసారి అడిగేసరికి వారు సర్రున కారు స్టార్టుచేసి పారిపోయారట. చాలాసేపటికి తెలివి వచ్చిన ఆ పిల్లలు తమ వూరు పేరూ వగైరాలు చెప్పి ఆయినవారింటికి చేరుకున్నారట.

చదివింపులు తెచ్చిన చేటు!

పాలకోడుకు చెందిన చిమ్మలమేడు అనే గ్రామంలో మాసిలామణి అనే అతను 14 ఏళ్ళ కామాక్షి అనే ఆమెను పెళ్లి చేసుకున్నాడట. అతని చెల్లెలు రాధని కామాక్షి అన్న రాజేంద్రన్ పెళ్లి చేసుకున్నాడట. పెళ్లయిన నాలుగు నెలలకు కామాక్షి పెద్దమనిషి అయినదట. ఆ వేడుకలు ఆమె పుట్టింట్లో జరిగాయట. ఆ సందర్భంలోని చదివింపులు తనకు చెందాలని మాసిలామణి పంతంపట్టి ఆ చదివింపులు తేలేదని కామాక్షిని పుట్టింటికి పంపేశాడట. దాంతో కోపంవచ్చిన రాజేంద్రన్ తన భార్య రాధను ఆమె పుట్టింటికి పంపేశాడట. తన చెల్లెలు రాధ కాపురం అనవసరంగా పాడయిందని మాసిలామణి తన భార్యను తాను ఏలుకుంటాననీ, తన చెల్లెల్ని తన బావమరిది ఏలుకోవాలనీ కోరాడట. దానికి తనభార్య తల్లీ తన చెల్లెలు మొగుడు రాజేంద్రనూ సమ్మతించలేదట. దాంతో కోపంవచ్చిన మాసిలామణి కొడవలి తీసుకొని—తన చెల్లెలు మొగుడు రాజేంద్రన్ని అతని యిద్దరి తమ్ముళ్లనూ, తన భార్య కామాక్షినీ, ఆమె తల్లి పంచమ్మను యిష్టారాజ్యంగా నరికేశాడట. ఈ కాండలో పంచమ్మ మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాదట.

గడప దాటిన పడుచు!


సూరత్‌కు చెందిన 17 ఏళ్ల అమ్మాయి తల్లిదండ్రులతో పోట్లాడి, యిల్లువదలి బరోడా పారిపోతే బరోడాలో రాజనకిలా అనే అతనామెను పట్టుకుని ఓ చిన్న గ్రామంలో ఓ ఇంట్లో పదిరోజులు బంధించి, యధేచ్ఛగా తనకామేచ్ఛ తీర్చుకున్నాడట. ఈ విషయం తెలిసిన ఆవూరు సబ్‌ఇన్‌స్పెక్టరు నవీన్ చందర్ అనే అతను ఆ యింటిమీద దాడి జరిపి ఆ అమ్మాయిని విడిపించి, పోలీసుస్టేషనుకు తెచ్చి అక్కడ మూడ్రోజులుంచి, ఆ మూడ్రోజులూ తన కామవాంఛను యిష్టారాజ్యంగా తీర్చుకుని అనక గతిచెడిన స్త్రీలుండే వసతి గృహంలో చేర్పించాడట. అక్కడ అధికారికామె తన గతమంతా చెప్తే సరికాయన పోలీసు అధికారులకు చెప్తే వారు ఈ కేసు కోర్టుకుయిస్తే ఆ కోర్టు విచారించి నవీన్ చందర్‌కు యావజ్జీవ కారాగారశిక్ష విధించిందట.


పసిపిల్లలను బలియిచ్చిన బావామరదళ్ళు!

తిరుచ్చికి చెందిన పెరయ్యలూరుక్క సమీపాన్నలో వున్న వసంతట్టియ్ అనే గ్రామంలో 4ఏళ్ల నల్లసామి, 3 ఏళ్ల రాజేంద్రన్ అనే పసిపిల్లలు కనపడలేదట. విచారణలో వారిని వెల్లసామి అనే ఆయన తన మరదలు కట్టుకోబోయే యింటికి బలి యిచ్చినట్లు తేలిందట. సావిత్రి అనే ఆమె సహాయంతో ఆ యిద్దరి పిల్లలనూ సంపాదించి, నల్లసామిని ఆ స్థలంలో నిలబెట్టి కుడి కాలు, కుడి చెయ్యి నరికి తర్పణ చేసి, అనగ అతని శవాన్ని వేరే చోట పూడ్చి, కుడికాలును కుడి చేతిని రెండు ముక్కలుగా చేసి, నాలుగు దిక్కులా పారేశారట. అనక రాజేంద్రన్ అనే మూడేళ్ల పిల్లాడిని యినప కమ్మీతో బాది చంపి, ఆ రక్తం తీసి తర్పణ లిచ్చారట. ఇలా యిస్తే కట్టబోయే యిల్లు చాలా శుభకరమై నడుపుతుందని నమ్మకంతో ఆ బావా మరదళ్లీ పని చేశారట.

లోగుట్టు...?

కాన్పూరుకు చెందిన అర్చన అనే అమ్మాయి తల్లితండ్రి యింట్లోలేని సమయం చూసి ఆగ నాలుగోతేదీ రాత్రి ఓ నలుగురు ఆగంతకులు యింట్లోకి జొరబడి అర్చనను బలాత్కరించి అనువించి, పారిపోయారన్న కేసు విచారణ మీద అర్చనను పరీక్షించిన డాక్టరు అర్చనను బలాత్కరించినట్లు లేదని, కలయిక అయిష్టం మీదగానీ ఎదిరించడంగానీ ఉన్నట్లు లేదన్నారట. కనుక బహుశా ఆమె ఇష్టపడి ఉంటుందన్నారట.





అనారోగ్యులు అభాగ్యులు

మీకు విశాలమైన ఛాతి, దృఢమైన శరీరం, మంచి తూనిక గలదా? లేకుంటే వెంటనే "జీవన్‌టోన్" ఉపయోగించుట మంచిది. మీరు ఒక పౌండు జీవన్‌టోన్ కొన్నారంటే మీ శరీరం దృఢమై, తూనిక అధిక మగుటకు మేము గ్యారంటీ ఇవ్వగలము.

ఆరోగ్యమే భాగ్యము

నిజమే ఆరోగ్యమే భాగ్యము. ఆరోగ్యం బాగా వున్నట్లయితే డబ్బును సంపాదించడం అసాధ్యమేమీ కాదు! లేకుంటే. . . జీవన్‌టోన్ సాధారణమైన వ్యక్తులకు వచ్చే వ్యాధులను ఇట్టే బాగుచేయగలదు. మీరు మీ వయసుకన్న అధిక వయసుగలవారిలా గోచరిస్తున్నారా? అలాగైతే వెంటనే ఉపయోగించడం ప్రారంభించండి "జీవన్‌టోన్". మీకు తగినంత ఆరోగ్యం, దృఢకాయం, తూనిక సమకూరిన వెంటనే జీవన్‌టోన్ ఉపయోగించుట ఆపుచేయాలి.


కాగా దేహానికి బలం సమకూర్చడానికి, తూనిక అధికరించడానికి జీవన్‌టోన్‌లో కొన్ని విశేషమైన మూలికలు చేర్చబడి యున్నవి. కాని ఇందులో జంతువుల క్రొవ్వు చేర్చబడి యుండలేదు. స్పెషల్ జీవన్‌టోన్ పెద్ద సీసాలు అన్నిచోట్ల సులభంగా లభించగలవు. (వ్యాయామం అవసరం లేదు. ఒకవేళ ఇంతకుముందు అలవాటు వున్నట్లయితే కొనసాగించవచ్చు.) వెల : **454** గ్రాములు (1 పౌండు రు. **20/-**) ★ సెల్‌బాయిల్ మరియు సెల్ఫో పౌడర్ : వయసుకు వచ్చినవారికి మాత్రమే వెల : రు. **24-00** (ఉభయులకు) ★ స్కిన్ టిక్కు : మొటిమలను తొలగించి మీ ముఖమును సుందరముగా తేజోవంతముగా మంచును. వెల : రు. **20-00**. క్రిందిచోట్లయందు లభించగలవు :

వరంగల్ : ఆయుర్వేద రసాయనశాల, జె. పి. ఎన్. రోడ్డు ఆయుర్వేద మెడిసిన్ ఆయుర్వేద ఇన్‌గ్రిడియన్స్, ఎన్. వి. రోడ్డు. మచిలీపట్నం : ఉమామహేశ్వర ఆయుర్వేదిక్ ఏజెన్సీస్, తెనాలి : గుడివాడ హనుమంతరావు & సన్స్. హైదరాబాద్ : సంపత్ & కం., పంజగుట్ట, జైరాం మెడికల్స్, కోటి, బ్యాంక్ రోడ్డు, వసంత్ మెడికల్‌స్టోర్స్, 4-4-293, బ్యాంక్‌రోడ్డు, మహేశ్ మెడికల్‌హాల్, క్లాక్ టవర్ ఎదుట, విష్ణు మెడికల్ హాల్, గుల్జార్‌హౌస్. ఇచ్ఛాపురం : జనతా మెడికల్‌స్టోర్స్. పర్లాకిమిడి : పి. ధర్మనారాయణమూర్తి & సన్స్. కాశీబుగ్గ : తంగుడు నారాయణమూర్తి. టెక్కలి : టి. ఎస్. ఎన్. మూర్తి. పార్వతీపురం : పద్మినీ మెడికల్ స్టోర్స్. పాలకొండ : సూర్య డ్రగ్ హౌస్. శ్రీకాకుళం : పట్నాల సత్యనారాయణ అండ్ సన్స్, పాలచెట్టు స్ట్రీట్. విజయనగరం : భట్నుల లింగప్రసాదరావ్ మైన్‌రోడ్డు. విశాఖపట్నం : నీలం & కం., ఎ.వి. ఎన్. కాలేజి రోడ్డు, డా. జె.ఎ. శాస్త్రి, పూర్ణాబాగ్ జంక్షన్. రాజమండ్రి : ఈశ్వరదాస్ & కం., జైహింద్ బిల్డింగ్. గుంటూరు : ఆంజనేయ మెడికల్స్, జిన్నా టవర్ సమీపం. శ్రీ సత్యనారాయణ ఏజెన్సీస్. కాకినాడ : లక్ష్మీనారాయణ కంపెనీ. విజయవాడ : శ్రీ ధనలక్ష్మి మెడికల్‌స్టోర్స్, సూర్యా మెడికల్ స్టోర్స్, పార్కు రోడ్డు. అనకాపల్లి : కొమ్మమంచి అప్పలరాజా. మదనపల్లె : హయగ్రీవ షాప్, 10/75 నెహ్రూ స్ట్రీట్. నెల్లూరు : కె. ఎస్. రావ్ & సన్స్, ట్రంక్‌రోడ్డు. సూర్యాపేట : కమర్షియల్‌సూర్య నివాస్— 2 టవున్ పోలీస్‌స్టేషన్ ఎదుట. సికిందరాబాద్ : జ్యోతిమెడికల్‌హాల్ 28. ఎమ్. జి. రోడ్డు, డి. జె. పరేక్ & కంపెనీ, సుభాష్‌రోడ్డు. జమ్మలమడుగు, శారదాస్టోర్స్, 3106 రాష్ట్రపతిరోడ్డు. కావలి : డా. మల్లేశ్వరరావ్, ఆర్.ఎమ్.పి. మెసర్స్ సుగుణ ఆయుర్వేద ఆలయం. రేపల్లె : రామకృష్ణ మెడికల్ అండ్ జనరల్ ఏజెన్సీస్, రైల్‌పేట. తాడేపల్లిగూడెం : కల్యాణరామ ఆయుర్వేద వైద్యశాల, మామిడివారి స్ట్రీట్, హోవర్ బ్రిడ్జి సమీపం. కందుకూరు : సుబ్బిశెట్టి వెంకటేశ్వర్లు మెడికల్ స్టోర్స్. తిరుపతి : తరిగొండ మెడికల్స్, 247-బి, సరోజినిరోడ్డు. అనంతపురం : డి. సోమనాథశాస్త్రి, మునిసిపల్‌కాలని. రామచంద్రపురం : రూపా మెడికల్‌స్టోర్స్, మునిసిపల్ మార్కెట్టు, సుభాష్ రోడ్డు. అనంతపురం : కో—ఆపరేటివ్ సెంట్రల్ సొసైటీ లిడ్., రైల్వేస్టేషన్ సమీపం. పులివెందుల : శ్యామల మెడికల్ స్టోర్స్, మైన్‌బజార్. హిందూపురం : కె. ఆర్. భాస్కరయ్య & సన్స్, మైన్ బజార్. బాలాజీ మెడికల్ సెంటర్, మైన్‌బజార్. ఆదోని : కమలాపుర్ గోవిందశెట్టి, ఆర్. ఎమ్. పి. కమలాపుర్ నాగయ్యశెట్టి & సన్స్, కొత్తగూడెం : నరేంద్రుల శంకరయ్య & సన్స్. ధర్మవరం : శ్రీ వంజాండేశ్వర మెడికల్‌స్టోర్స్, మైన్‌బజార్. గుంతకల్లు : గోపాల్ మెడికల్‌స్టోర్స్. జంగారెడ్డిగూడెం : బేడ వెంకటరావ్. రాయదుర్గం : శ్రీ లక్ష్మీవెంకటేశ్ మెడికల్‌స్టోర్స్. తాడిపత్రి : కృష్ణ మెడికల్స్, మైన్‌రోడ్డు. గోరంట్ల : వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్, హిందుపురం పోస్ట్. కర్నూలు : శ్రీ రామకృష్ణ మెడికల్‌హాల్, 52/19 బాప్టియన్‌రోడ్డు. గుత్తి : డి. ఆర్. రాజాశెట్టి & సన్స్, మైన్ బజార్. పామిడి : ఎన్. పి. చిన్నప్పశెట్టి. కడప : శ్రీ సాయిరామ్ ఆయుర్వేదిక్ మెడికల్స్, 13/348 మనిరావ్ స్ట్రీట్. గిద్దలూరు : ఎమ్. సాంబయ్యశాస్త్రి అండ్ సన్స్. అన్ని మెడికల్‌స్టోర్స్ అండ్ బుక్ సెల్లర్స్.

అధికృత విక్రయందార్లు : మెస్సర్స్ : బాలాజి కెమికల్ వర్క్స్, ఎ. పి. ఐ. ఇ. 5 వ రోడ్డు, బాలనగర్, హైదరాబాదు—37, ఫోన్ : 269490.

పై పేర్కొనబడిన తయారీలు మీ వూరియందు లభించనట్లయితే దయచేసి రు. 5—00 మాకు పంపిన మీకు వి. పి. పి. ద్వారా పంపగలము.

మెసర్స్ : జీవన్‌టోన్ ప్రొడక్ట్స్, పోస్టుబాక్స్ నెం. 880, 17/1, కేంబ్రిడ్జి రోడ్డు, అలుసూరు, బెంగుళూరు-*560 008*.



'చిన్నపిల్లాడు మారాంచేస్తే మందలించాల్సిందిపోయి తనలా చేసేదేంటి?' ప్రసాదరావు తన్లోతనే అలా విసుక్కోవడం అది వందోసారి!

నిముషనిముషానికీ అతన్లో భయం పెరిగిపోతోంది!

బుజ్జి ఒక్కగానొక్క ముద్దులకొడుకు. వాడేం అడిగినా తను కాదన్లేదు. కోరడమే ఆలస్యం నిముషాలమీద వాడి కోరిక తీరిపోవలసిందే!

ఇంతకు ముందెన్నోసార్లు రకరకాల బొమ్మల్ని షాపుల్లోను, స్నేహితుల దగ్గర చూసి వెంటనే తనకి అటువంటి బొమ్మలు కావాలని మారాం చేశాడు. మరుక్షణంలో వాటిని తెచ్చిచ్చేవాడు తను.

వయసుతోపాటు కోరికలూ మారాయ్ క్రమంగా బొమ్మల మీద నించి ఆటల మీదకి మళ్ళాయింది వాడి దృష్టి.

క్రికెట్ బాట్, టెన్నిస్ రాకెట్, కారంబోర్డ్— బుజ్జి ఏదడిగినా ఏమాత్రం సందేహించలేదు కొనివ్వడానికి. కానీ మొట్ట మొదటిసారిగా పొద్దున వాడి కోరికను కాదన్నాడు!

వాడు మొహం ముడుచుకుని వెళ్ళిపోయాడు. తన మనసెంతో బాధపడిపోయింది అయినా తమాయించుకున్నాడు.

అదెంతో సేపు నిలవుండలేదు. "నాన్నా! నాకు పతంగి కొనిపెట్టవా?" అంటూ వాడు తను ఆఫీస్‌కి బయల్దేరేటప్పుడు ఆప్యాయంగా దగ్గరకొచ్చి అడిగేసరికి కాదనలేకపోయాడు. పైసలిచ్చైతే వాడికిచ్చాడే గాని— మనసు పీకుతూనే వుంది— పతంగి నెగరవేసే మోజులో వాడే అపాయానికి గురవుతాడోనని!

దానికి తగ్గట్టుగా ఆఫీస్‌లోకి అడుగు పెట్టగానే భుజంగరావు అంటున్న మాటలు అతడ్ని మరింత కంగారు పెట్టాయి.

"మా పక్కింటివాళ్ళ కుర్రాడు నిన్న సాయంత్రం స్కూల్నించి వచ్చి డాబా ఎక్కి పతంగి నెగరేస్తున్నాడు. అది పైకి పోతున్నకొద్దీ వాడి ఆనందం పెరిగిపోతోంది హఠాత్తుగా దారం మధ్యలో తెగిపోయింది తెగిపోయిన పతంగి దారాన్ని పట్టుకోవాలని ధ్యాసలో వాడు మిద్దె చివరికి చేరిందికూడా గమనించలేదు. కింద నిలబడున్న మేం అరుస్తూనే వున్నాం.. ఊఁ... వాడు ఆ ధ్యాసలో వుంటేగా? మరు క్షణంలో కింద రక్తపు మడుగు మధ్య పడున్నాడు. ఏం పతంగులో... ఏమో..." సీట్లో కూర్చున్న తర్వాతకూడా భుజంగరావు మాటలే ప్రసాదరావు మనసులో గింగురు పెట్టసాగాయి.

'తను డాబా పిట్టగోడ కాస్త ఎత్తుగానే వుంటుంది. బుజ్జి మేడమీద పతంగి నెగురవేసుకున్నా పరేదు!' తనకి తానే ధైర్యం చెప్పుకున్నాడు.

అయినా ఈ పతంగి నెగురవేయడంలో అతనే ప్రమాదానికి గురవుతాడోనని ప్రసాదరావు మనసు పీకుతూనే వుంది.

'తను పతంగి కొనుక్కోవడానికి బుజ్జికి పైసలివ్వకుండా వుంటే బావుండేది' మరోసారి తనని తానే విసుక్కున్నాడు.

ఇంకెప్పుడూ అలా వెయ్యకూడదని ఇంటికి వెళ్ళగానే వాడి చేతిలోంచి పతంగి లాక్కుని ముక్కలు ముక్కలుగా చించేయాలని నిశ్చయించుకున్నాడు.

"ప్రసాదరావుగారూ! ఏంటి అంతగా ఆలోచిస్తున్నారు — మీ టేబిల్ మీది పేపర్లు ఎగిరిపోతున్నది కూడా గమనించకుండా?' భుజంగరావు మాటలతో ఈ లోకంలోకి వచ్చాడు ప్రసాదరావు.

ఎదురుగావున్న టేబిల్‌మీది ఫైల్లోంచి ఎగిరిన కాగితం భుజంగరావు కాళ్ళ దగ్గర

పోయి వడింది. దాన్నందుకోవాలని సీట్లోంచి లేచి గబగబా ముందుకెళ్ళాడు ప్రసాదరావు.

సరిగ్గా అతను దాన్నందిపుచ్చుకోబోయే సరికి ఫాన్ గాలికి ఆ కాగితం మరికొద్ది ముందుకు జరిగింది. వెంటనే అది తెగిన పతంగిలా కనిపించింది ప్రసాదరావుకి...

మరు క్షణంలో అతని ఆలోచన్లు బుజ్జి వేపు పరుగెత్తాయి —

పతంగిని పట్టుకోవడం ఎగరేస్తున్నాడో! మేడమీద అయితే పర్లేదు రోడ్డుమీదయితే? అమ్మో! ఎప్పుడూ లారీలు, బస్సులతో ఆ రోడ్డు హడావిడిగా ఉంటుంది. వాడు పతంగి ధ్యాసలో రోడ్డు కడ్డంగా పరుగు లెడితే... అమ్మో...

— క్షణికే తుల్లో ఆ కాగితాన్నంది పుచ్చుకుని తిరిగొచ్చి సీట్లో కూలబడ్డాడు. అతని ఆలోచనలు మాత్రం పతంగిని ఎగరేసే బుజ్జి చుట్టూనే తిరగసాగాయ్

అసలివాళ స్కూల్‌కి శెలవు రాకుండా వుంటే బాగుండేది. అప్పుడు వాడి దృష్టి పతంగుల వేపుకి వెళ్ళేదే కాదు— తనకీ టెన్షన్ వుండేదీ కాదు!

"బాబూ! మీకు టెలిఫోన్ వచ్చింది."

ప్యూన్ కేకతో ఉలిక్కిపడ్డాడు ప్రసాదరావు. తనకిఫోనా? కొంపదీసి ఇంటిదగ్గర్నుంచి కాదు కదా? బుజ్జికేమైనా అయితే తను బ్రతగ్గలడా?

—ఒక్క అంగలో ఆఫీసర్ గదిలోవున్న ఫోన్ దగ్గరకు చేరుకున్నాడు. అప్పటికే అతని మొహమంతా చెమటతో తడిసి పోయింది. వణికే చేతులవల్లైతే అదు పులో పెట్టగలిగాడుగాని, గొంతును అదుపులో పెట్టలేక పోయాడు.

"హలో..." తన గొంతు తనకే విచిత్రంగా అనిపించింది ప్రసాదరావుకి.

"నేనురా శివాజీని. ఆఫీస్ పనిమీద ఇవాళే వచ్చానిక్కడికి. ఆఫీసైపోగానే బుద్ధిగా సరాసరి ఇంటికే వచ్చేయ్. నేనూ ఆ టయానికి మీ ఇంటికి చేరుకుంటాను! మిగతా విషయాలు ముఖాముఖీ..." ఫోన్ పెట్టేశాడు. తన అనుమానాన్ని చిన్నా భిన్నం చేస్తూ వినిపించిన మిత్రుడి గొంతు అతని కెంతో ఆనందాన్నిచ్చింది.

రుమాలుతో మొహాన్ని తుడుచుకున్నాడు.

"వాట్ ప్రసాదరావ్? వాట్ హాపెండ్? ఎందుకలా వున్నారు?" అంతవరకూ అతన్నే గమనిస్తున్న ఆఫీసర్ అలా అడిగేసరికి తిరిగి కంగారు పడిపోయాడు ప్రసాదరావ్.

అంత కంగారులోనూ అతనికో మహత్తరమైన ఆలోచన వచ్చింది.

తనెలాగూ ఈ టెన్షన్లో ఇవాళ పని చేయలేడు. ఇంటికి వెళ్ళి బుజ్జిగాడ్ని చూస్తేకాని మనసు నిలకడ కాదు. తక్షణం ఇంటికి వెళ్ళిపోవాలంటే ఏదో ఒకటి బొంకేయాలి.

"మా మదర్‌కి వంట్లో బావుండలేదట సార్..." ఎప్పుడో చనిపోయిన అమ్మమీద పెట్టి బొంకేశాడు.

"అరె...! అయితే వెళ్ళిపొండి..."

ఆఫీసర్ నోట్లోంచి ఆ మాట రావడమే ఆలస్యం, పరుగులాంటి నడకతో సీట్‌ని చేరుకున్నాడు ప్రసాదరావు. మరు క్షణంలో అతని సైకిలు రయ్యిమంటూ ఆఫీస్ ఆవరణ దాటేసింది.

ఇంటికి వెళ్ళంగానే సరాసరి బుజ్జిగాడి దగ్గరకు వెళిపోవాలి. వాడి చేతిలోంచి పతంగిని లాక్కుని ముక్కలు ముక్కలు చేసేయాలి. ఇంకెప్పుడూ వింతోడ్చినా పతంగిని కొనివ్వకూడదు - కాళ్ళ ప్రయత్నంగా సైకెల్ని తొక్కుతున్నా అతని ఆలోచన్లు బుజ్జి, పతంగుల చుట్టూనే తిరగసాగాయ్.

టర్నింగ్ తిరిగాడు

ఎదురుగా పెద్ద గుంపు!

రోడ్డు బ్లాక్ అయిపోయింది—

చటుక్కున సైకిలు దిగాడు.

"పాపం! ఎవరో కుర్రాడు పతంగి నెగరేస్తూ రోడ్డు కడ్డంగా వచ్చాడు. బస్ బ్రేక్ వేశాడు. కాని అప్పటికే ముందు రెండు చక్రాలూ అతనిమీద కెక్కేశాయ్..." చుట్టూ వున్న గుంపులోంచి బయటికొస్తూ అన్నారెవరో.

ప్రసాదరావు గుండె ఝల్లుమంది.

సైకిల్నలానే వదిలేసి, జనాన్ని తోసుకుంటూ మధ్యకి చేరుకున్నాడు.

రక్తపు మడుగులో వికృతంగా పడున్నాడు కుర్రాడు! బుజ్జి వయసువాడే కాని బుజ్జి కాడు! అతని గుండె దడ తగ్గింది.

ఇంక అక్కడ ఒక్క క్షణం కూడా నిలబడబుద్ధి పుట్టలేదు. వెంటనే ఇవతలికి వచ్చి, సైకిలెక్కాడు.

"దేవుడా...! ఎక్కడికి పోయినా అన్నీ దుశ్శకునాలే!" సైకిల్ని మరింత స్పీడుగా తొక్కసాగాడు. 'ఎంత త్వరగా ఇంటికి చేరుకుంటానా' అని అతని మనసు పరుగెత్త సాగింది. దానితో సమానంగా సైకిల్ని పరిగెత్తించాలని కాళ్ళు దబగబా తొక్క సాగయ్...

స్పీడ్‌లో టర్నింగ్ తిరిగేసరికి ముందు టైర్ స్లిప్పయింది. కింద పడిపోయాడు.

తను, తనమీద సైకిల్!

లేవబోతున్న అతని కంటికెదురుగా ప్రరున దూసుకొస్తున్న లారీ—

భయం...


లేవలేక పోయాడు.

కర్ర్... మోతతో అతని మీదనించి ముందుకెళ్ళి నిలబడి పోయింది లారీ...

సెకండ్లలో జనం పోగయ్యారు.

చితికిపోయిన తలతో, రక్తపుమడుగులో వున్న ఆ శవం ఎవరిదో కూడా ఎవరూ గుర్తుపట్టలేక పోతున్నారు!

సరిగ్గా అదే సమయంలో తమ డాబా మీద నిలబడి పతంగి నెగరవేసుకుంటున్న బుజ్జి మనసు ఆనందంతో ఆంతికన్నా ఎత్తున ఎగురుతోంది!



5-9-1980 శుక్రవారం మొదలు 11-9-1980 గురువారం వరకు

వారఫలం

మేషం:— గోచార గ్రహ గతి లో మీ రాశికి చాల మార్పులు వచ్చాయి. ఆ మార్పులమూలాన మీకు ద్రవ్యాదాయం, వ్యాపారానుకూలం, వ్యవహారజయం యిత్యాది శుభ ఫలితాలుండగలవు.

డా॥ పి.వి.కె. రావ్ B.A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్‌స్పెషలిస్ట్.



వివాహము చాంజిదా చేయ నవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు
రావూస్ క్లినిక్,
బి. బి. రోడ్, తెనాలి.
ఫోన్ : 700 — 1010

తెలుగు పుస్తకములు

దైవ ఆరాధనలు	రు.15
వివిధ సాధన రహస్యాలు	రు.10
మంచి మంచి హాస్యకథలు	రు. 9
దాంపత్య రహస్యాలు	రు.10
కామ సూత్రాలు	రు.10
ప్రకృతి వైద్యము (అన్నిరోగములకు)	రు.16
గర్భ నిరోధ మార్గాలు (బొమ్మలతో)	రు.10
స్వప్న వివరాలు (సూక్ష్మ అర్థాలతో)	రు. 9
సంపాదన మార్గాలు (చిన్న పరిశ్రమలు)	రు.10
500 రోగములు నివారణకు మందులు	రు.30

4 పుస్తకములకు పోస్టేజి ఉచితం
అడ్వాన్సు రు.2. MO పంపిన వారికి VPP పంపబడును.
ఉషా బుక్ సెంటర్
గాంధీనగరం, తాడేపల్లి గూడెం-1 A.P

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
— శస్త్రచికిత్స
అవసరములేదు!

చాలమందికి రాజకీయంగా క్రీడారంగంలో ప్రగతి సూచితం. స్త్రీలకు: సర్వానుకూల వారం.

వృషభం:— మీ ఆలోచనలు ఫలింపగలవారం. వ్యాపారంలో విజయవంతమైన వారం. కుటుంబంలో శుభ కార్యానుకూలత గలవారం. ఆసక్తికరమైన, అనుకూలమైన, లాభదాయకమైన పరిచయాలేర్పడ గలవు. భూ, గృహముల వలన లబ్ది గలవారం. ఒకానొక విశిష్టమైన వ్యక్తితో మీకు పరిచయమేర్పడ నున్నది. కృషి చేయండి. లాభం పొందండి. స్త్రీలకు: ఉద్యోగ వృత్తులందు లాభం, సంభవం.

మిధునం:— చాల విధాల మీకే తెలిసి వస్తుంది, యిది ఉత్తమ ఫల ప్రదాయకమైన వారమని. కార్యరంగంలో పూనకటం, అప్రయత్న లాభాన్నందుకోవటం, భూములు గాని, వస్తువాహనాలుగాని, కొనే అవకాశం గల వారం. వారంలో ఏ నాల్గు రోజులు శ్రమించినా వ్యాపారంలో, వ్యవహారంలో మీకు విజయమున్నది. స్త్రీలకు : అప్రయత్న ధనలబ్ధి, అధికారంలో ప్రగతి, ఆలోచనలు ఫలవంతం కావటం గమనింపగలరు.

కర్కాటకం:— ఏ ప్రయత్నం చేసినా లాభమున్నది గాని, తొందరపాటు తగదని గ్రహించాలి. సాహసించి చేసే పనులందు మీకు యిబ్బందులు కల్గగలవు. ఎంత జాగ్రత్తగా మెలగితే అంత మేలు. ఆరోగ్య విషయంలో కూడా జాగ్రత్త అవసరం. పుత్ర పుత్రికా వివాహ ప్రయత్నాలు చాలమంది చేయగలరు. మీ తాలూకు వస్తువులు పోగలవు. హెచ్చరిక! స్త్రీలకు : కళారంగంలో రాజకీయ రంగంలో చాలమందికి అనుకూలత గలదు.

సింహం:— మిత్ర వర్గం, బంధువర్గీయులు, ముఖ్యంగా బంధు వర్గంలోని స్త్రీల నిందకు గురి కాగలరు. ఇందుకు తోడు, యిల్లు చేరిన అప్పులకు ధనం వ్యయం చేయవలసి కూడా రావచ్చు. లోక నిందిత కార్యాలొనరించినారనే అపఖ్యాతి కూడా మీకు సంభవం కానున్నది. నిరుత్సాహ పడకండి. కృషి మానుకోకండి. స్త్రీలకు: ఆరోగ్యభంగం, ఉద్యోగంలో యిబ్బందులు, వృత్తిలో అననుకూలత సంభవమయ్యే వారం.

కన్య :— శ్రమ చేయండి. తగిన ఫలితం లభింపగలదు. లేనిపోని పొగడ్తలకు ఉబ్బిపోకండి. స్తోత్ర ప్రియులు వెంబడి చేరగలరు. ఆస్తి నుండి గాని, యిండ్ల నుండి గాని ఆదాయం సంభవం. మిమ్ములను భయపెట్టే వారి బెడద కూడా సంభవం. అధికోష్ణత వలన అనారోగ్యం సంభవింపనున్నది. స్త్రీలకు: మనో భీష్ట సిద్ధి, చాల మందికి శుభ కార్యాలోచనలు, వృత్తిలో ప్రగతి సంభవించే వారం.

తుల:— చిత్ర విచిత్రమైన సంఘటనలు జరుగనున్నవి. కుటుంబంలోని వ్యక్తులతో మీకు బేధాభిప్రాయాలుండ గలవు. అనుకున్నదానికన్నా ఎక్కువ ఆదాయం సంభవించటం, చాలమంది విషయంలో చెప్పదగి యున్నది. వ్యాపారం బాగా సాగటం, చాలమందికి ఉద్యోగంలో 'ప్రమోషన్' రావటం చెప్పదగిన అంశం. స్త్రీలకు: ఉద్యోగములో ప్రగతి, ఆదాయం చెప్పదగిన వారం.

వృశ్చికం :— చాలమందికి జీవనోపాధి ఏర్పడ గల వారం. ద్రవ్యాదాయం చాలమందికి చెప్ప దగిన వారం. క్రీడారంగంలో అవకాశాలు చాల మందికి లభించుటయే గాక, విజయం కూడా సంభవం. దైవ పుణ్య కార్యాలు నెరవేరటం. సంఘంలో పేరు ప్రతిష్ఠలుండుట గమనింప దగిన వారం. స్త్రీలకు : చాలమందికి ఉద్యోగావకాశాలుండటం, క్రీడారంగంలో చాలమందికి, కొందరకు రాజకీయ రంగంలో అవకాశాలుండ గలవు.

ధనుస్సు :— వ్యాపార ప్రయత్నాలు సాగవు. చేసే వ్యాపారంలో కూడా అధికారుల వలన యిబ్బందులుండగలవు. మతిమరుపు వలన మీ తాలూకు వస్తువులు పోగొట్టుకొనగలరు. మిక్కిలి జాగ్రత్త గైకొనదగిన వారం. ఇంట విందు భోజనాలు, బంధు సత్కారం, యిత్యాది ఫలితములుండగలవు. స్త్రీలకు: సంఘ సేవమూలమున, మిత్ర సహాయం వలన ఆనందం, ఒకవిధంగా లబ్ధి చెప్పదగిన వారం.

మకరం:— వార ప్రారంభంనుండి, చాలి అవకతవకలతో నడవటం, ఆదాయాన్ని మించిన వ్యయం గావింప వలసి రావటం, రావలసిన ధనం అందక పోవటం, గమనించగలరు. అంటే డబ్బు యిబ్బందులు అధికమని గ్రహించాలి. ఆరోగ్య విషయంలో కూడా మీరు జాగ్రత్త గైకొనుట అవసరం. వయసు మీరిన వారికి, రక్తపుపోటు వలన బాధ ఉండగలదు. స్త్రీలకు : సర్వరంగాలలో మేలైన వారం గాదు.

కుంభం:— ఏదో పని చేస్తున్నామనుకోవటమే గాని, ఏ మాత్రం లాభించే మార్గం లేదు. వస్తు వాహనాలు కొనాలనే తాపత్రయమే గాని, కాలం కలసి రాదు. వ్యాపారానికి అంతరాయం కల్గుతుంది. భారీ వ్యాపారం చేసేవారు ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మేలు. సహాయం చేయదలచిన వారి, ఆదరాభిమానాలు పొందే అవకాశం కూడా లేదు. స్త్రీలకు : ఉద్యోగంలో శ్రద్ధ, ఉన్నత విద్యాభ్యాసానికి ఆసక్తి చూపదగిన వారం.

మీనం:— మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. వయసుమీరిన వారు మరీ శ్రద్ధ వహించటం న్యాయం. సంభాషణలో పొరపాట్లు దొర్లకుండా చూచుకోవటం ఎంతైనా మేలు. మిత్రులలో, బంధువులలో అనుకోకుండా యిల్లు చేరటం, తద్వారా వ్యయం కావటం కూడా గమనింపగలరు. స్త్రీలకు: వ్యాపారం చేసేవారైనా, ఉద్యోగంలో ఉండే వారైనా, కళారంగంలో అభిలాష గలవారైనా కృషి చేస్తే ఆదాయమున్నది.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

జీవితంలో ఉచ్ఛ్వాసే ప్రాణమనుకున్న మేనకకు హరికృష్ణ రాకతో ప్రేమ వైరం ఆవిర్భవించింది.
డబ్బుకు, ప్రేమకు అనాదిగా జరుగుతున్న ఈ సంఘర్షణకు అద్దం పట్టిన డైరెక్టు నవల.

శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి

నీరాజనం

వెల: రూ. 15/-
ఆగస్టు 30 విడుదల

అన్ని షాపుల్లోనూ దొరుకుతుంది.
లేదా ఒక రూపాయి తగ్గించి M.O. చేయండి. ఆరూపాయికి V.P. పంపుతాము.

క్వాలిటీ పబ్లిషర్స్ రామమందిరం వీధి, విజయవాడ-520002

రాన్‌బాక్సీవారి గార్లిక్ పెర్ల్స్

సంపూర్ణారోగ్యానికి సహజ పద్ధతి

పచ్చి వెల్లుల్లి తినకూడదా?



వెల్లుల్లి రసం శరీరంలో నిప చేయాలంటే పొట్టు తీసిన వెల్లుల్లిపాయలను బాగనమ లాలి. నమిలితే నోరంతా పచ్చి వెల్లుల్లివాసన. నమల కుండా మింగితే అవి జీర్ణంకావటం కష్టం. అందులోని రసమంతా శరీరంలోకి రాదు.



వంటలో వెల్లుల్లివాడితే చాలదా?

వండటంతో వెల్లుల్లిలోని ఔషధ గుణాలు నశిస్తాయి.

వెల్లుల్లిలోని ఔషధగుణాలు అనాదినుండి తెలిసినవే. అన్నిరకాల అనారోగ్యాలను పోగొట్టటంలో వెల్లుల్లివిలువను వైద్యనిపుణులు గుర్తించారు. వెల్లుల్లిని వంట కాల్లో వాడవచ్చు. పచ్చి వెల్లుల్లి తినవచ్చు. కాప్స్యూల్ రూపంలో తీసుకోవచ్చు. అయినా సాధ్యమయినంతమేరకు వెల్లుల్లిలోని ఔషధగుణాలను పొందేందుకు దానిని గుణం కనబరిచేట్టువాడాలి.

రాన్‌బాక్సీవారి గార్లిక్ పెర్ల్స్ ఎందుకు వాడాలి?

రాన్‌బక్సీ పరిశోధన శాలలకు వైద్య ప్రపంచంలో మంచి పేరుంది. పచ్చి వెల్లుల్లిలోని సుగుణాలన్నీ వాసనలేకుండా మీకు లభించేట్టు తయారు చేశారు. శుద్ధమయిన పచ్చి వెల్లుల్లి రసంలో వాసన పోగొట్టి సులభంగా జీర్ణమయ్యే మెత్తటి కాప్స్యూల్స్‌ను వెల్లుల్లిలోని ఔషధ గుణాలు ఉత్తమ పద్ధతిలో లభించేట్టు తయారు చేశారు.

రెండేసి గుళికలు రోజుకు రెండుసార్లు క్రమం తప్పకుండా తీసుకోండి.

రాన్‌బాక్సీవారి గార్లిక్ పెర్ల్స్

- ఉబ్బరము, అజీర్తి మాయమవు తాయి. గుండెలలో మంట తగ్గుతుది.
- కొలెస్ట్రల్ స్థాయి తగ్గుతుంది.
- కీళ్ళనొప్పులు తగ్గుతాయి.
- తరుచు జలుబు, దగ్గురాకుండా రక్షణ కలుగుతుంది.

రాన్‌బక్సీస్ గార్లిక్ పెర్ల్స్ ప్రతిరోజు సేవించండి ఇది మంచి అలవాటు.



మీరు తెలుసుకోవలసిన కొన్నియదార్థాలు

RGP3/80/TEL

ప్రశ్నావళి!
కె. రామలక్ష్మి

బి. ఎస్. ఎమ్. — కాకినాడ

నేను బి. ఏ. దాకా చదువుకొన్నాను. నాలో ఏం లోపమో నాకు తెలుసు. ఏ విషయం తోచదు. తోచినా ఎలా చేయాలో తెలియదు. ఏదీ గుర్తు వుండదు. ఇంటి పిల్లలను సరిదిద్దలేక పోతున్నాను.

మీది మానసికమైన—మందకొడితనం. కాస్త ఉత్సాహంగా ఉండడానికి ప్రయత్నించండి. ఎంత గృహిణికైనా కాస్త మార్పు కావాలి. అలా పుట్టింటికో, అయిన వాళ్లింటికో హాలిడే వెళ్ళి రండి. లేని వుత్సాహాన్ని తెచ్చుకోడానికి ప్రయత్నిస్తే హుషారు వస్తుంది.

ఎమ్. పి. వి. — అనంతపురం

ప్రేమించడం కంటే ప్రేమించ బడటంగొప్ప అంటారు. ఎందుచేత?

ప్రేమించబడడంలో— బాధ్యత తక్కువ! అందుచేత!

ఒక సోదరి — నెల్లూరు

నేనొక గెజిటెడ్ ఆఫీసరుగా పని చేస్తున్నాను

సోదరీ, నీసుదీర్ఘమైన ఉత్తరం చదివాక జాలి కల్గలేదు. ఒళ్లు మండి పోయింది. లాంగదీసుకున్నవాడు 'నుదుట కుంకుమ' పెడితే చాలా? మెడలో ఓ తాడు కట్టితే నా బ్రతుకు నేను బ్రతుకుతానని తృప్తి పడతావా. సిగ్గుచేటు. ఈ సంఘంలో నేడు నీలాంటి పసుపుతాడులే— మాంగల్యానికి విలువ తీసి పారేస్తున్నాయి. మంచి ఉద్యోగం వుంది. నువ్వెవరికీ దాసోహం పట్టనక్కరలేదు. పసుపుతాడు నీ మెడలో లేదని నీకు బెంగ గాని లోకానికి బెంగ లేదు. అలాంటప్పుడు ఎందుకలా బానిస బ్రతుకు కోరుకుంటున్నట్లు? లాంగతీసుకున్న వాడు, రేప్‌చేసిన వాడు— తిలకం దిద్దినంత మాత్రాన, తాడేసినంత మాత్రాన — మొగుడైపోడు. అది కూడా చదువుకున్నందుకు — గుర్తుంచుకోవడం— నీలాంటి ఉద్యోగినులైన కన్నె పిల్లలకి మంచిది.

డి. ఎస్. ఆర్. — మిట్టపల్లి

పుట్టగానే— పిల్లవాడు 'కేవ్' మని ఏడుస్తాడెందుకు?

కేవ్ మని కాదు 'కేర్' మని. అంటే నా బాధ్యత మీరే ఇక కేర్ తీసుకోండోయ్— అని గుర్తు చేస్తాడనుకుంటా.

దేవసేన — విజయవాడ

అనుభవం వున్నవారిని పలుకరిస్తే 'మా పని అయి పోయింది' అంటారు. అంటే దానిఅర్థం?

ఏం లేదు. మేం చెప్పినా మీరు వినరు. మా పాట్లు మీరు పడండి అని దాని అర్థం.

బి. జి. బి: — తిరుపతి

నేను ఇంటర్ ఫైనల్ చదివే రోజుల్లో రామును అనే అతన్ని. . .

సోదరీ జిజియా! నీరాము ప్రేమ కథ ప్రశ్నావళికే పరిమితం చెయ్యి. మరీ రిజిస్టర్ ఉత్తరం రాస్తే ఎలా ?. . ఇంత ప్రేమ కథ రాయగల్గిన నువ్వు శీఘ్రమే నవలా రచయిత్రివి కావాలని ఆశీర్వదిస్తున్నాను. నన్ను మరిచి పో— నేను నీ రాముని కాదు!

డి. పి. ఎస్. ఎ.; కె. జె కె — అదోని

మనుషుల్లో సిగ్గు తగ్గుతోంది. ఒంటిమీద బట్టలు తగ్గాయి. ఇది ఎంతవరకు పోతుందోనని భయమేస్తోంది.

మీరిందే భయపడితే ఎట్లా— క్రాస్ దెమ్ వెన్ దె కమ్!

వై. పి. ఎల్. — పెండేకల్

అమ్మాయి నలుపు అయితే— అబ్బాయి తరఫు వారు కట్నం ఎక్కువ అడుగుతారు. అప్పుడు నలుపు తగ్గుతుందా అమ్మాయి?

నీకు తెలియదా ప్రేమా, డబ్బు ఇస్తే రంగు మారుస్తుంది!

కె. జి. హెచ్. — కుప్పం

మన సినిమాలలో నటీనటులు రేడియో ఆన్ చేస్తే పాపులర్ అయిన పాటలే వినిపిస్తాయి గాని మరి ఏ ఇతర పాటలు వినిపించవు ?

వాళ్ళు అదృష్టవంతులు కాబట్టి!

ఆస్ప్రో రెట్టింపు వేగంతో బాధ నివారిస్తుంది
నిజం, రెట్టింపు వేగంగా!




ఇతర సాధారణ బాధానివారణ మాత్రలకంటే రెట్టింపు వేగంగా పనిచేస్తుంది.
ప్రతి ఆస్ప్రో మాత్రలోని ఔషధ విశేషం మైక్రోఫైన్ చేయబడింది. ఇది ఇతర సాధారణ మాత్రలకంటే 30 రెట్లు ఎక్కువగా చూర్ణం చేయబడిన సన్నని అణువులతో తయారు చేయబడుతోంది. అందుకని అది మీ శరీరంలో రెట్టించిన వేగంతో కలిసి పని చేస్తోంది తలనొప్పి, ఒళ్ళునొప్పులు, వంటి నొప్పులు, జలుబు మరియు ఫ్లూ మొదలైన వాటిని రెట్టించిన వేగంతో నివారిస్తుంది.
పెద్దవారికి మోతాదు : 2 మాత్రలు.

మైక్రోఫైన్‌డ్
ఆస్ప్రో
Nicholas



ఎందుకంటే
ఆస్ప్రో ఒక్కటే మైక్రోఫైన్‌డ్ చేయబడింది.

Sista's-NIA-392/80 TL


ఎక్కువ పొదుపు మరియు తెలుపు కావాలంటే
సబ్బుల మాట మరవండి, తెండి
సూపర్ 777 డిటర్జెంట్ బార్
* సబ్బుకంటే 1½ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది, ఎక్కువ పొదుపునిచ్చునది!
* ఆప్టికల్ వైటనర్ తో కూడినది!!
ప్రపంచపు నం.1 డిటర్జెంట్ ఉతికే బార్ సూపర్ 777
మురికికి ముప్పు, మెరుపుల తెలుపు
SWASTIK SUPER 777
detergent washing bar
Shilpi DM 13A/80 Tel.


! హస్తప్రయోగము - నపుంసకత్వము
సెక్సు హాస్పటల్

దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రతించండి!
డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U.(CEYLON) R.A.M.P
గవర్నరుపేట, మ్యూజియం రోడ్, విజయవాడ-2, (A.P.)
ముఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స
VTS/P/84

తారల ఫోటోలు
ఎన్.టి.ఆర్, కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు, చిరంజీవి, మోహన్‌బాబు, కమలహాసన్, జయప్రద, జయసుధ, జయమాలిని, శ్రీదేవి, సుజాత, మాధవి, ప్రభ, దీప, వీరందరి కార్డుసైజు ఫోటోలు మావద్ద కలవు. కావాల్సినవారు ఫోటోకి 3/- రూ. చొ. ఈ క్రింది అడ్రసుకు ఎం. ఓ. చేయాలి. ఎం. ఓ. కూపనులో ఎవరి ఫోటో కావాలో రాయడం మరువకండి.
పై కె మూర్తి
దాసరివారి వీధి, విజయవాడ—2.
Suvarna

ఆనందజ్యోతి లో కొత్త సీరియల్స్
సచిత్ర వారపత్రిక
ప్రముఖ రచయిత డా॥ కొమ్మూరి వేణుగోపాలరావు
కడుపుబ్బ నవ్వించే నవ యువ రచయిత "రఘు"
ఏజెంట్లు లేని చోట ఏజెంట్లు కావలెను
రచనలు త్వరలో ప్రారంభం
ఆనందజ్యోతి
గవర్నర్ పేట
విజయవాడ-2
పో. బా. నెం. 387

తలనొప్పి మటుమాయం...


అవేదన్
ప్లస్...
ఇపుడు సులభంగా దొరుకుతోంది
శక్తివంతం, అయినా సురక్షితమైనది—కేవలం ఒక్కటి చాలు!
తలనొప్పి, జలుబు-పడిశం, ఫ్లూ నుండి నిశ్చింతగా ఉపశమనం ఇస్తుంది!

SARABHAI*
నమ్మకమైన మందులకు పేరు
సారాభాయి కెమికల్స్

ప్రశ్నావళి

వి. కె జి ఆర్. – ఆత్మకూరు

మీ సలహాలు నాకు నచ్చాయి. కాని ప్రతివిషయానికీ ఆడవారిని వెనకేసుకు రావడంలో మీ ఉద్దేశ్యం?

వారే మరచి పోతున్న తమ ఉనికిని జ్ఞాపకంచేస్తూ ఉండాలని నా తాపత్రయం.

సంసారం సాగరంతో పోలుస్తారుకదా, మరి ఆ సాగర గర్భంలో ఉన్నటువంటి గొప్ప సంపద ఎక్కడ ఉంది ?

భార్యాభర్తల సుఖ శాంతులే సంసార సాగర గర్భంలో దాగిన సంపదలు.

డి జె – ఎమ్మిగనూరు !

భవిష్యత్తుపై ఆశ లేనివాడికి మీరిచ్చేసలహా?

భవిష్యత్తుని గురించి ఆలోచించక వర్తమానం గురించి ఆలోచించడమే—దారి!

వి.ఎస్. ఆర్ – నిజామాబాద్

కట్నం యిచ్చే ఆడపిల్లల తండ్రులున్నారు. కట్నం పుచ్చుకునే మగపిల్లల తండ్రులున్నారు. మధ్యన మీకెందుకు బాధ ?

అవును నాకెందుకుబాధ? కాని చాటూ సిగ్గూ ఎగ్గూ లేకుండా ఆడపిల్లల పెళ్ళిళ్ళు ఘమ్మకంలా జరిగిపోతుంటే బాధ పడకుండావూరుకోడానికి నన్నేమైనా రాళ్ళమా? రప్పలమా? యీ మధ్యనో కన్నడ చిత్రం చూశాను. అదినాకు చాలా నచ్చింది. వీలైతే మీలాంటి వాళ్ళు అమలులో పెట్టతగ్గది. నో మార్కెట్. అది పెండ్లి కొడుకుల మార్కెట్. వాళ్ళ మెడలోకార్డు వాళ్ళ వివరాలు చెప్తుంది. రేట్లు చెప్తుంది. పెళ్లి కొడుకు తాలూకువాళ్ళు చూసి—బేరాలు సాగిస్తారు. కుదిరితేమధ్యవర్తి కుర్రాడి మెళ్లో కార్డు తీసేస్తాడు. ఎలా ఉంది ఐడియా?

వి ఎ ఎస్ పి. – హైదరాబాద్

మనస్సులో ఏమీ దాచుకోకుండా ఉన్నది ఉన్నట్టు మాట్లాడే వారికంటే మనస్సులో విషం దాచుకుని పైకి నవ్వుతూ మాట్లాడే వారినే యీ లోకం గౌరవిస్తుంది. ప్రేమిస్తుంది. ఆదరిస్తుంది. ఎందుకంటారు?

ఎందుకేమిటి? లోపల్లోపల వాళ్ళేమనుకుంటున్నారో తెలియక.

ఎమ్. బి. ఆర్. – బైపల్లి


రచయితగా సాటి రచయితకు మీరిచ్చే సలహా ఏమిటి?

సలహాలివ్వను.

జె ఎఫ్. ఎస్. జె పి. – ఒంగోలు

కె.రా.గారూ కొన్నిసందర్భాలలో న్యాయనికి స్థానం ఉండదు కదా, అప్పుడు న్యాయంగా ఉండేవారిగతి ఏమిటి ?

అన్యాయమైపోతారు. కాని అన్యాయానికి తొలుత విజయం లభించినా, చివరికి ఓటమి తప్పదు అని నేను నమ్ముతాను. ●



చట్టబద్ధమైన హెచ్చరిక:
సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం
STATUTORY WARNING:
CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

1 రూపాయికి 10*

*గరిష్ఠ ధర స్థానిక పన్నులను అనుసరించి

CASVS-238-234 TL

మెయిన్ డీలర్ : కొప్పు గురన్న సన్స్, పలాస.

మువ్వల మురళి



సీరియల్ — ఆర్. సంధ్యాదేవి

కృష్ణసుమంత్ ఆమెను ఏం ప్రశ్నించలేదు. తిన్నగా సీతమ్మ మంచం దగ్గరకు వెళ్ళి, 'ఎలా వుంది' అని ప్రశ్నిస్తూ అక్కడ కుర్చీలో కూర్చున్నాడు.

రోజా అతనికి కాఫీ పెట్టి తెచ్చింది.

అతను ఆ కప్పు అందుకుంటూ 'మందులు అన్నీ ఉన్నాయా! అయిపోయాయా' అని ప్రశ్నించాడు.

'ఉన్నాయి! ఇంకా రెండురోజులు వరకూ వస్తాయి' అని చెప్పింది.

జేబులో డబ్బుతీసి యిచ్చాడు, ఇంటిఅద్దెకు, ఇంట్లో ఖర్చుకోసం అని.

రోజా మౌనంగా ఆ డబ్బు తీసుకుంది.

అతను ప్రతీనెల డబ్బుతెచ్చి ఇస్తుంటాడు. ఆమె తప్పనిసరి తీసుకుంటుంటుంది. కాని ఆ రోజు ఆ డబ్బు ఇవ్వటం, తను తీసుకోవటం ప్రతీసారిలా బాధపడలేదు. అతను పరాయివాడు కాదు. అతని దగ్గర డబ్బు తీసుకోవటంలో తప్పులేదు. దీనిలో నామోషీ పడవలసిన పనిలేదు అనుకుంది

కృష్ణసుమంత్ కాసేపు కూర్చుని, వెళ్తానని చెప్పి లేచాడు. అతను వెళ్తుంటే వెనక ఆమె కూడా వెళ్ళింది. గుమ్మందగ్గర ఆగి మెల్లగా ప్రశ్నించాడు —

"ఉత్తరం చదివావా ?"

చదివాను అన్నట్టు తల ఊపింది.

"అమ్మకు ఈ విషయం చెప్పావా ?" ముఖం మరోవైపుకి తిప్పుకుని అడిగాడు.

"లేదు !"

"ఎందుకని !"

"నేను చెప్పేకంటే మీరు ఆ విషయం అమ్మతో స్వయంగా చెప్తేనే బాగుంటుంది."

"ఊహు ? అది నా వల్ల కాదు. నేనా సంగతి చెప్పలేను."

"ఏం! ఎందుకని !" ఆశ్చర్యంగా చూసింది.

"కూతురిగా తల్లికి నువ్వు నచ్చచెపితేనే బాగుంటుంది. నేను చెప్తే అపార్థం చేసుకుని నన్నో మోసగాడిగా భావించి, అసహ్యించుకోవచ్చు. ఫలితం మన ఇద్దరం దూరం అయిపోతాం."

ఆ మాట వినగానే భరించలేనట్టుగా చూసింది, భయంగా! "ఆ మాట మీ నోటినుంచి వస్తే నేను ఏమైపోతానో నాకే తెలియదు. దయచేసి మీరు ఆ మాట మాత్రం అనకండి" అన్నట్టు దీనంగా చూసింది.

అతను నవ్వాడు. "మాట వినడానికే నువ్వు భయపడుతున్నావే! ఈ సంగతి తెలిస్తే మీ అమ్మ

(గత సంచిక తరువాయి)

ఏమంటుందో! మీ యింటికి రానిస్తుందో రానివ్వదో !" అన్నట్టు చూశాడు.

"లేదు. నేను అమ్మకు అంతా చెప్పేస్తాను. అమ్మకు నచ్చచెప్పి ఒప్పిస్తాను. అమ్మ ఎప్పుడూ మిమ్మల్ని అపార్థం చేసుకోదు. మీ మంచిమనసు అర్థం చేసుకుంటుంది. నా మాట నమ్మండి"

"అదే నిజం అయితే నాకు అంతకన్నా కావలసింది, నేను కోరుకునేది ఏవుంటుంది !" సంతోషంగా చూశాడు.

"మీరు రేపు సాయంత్రం వస్తారుగా !"

"రమ్మంటే ఎందుకు రాను, తప్పక వస్తాను" నవ్వాడు ఆమె కళ్ళల్లోకి చూసి, తమాషాగా తల వూపుతూ వెనుతిరిగాడు. రోజా చిరునవ్వు నవ్వింది. ఆమెకు ఒక విధంగా గర్వంగా కూడా ఉంది.

వెళ్తున్న అతని చెయ్యిపట్టి ఆపేసి, 'ఈరోజు మీరు ఇక్కడే వుండండి' అని చెప్పి అతన్ని ఆరోజు అంతా అక్కడే వుంచేయాలని ఆమెకు ఎంతగానో అనిపించింది. కాని, అలా చెయ్యలేకపోయింది. అలా చూస్తూ నిలబడింది. అతను కారులో కూర్చోవటం, కారు వెళ్ళిపోవటం జరిగిపోయింది.

20

మల్లికార్జునరావు చెల్లెలు పెళ్ళి భారీఎత్తున చెయ్యాలని నిర్ణయించుకుని, పెళ్ళి చాలా దగ్గరలోకి వచ్చేయటంతో అతనికి ఎక్కడా ఊపిరితీసుకోవడానికి కూడా తీరికలేకుండా ఉంది. పెళ్ళి పనులు చకచక సాగిపోతున్నాయి.

పెళ్ళి శుభలేఖలు అచ్చు అయిపోతున్నాయి. బంధువులకి, వాళ్ళకి ఉత్తరాలు వెళ్ళిపోయాయి. గోవిందమ్మకు, విశాలికి ఎక్కడా తీరికలేదు.

హరిత ఫ్రెండ్స్‌ని తీసుకుని బట్టలషాపులకి, ఉదయం, సాయంత్రం తిరుగుతూనే వుంది. రకరకాల వస్తువులకి ఆర్డర్ చేసింది. హరితకు ఇప్పుడు ఏ పని చేస్తున్నా, కళ్ళల్లో కృష్ణసుమంత్ కదలసాగాడు. హృదయంలో నిలిచి, గుండెల్లో గుసగుసలాడుతూ ఆమెను వేధిస్తూనే వున్నాడు. హరిత సిగ్గులమొగ్గ అయి ముడుచుకుపోతూంది! దానికి తోడు విశాలి ఇటువెళ్ళి అటువెళ్ళి ఆడపడుచుపై ఏదో ఒక మాట విసిరి మరీ వెళ్తాంది! ఆ మాటలు వింటూనే మదిలో గిలిగింతలు పెట్టినట్టు అయి ముఖం అంతా ఎర్రబడిపోతూంది ఆమెకు.

"ఛీఛీ! వదినవి అన్నీ మోటుహాస్యాలే" మనసులోనే విసుక్కుంటుంది.

పెళ్ళిరోజు దగ్గరకు వస్తున్నకొద్దీ హరిత మనసు మధురమైన ఊహలతో చిందులు త్రొక్కసాగింది.

కృష్ణసుమంత్ రోజాకి ఇచ్చిన మాట ప్రకారం ఆ సాయంత్రం వాళ్ళ యింటికి వెళ్ళాడు. అతని కళ్ళకి రోజా ఎక్కడా కనిపించలేదు. తిన్నగా ఆవిడ మంచం దగ్గరకు వెళ్ళాడు. చప్పుడు అవటంతో ఆవిడ మెల్లగా కళ్ళు విప్పి చూసింది. కృష్ణసుమంత్ నవ్వుతూ నిలబడ్డాడు. సీతమ్మ క్షణంసేపు అతని ముఖంలోకి పరిశీలనగా చూసింది. నిర్మలంగా ఉన్న ఆ నవ్వు ముఖంలో కల్మషమే గోచరించలేదు.

'బాబూ !" అంటూ కుడిచేతిని అతని వైపుకి చాపింది ఆనందంతో. ఆవిడ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"అమ్మా !" అంటూ ఆవిడ చేతిని రెండు చేతులతో పట్టుకున్నాడు.

మంచంమీద కూర్చోమన్నట్టు సంజ్ఞ చేసింది.

ఆవిడ చెప్పినట్టే మంచంమీద కూర్చున్నాడు.

జరిగిన కథ — 6 : ఏ. యు. సి. పాసయిన మల్లికార్జునరావు చెల్లెలు హరితకు, తెచ్చిన ఏ సంబంధమూ నచ్చటంలేదు. తన పెద్ద మామయ్య శంకరంగారి కూతురు లీల పెళ్ళికి మద్రాస్ వెళ్తుండగా ఆమెకు ట్రైన్‌లో 'కృష్ణసుమంత్'తో పరిచయ మేర్పడుతుంది. అతని అందాన్ని మనసులో మెచ్చుకొంటుంది. మళ్ళీ అతను లీల పెళ్ళిలో కనబడ్డప్పుడు ఆమె కలవరపడుతుంది. మామయ్య కొడుకయిన కుమార్ భార్య శైలజ కోరగా ఆమెతో బలభద్రరావుగారింటికి వెళ్తుంది హరిత. విజయమ్మా, బలభద్రరావుగార్ల ఏకైక పుత్రుడే ఈ కృష్ణసుమంత్ అని తెలుసుకుంటుంది హరిత. విశాఖపట్నంలో లాయర్‌గా పనిచేస్తున్న కృష్ణసుమంత్‌కి రామనాథం మేష్టారు ద్వారా పరిచయమైన తండ్రిలేని రోజాను, ఆమె తల్లి సీతమ్మను సంరక్షిస్తుంటాడు. తన ఫ్రెండ్ తమ్ముడికి ఉద్యోగం వేయించమని అడగటానికి వస్తాడు మల్లికార్జునరావు. అతనికే విషయమూ మరునాడు చెబుతానని చెప్పి, వచ్చేటప్పుడు హరితను కూడా తీసుకురమ్మని వాళ్ళని డిన్నర్‌కి ఆహ్వానిస్తాడు కృష్ణసుమంత్. మల్లికార్జునరావు చాకచక్యంగా హరితను డిన్నర్‌కు తీసుకువెళ్తాడు. కృష్ణసుమంత్ ఫ్రెండ్ శాస్త్రి ద్వారా అతని తల్లిదండ్రుల అడ్రస్ కనుకొని, పెళ్ళి హరిత పెండ్లి విషయం మాట్లాడివస్తాడు మల్లికార్జునరావు. కృష్ణసుమంత్ తల్లిదండ్రులు వచ్చి, హరితతో అతని పెళ్ళి నిశ్చయం చేసి వెళ్తారు.

''రోజా నాకు అంతా చెప్పింది.''

అతను మాట్లాడలేదు, తప్పు చేసినట్టు తల వంచుకున్నాడు.

''బాబూ! నీకు పెళ్ళి అటకదూ!'' నీరస హాసం ఆవిడ పెదవులపై మెరిసింది.

ఈసారి కూడా అతను ఏం మాట్లాడలేదు.

''రాత్రి రోజా నాకు అన్ని విషయాలు చెప్పగానే, మొదట నేను నమ్మలేదు. 'నిజం' అని తెలిసి ఒక్కసారి నా హృదయం భగ్గమంది. ఇక ఈ జీవితంలో ఎవ్వర్నీ నమ్మకూడదు, అనుకున్నాను. ఎవ్వరికీ కనిపించకుండా రోజాని తీసుకుని దూరంగా వెళ్ళిపోదాం, అనుకున్నాను. నాకు దుఃఖం ఆగలేదు. నేను నా కూతురిని గురించి ఎన్నెన్ని అనుకున్నాను. ఎన్ని ఆలోచించాను. రాత్రి రోజా చెప్పిన మాటలతో కృంగిపోయాను. 'భగవంతుడా! ఇప్పుడు నేను ఏం చెయ్యాలి? కూతురికోసం బ్రతకాలా? లేక చచ్చిపోవాలా?' అని ఏడ్చాను. రోజా ఆ వుత్తరం చదివి వినిపించింది. ఈ జీవితంలో నిన్ను ఇక చూడకూడదు అనుకున్నాను. రోజా అందుకు ఒప్పుకోలేదు. నిన్ను చూడకపోతే తను ఇక బ్రతకలేనని ఖచ్చితంగా చెప్పేసింది. ఈ లోకంలో మనం ఒంటరిగా ఉండలేము, అంది. ఏమైనా నీ నీడనే తను జీవిస్తాను, అంది. అభిమానాలు, పౌర్షాలకి పోతే తన జీవితమే సర్వనాశనం అయిపోతుందని ఏడ్చింది. ఏది ఎలా అయినా నీ నిర్ణయమే తనకు నచ్చిందనీ, ఇందుకు నన్ను అడ్డుపెట్టవద్దనీ బ్రతిమాలింది, ఏడ్చింది.'' అంటూ ఆవిడ వెక్కి వెక్కి ఏడ్చింది.

''అమ్మా!'' కంగారుగా చూశాడు.

''ఒక్కగానొక్క కూతురు. దాని సుఖం, సంతోషమే నాకు కావలసింది. ఇక ఎవరు ఏమనుకుంటే నాకు లెక్క ఏముంది. అందుకే దాని ఇష్టప్రకారమే జరగనివ్వమన్నాను. అభిమానం ఈ రోజుల్లో కూడు, గుడ్డా ఇస్తుందా? అందుకే నేనూ ఒక నిర్ణయానికి వచ్చాను.'' అంటూ ఆయాసంతో కొద్దిసేపు ఆగింది.

కృష్ణసుమంత్ తేలికయిన మనసుతో చిరునవ్వు నవ్వాడు. అతను చాలాసేపు ఆ సంగతులే వివరంగా ఆవిడకు చెప్పాడు. ఆ మాటలు అన్నీ విన్న ఆవిడ ముఖం సంతోషంతో వెలిగిపోయింది.

''దిక్కులేని నా బిడ్డకు నీడను ఇచ్చే దేముడివి. నాకు చాలా సంతోషంగా ఉంది బాబూ!'' అంది ఆనందం దాచుకోలేక.

అంతలో రోజా అక్కడికి వచ్చింది. తల్లి కూతురివైపు చూసింది — ''రోజా నువ్వు చాలా అదృష్టవంతురాలివి అమ్మా! అందుకే భగవంతుడు ఇతని నీడను నీకు ప్రసాదించాడు.'' అంటూ కూతుర్ని దగ్గరకు పిలిచి, మంచంపైన మరోవైపు కూర్చోమని చెప్పింది.

ఆవిడకు చెరోపక్కా కూర్చున్నారు ఇద్దరూ! ఇద్దరివైపు మార్చి మార్చి చూసింది ఆవిడ. ఇద్దరి చేతులూ చేతిలోకి తీసుకుని అంది —

''ఇకనుంచి రోజా బాధ్యత నీది. మీరు ఇద్దరూ ఆలోచించుకుని ఒక నిర్ణయానికి రండి'' వాళ్ళిద్దరి చేతులూ కలిపింది ఆవిడ.

క్షణంసేపు ఇద్దరి కళ్ళూ కలుసుకున్నాయి. ఇద్దరి కళ్ళూ సంతృప్తితో, గర్వంతో మెరిసిపోయాయి క్షణంసేపు. ''మాకు పెద్దవాళ్ళతో, ప్రపంచంతో పనిలేదు. మాది ఒకటే మాట, ఒకటే బాట'' అన్నట్టు ఉన్నాయి వారి చూపులు.

* * *

కృష్ణసుమంత్ పెళ్ళి దగ్గరకు వచ్చేస్తున్నా అతనికేం హడావుడిలేదు. అతనికి ఎంతసేపూ కేసులు గురించే ఆలోచనలు. 'ఎదుటి లాయర్ని ఎలా పల్టీ కొట్టించాలా' అనీ, 'ఆ కేసుని తను ఎలా గెలవాలా' అని.

బలభద్రరావుగారు, విజయమ్మ ఆ రోజా వైజాగ్ వచ్చేశారు. తల్లిదండ్రులు వచ్చాక వాళ్ళ బలవంతంమీద బట్టలు తీసుకుని కుట్టడానికి ఇచ్చాడు.

పెళ్ళిపనులు చాలా చురుగ్గా సాగిపోతున్నాయి. శుభలేఖలు అచ్చుకి ఇవ్వటం, అచ్చు అయిపోయి రావటం అయిపోయింది తల్లీ, తండ్రీ కూర్చుని శుభలేఖలకి అడ్రసులు చెప్పి వ్రాయించి, పోస్టు చేయించేశారు. కృష్ణసుమంత్ తెలిసినవాళ్ళకి, ఫ్రెండ్స్‌కి చాలామందికి ఇచ్చాడు. ఒక శుభలేఖ పట్టుకుని రోజా యింటికి వెళ్ళి, ఆమె చేతికి ఇచ్చాడు.

ఆ శుభలేఖ అందుకుంటుంటే ఆమె కళ్ళల్లో నీరు గిర్రున తిరిగాయి. నీరసహాసం క్షణంసేపు ఆ పెదవులమీద నర్తించింది. ఆమె కళ్ళల్లో నీరు చూస్తూనే అతని మనసు విలవిల్లాడింది. చెంపలు మీదికి జారుతున్న ఆమె కన్నీరు తుడవాలనుకున్నాడు. కాని ఆ పని తను చెయ్యలేనట్టు, ఏదో తప్పు చేస్తున్నట్టు తల వంచుకున్నాడు. కూర్చోమని చెప్పినా 'పనివుంది' అనిచెప్పి వెళ్ళిపోయాడు. యింటికి వచ్చినా అతని కళ్ళలో రోజా అమాయక వదనమే కదలసాగింది. మనసు అంతా ఒక్కసారి కదిలిపోయి, జాలితో నిండిపోయింది.


21

ఆ రోజు రాత్రి పది గంటలకు పెళ్ళి!

మల్లికార్జునరావు యింటిదగ్గర షామియానాలు వేసి, రంగురంగుల లైట్లు పెట్టి ముస్తాబు చేశారు. షామియానా మధ్య కల్యాణమంటపం పూలతో అలంకరించి, పెద్ద రథంలా తయారు చేశారు. పెళ్ళికి వచ్చిన బంధువులు, స్నేహితులు అందరూ వరసగా కుర్చీల్లో కూర్చున్నారు. 'లాయర్ కృష్ణసుమంత్ పెళ్ళి' అని లెక్కలేనంత మంది వచ్చారు ఆ పెళ్ళికి.

కృష్ణసుమంత్ వైట్ ఫుల్‌సూట్ వేసుకున్నాడు. మెడలో గ్రీన్ టై కట్టుకున్నాడు. కాళ్ళకి పారాయిని, కళ్ళకు కాటుక, కుడివైపున బుగ్గకు చుక్క, పెళ్ళిబొట్టుతో అతను కొత్త అందంతో కళకళలాడుతున్నాడు. తలకి గులాబీ రంగు పాగా, మెడలో ఎర్రగులాబీల దండతో పెళ్ళికొడుకు ముస్తాబులో అందంగా, హుందాగా చిరునవ్వుతో పెళ్ళిపీటలమీద కూర్చున్నాడు.

పురోహితుడు మంత్రాలు చదువుతున్నాడు. మంగళవాయిద్యాలు అందంగా మ్రోగుతున్నాయి. సినిమాపాటలని అనుకరిస్తూ వాయిస్తున్నారు ఆ బ్యాండ్‌వాళ్ళు.



పౌరోహితుడు పెళ్ళికూతుర్ని తీసుకురమ్మని చెప్పటంతో, పేరంటాళ్ళు లోపలకు వెళ్ళి పెళ్ళికూతుర్ని తీసుకువచ్చి, పెళ్ళికొడుకు పక్కన కూర్చోబెట్టారు.

హరిత బంగారు రంగు పట్టుచీరకు జరీలతో ఉన్న చీర అదే రంగు జాకెట్ వేసుకుంది. చెవులకి ముత్యాల జూకాలు, మెడలో పెద్ద లాకెట్‌తో

ముద్దుల మురళి

పొడుగ్గా వేసుకున్న ముత్యాలదండ, మెడకు పెద్ద నవరత్నాల నెక్లెసు, చేతులకి నవరత్నాల కంకణాలు, చేతివేళ్ళకి ఉంగరాలు, మెడలో పెద్ద చంద్రహారం, నడుముకి వడ్డాణంతో కళకళలాడుతోంది.

కాళ్ళకి పారాయిని, నుదుట పెళ్ళిబొట్టు, ఎడంబుగ్గకి వల్లని చుక్క, కళ్ళకి కాటుక! తలనిండా ఎర్రగులాబీలు, గులాబీల పూలజడ, మెడలో ఎర్రగులాబీల దండతో హరిత సౌందర్య రాశిలా, పెళ్ళి కళ అంతా ఆమెలో ఉట్టిపడగా బంగారు బొమ్మలా మెరిసిపోతూంది లైట్ల వెలుగులో!

బంగారు తీగెలా, అందంగా, నాజూగ్గా ఉన్న



గవర్న్‌మెంట్ సోప్ ఫ్యాక్టరీ, బెంగుళూరు వారి నాణ్యమైన ఉత్పాదన. మార్కెట్ చేయువారు: మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు

హారితను చూసి అంతా ఆశ్చర్యపోయారు.

"ఇద్దరూ చక్కగా ఉన్నారు. మంచి ఈడూజోడూ" అని మెచ్చుకున్నారు వచ్చిన పెద్దలు అంతా !

పురోహితుడు మంత్రాలు చదువుతూనే వున్నాడు. బ్యాండ్ వాయిస్తున్నారు.

కృష్ణసుమంత్ మంగళసూత్రం పట్టుకుని లేచి నిలబడ్డాడు. హారిత తలవంచుకుని, అతని పచ్చని పాదాలవైపు చూస్తూ కూర్చుంది. హారిత మెడలో కృష్ణసుమంత్ మూడు ముళ్ళు వేసేశాడు.

అంతా ఆ నూతన దంపతులపై అక్షింతలు జల్లి, ఆశీర్వదించారు.

హారిత, కృష్ణసుమంత్ కళ్ళు క్షణంసేపు కలుసుకున్నాయి. వారి ముఖాలు సంతోషంతో దీప్తివంతమయ్యాయి.

* * *

మర్నాడు హారిత భర్తతో మెడ్రాస్ ప్రయాణం అయి వెళ్ళిపోయింది. అక్కడ సత్యనారాయణస్వామి వ్రతం, భోజనాలు అయ్యాయి. సాయంత్రం రిసెప్షన్. ఆ రిసెప్షన్‌కి ఎంతోమంది వచ్చారు.

నాలుగు రోజులు తరువాత హారిత, కృష్ణసుమంత్ వైజాగ్ వచ్చి అక్కడ నాలుగు రోజులు ఉండి మళ్ళీ మెడ్రాసు వెళ్ళిపోయారు. అక్కడ భార్యాభర్తలు ఇద్దరూ నాలుగు రోజులు ఉండిపోయారు.

కృష్ణసుమంత్ తల్లిదండ్రులకి చెప్పేడు, 'ఇక వైజాగ్ వెళ్ళిపోతాం' అని. వాళ్ళతో విజయమ్మకూడా ప్రయాణం అవబోయింది, వాళ్ళతోపాటు ఒక నెలరోజులు ఉండి వస్తానని.

భార్యని ఆయన చాటుగా పిలిచి చెప్పారు – "ఆ నూతన దంపతుల మధ్య నువ్వు ఎందుకు ఇప్పుడు. వాళ్ళిద్దర్నీ సరదాగా తిరిగి, హాయిగా ఉండనివ్వకుండా. ఒక నెలరోజులు పోయాక వెళ్దువుగానిలే" అని.

బలభద్రరావుగారి మాటలు విని, 'నిజమే సుమా' అనుకుంది మనసులో ఆవిడ.

"కొడుక్కి ఇన్ని రోజులకి పెళ్ళి అయింది. కోడలు వచ్చింది" అని ముచ్చటపడి వెళ్తాను అంది గాని, తను ఇవన్నీ ఆలోచించలేదు. తనలో తానే ముసిముసిగా నవ్వుకుంది.

కృష్ణసుమంత్, హారితలు వైజాగ్ ప్రయాణం అయి వచ్చేశారు.

* * *

హారిత ఆ యింటికి ఇల్లాలు అయి మహారాణిలా తిరగసాగింది. కోరుకున్న భర్త లభించటంతో ఆమెకు ఆనందం ఇంతా అంతా కాదు. అతను కోర్టుకి వెళ్ళిందాకా అతను చేసే హడావుడి ఇంతా అంతా కాదు

భర్త కోర్టుకి వెళ్ళేక ఆమెకు కాస్త తీరిక చిక్కుతుంది. సాయంత్రం అతను వచ్చేక ఇక సరేసరి ! ఒక్కక్షణం అతని నోరు ఉండబట్టదు.

'హారితా ! హారితా !' అని దేనికో దానికి పిలుస్తూనే వుంటాడు. ఆమె మనసులోనే గర్వంగా నవ్వుకుంటుంది, భర్తకి తనపైగల అనురాగానికి మురిసిపోతూ !

కృష్ణసుమంత్ ఆ రోజు కోర్టునుండి వస్తూనే – "హారితా ! ఓ హారితాదేవీ" అంటూ లోపలకి వచ్చాడు.

అతని పిలుపు వినిపించినా వినిపించనట్టు వూరుకుంది. డ్రస్సింగ్ టేబుల్ ముందు కూర్చు: ముస్తాబు అవుతూ తనలో తను నవ్వుకుంది. గదిలో అడుగు పెడుతూనే టక్కున ఆగిపోయాడు. తన వెనక గుమ్మం దగ్గర నిలబడిన భర్తని అద్దంలోంచే చూసి నవ్వింది.

'ఏమిటి ! అంత హడావుడిగా వచ్చేరు ?' అన్నట్టు చూసింది

"పిలుస్తున్నా పలక్కుండా ఇక్కడ వున్నావా! ఉండు నీ పని చెప్తాను" అన్నట్టు చూస్తూ ఒక్కొక్క అడుగే వేస్తూ దగ్గరకు రాసాగాడు. అతను దగ్గరకు వస్తూనే కళ్ళు కొంటెగా మెరిసి, కనుబొమ్మలు పైకిలేచాయి.

భర్త దగ్గరకు చేరగానే, అతని కొంటె వేషాలు ఆమెకు తెలుసు కనుక చిరుకోపంతో వెను తిరిగి, "మీరు నా దగ్గరకు రావద్దు. అక్కడే ఆగండి" అంది చటుక్కున లేచి నిలబడిపోతూ !

'పాపం అలాగేం, ఆగాలా !' అన్నట్టు కొంటెగా చూస్తూ చేతులు చాపి దగ్గరకు లాక్కున్నాడు.



అంగారకునికి 'గాలి' దెబ్బలా ?

నాలుగేళ్ళయింది. అమెరికన్ 'వైకింగ్' అంగారకుని చుట్టూ గిరికీలు కొడుతూవున్నది. అదీ ఏడాది ఫిబ్రవరిలో తీసిన 102 ఫొటోల్లో ఒక ఫొటో యిలావుంది ! అంగారకుని ఉపరితలంమీద ఎడం ప్రక్క మూడు పెద్ద అగ్ని పర్వతాలు కనపడుతున్నాయి.

ఇందులో పెద్ద అగ్నిపర్వతం "ఆర్సియా మాన్స్" (అన్నిటికన్నా దిగువది.) దాని ప్రక్కనే వాతావరణ ప్రభావంచేత, ఏర్పడ్డ "చారిక" లాంటిది కనపడ్డది. అంతేగాదు, నాలుగు చిన్న "మేఘాల" పీడల్లాంటివి కూడా [దక్షిణ పార్శ్వంలో క్రిందికి చూస్తే] "లోవెల్" అగ్నిపర్వత శ్రేణి ప్రాంతంలో కనపడుతున్నాయి. ఇదీ "మార్స్" (అంగారకుడు) మీద కనపడటం విడ్డూరమే అంటున్నారు సైంటిస్టులు. "వాతావరణం" వుందక్కడ అన్న వాళ్ళవాదనకి బలం చేకూర్చే 'వాతావరణం' యీ ఫొటోలో వుందని చెబుతున్నారు.

అతని చేతులలో బందీ అయిపోయిన హరిత నిస్సహాయురాలిలా చూసింది. కృష్ణసుమంత్ విజయగర్వంతో చూస్తూ ఆమెను వదిలిపెట్ట లేదు. కొద్దిక్షణాలు తరువాత అతన్ని విదిలించుకుని మురమురమంటూ చూసింది భర్త వైపు.

కృష్ణసుమంత్ భార్య కళ్ళల్లోకి చూసి నవ్వాడు.

"ఊఁ గొప్పే!" అంటూ మూతి ముడుచుకుంది.

అతను కాలిబూట్లు విప్పుకుంటుంటే అంది— "రాగానే స్నానం చేద్దాం, కాఫీ త్రాగుదాం అని లేదు" అంటూ లేనికోపం తెచ్చిపెట్టుకుంటూ ఆ గదిలోంచి అవతలకు వెళ్ళిపోయింది.

కృష్ణసుమంత్ నవ్వుకుంటూ టవల్ తీసుకుని బాత్‌రూమ్ వైపు వెళ్ళాడు. అతను శ్రీమతి కోపతాపాలకి అలవాటుపడిపోయాడు, పెళ్ళి అయిన పదిహేను రోజులకే!

అతను స్నానంచేసి, లాల్చీ పైజమా వేసుకుని తిరిగొచ్చి కూర్చున్నాడు. హరిత ట్రేతో కాఫీ, టిఫిన్ పట్టుకువచ్చింది. భర్త ముందు టేబుల్ పై పెట్టింది. కృష్ణసుమంత్ టిఫిన్ తీసుకుంటున్నాడు. హరిత పక్కన సోఫాలో కూర్చుంది.

టిఫిన్ తీసుకుంటున్నవాడల్లా టక్కున ఆగిపోయి, ఆశ్చర్యంగా చూశాడు భార్యవైపు. "అదేమిటి అక్కడ కూర్చున్నావ్!" కళ్ళల్లో కొంటెతనం దాచుకుంటూ అడిగాడు.

ఆమె ఒక్కసారి అదిరిపోయి, గాబరాగా

ము వ్వ ల ము ర ళి

చూసింది భర్త వైపు—"తనేమైనా కూర్చోకూడని చోటులో కూర్చుందా! లేక ఆ సోఫాలో కాగితాలు ఏమైనా ఉన్నాయా!" అన్నట్టు.

భార్య గాబరా అవ్వటం చూసి గట్టిగా నవ్వేశాడు.

తన ఒడి చూపిస్తూ, "తమరు కూర్చోవలసిన చోటు ఇక్కడ అని మర్చిపోయినట్టున్నారు" అన్నాడు కొంటెగా.

అతని మాటలకి ఆమె ముఖం ఒక్కసారి ఎర్రబడిపోయింది. చెయ్యిచాపి అతని బుజంమీద గట్టిగా గిల్లేసింది, ఉక్రోషంతో!

"అరే! ఏమిటిది, ఇప్పుడు నేను ఏమన్నాను" అంటూ ఆమె చెయ్యి గట్టిగా పట్టుకున్నాడు.

"ముందు మీరు టిఫిన్ తిని, కాఫీ త్రాగండి" అంది కోపంగా!

"మైగాడ్! నేను ఏమన్నానని నీకు అంత కోపం వచ్చింది! ఇలా వచ్చి కూర్చోమన్నాను. అది తప్పా!" అంటూ అమాయకంగా, జాలిగా ప్రశ్నించాడు.

హరిత మరి నవ్వు ఆపుకోలేకపోయింది.

"వట్టి అల్లరి మనిషి" అంటూ అతని క్రాఫ్‌ని చేత్తో కొద్దిగా చెరిపేసి, అతని తలని గుండెల దగ్గరకు లాక్కుంది, అవ్యాజమైన ప్రేమానురాగాలతో.

అంతటి గంభీరమూర్తి కూడా భార్యదగ్గర పసివాడే అయ్యాడు, ఆమె ప్రేమానురాగాలలో కరిగిపోతూ!

22

సీతమ్మకు రెండు రోజులుగా ఒంట్లో బాగుండటంలేదు. రోజాకి ఏమిటోగా మనసు అంతా కంగారుగా ఉంది. కృష్ణసుమంత్ కోర్టు నుండి తిన్నగా ఇక్కడికి వచ్చి మళ్ళీ వెంటనే వెళ్ళిపోతున్నాడు. అతనికి రావటం కుదరకపోతే శాస్త్రిని పంపిస్తుంటాడు, వెళ్ళి చూసిరమ్మని.

సీతమ్మకు ఎన్ని మందులు వాడినా పరిస్థితి రోజు రోజుకి దిగజారిపోతూంది. మనిషి మునుపటి కంటే ఇప్పుడు మరీ పాడైపోయింది. కాళ్ళూ, చేతులూ పుల్లల్లా అయిపోయాయి. ముఖం అంతా పీక్కుపోయి, కళ్ళు లోతుకుపోయాయి.

రోజా తల్లికి ఏం కావాలో చూస్తూ దగ్గరే ఉంటూంది. తల్లిని అలా చూస్తుంటే దుఃఖం పొంగి వస్తూంది. ఏం చేస్తుంది! తన చేతిలో ఏంలేదు. ఎన్ని ఖరీదయిన మందులు వాడుతున్నా ప్రయోజనం కనిపించటంలేదు. డాక్టర్ వచ్చి చూసి వెళ్తున్నాడు. అతడు మాత్రం ఏంచేస్తాడు!

ఆ రోజు కృష్ణసుమంత్ యింటికి వచ్చి— "రోజా! అమ్మ పడుకుందా!" అంటూ ప్రశ్నించాడు.

అతన్ని చూస్తూనే నీళ్ళు నిండిన కళ్ళతో 'అవును' అన్నట్టు చెప్పింది.

'లేపొద్దు' అన్నట్టు సైగచేసి అవతల



వరండాలోకి వెళ్ళాడు. అతని వెనకే ఆమెకూడా వెళ్ళింది.

"డబ్బు ఏమైనా కావాలా ?"

"ఒద్దు. వుంది."

"ఇంకేమైనా కావాలా !"

'ఇంకేమీ ఒద్దు' అన్నట్టు తల తిప్పింది.

"రోజా! నువ్వుధైర్యంగా ఉండు. అమ్మకు ఫర్వాలేదు. నయం అయిపోతుంది" అన్నాడు ఆమెకు ధైర్యం చెపుతూ.

అతనికీ తెలుసు ఆవిడ ఎక్కువ రోజులు బ్రతకదని.

ఆమెకూ తెలుసు, ఆ మాటలు తనకు ధైర్యం చెప్పటం కోసమే! అని. నీరసహాసం ఆమె పెదవులమీద క్షణంసేపు మెరిసి మాయమైంది.

అతను కాస్సేపు ఉండి యింటికి వచ్చేశాడు.

*   *   *

కృష్ణసుమంత్ ఆ రాత్రి భోజనం చేస్తున్నాడు. హరిత అతనికి అన్నం వడ్డిస్తూ అంది – "రేపు మా యింటికి వెళ్ళొస్తాను."

"ఎందుకు !" ఆశ్చర్యంగా అడిగాడు.

"ఎందుకేమిటి ! వెళ్ళి చూసివస్తే తప్పా !" అంది ధుమధుమలాడుతూ.

అతను నవ్వుతూ, "ఓ సత్యభామాదేవీ ! శాంతం" అన్నాడు హాస్యంగా.

హరిత వస్తున్న నవ్వుని పెదవులమధ్య నొక్కిపట్టి బలవంతంగా ఆపుకుంది.

"వెళితే తప్పు అని అన్నానా! అలాగే వెళ్ళిరా !"

"నేను ఒక్కరైనా వెళ్ళాలి అంటే మిమ్మల్ని అడిగి వెళ్ళాలా" అతని కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అడిగింది.

"మరి ! ఈ పతిదేముడికి ఆమాత్రం గౌరం ఇవ్వవా !" నవ్వాడు.

"అయ్యో! ఎందుకు ఇవ్వను! రోజూ బంగారుపళ్ళెంలో కాళ్ళు కడిగి, ఆ నీళ్ళు శిరస్సున జల్లుకుని పతిదేముడికి పాదపూజచేసి..." అంటూ ఆమె ఇంకా చెప్పబోతుంటే –

"ఆ మాశావా ! అర్ధాంగి అంటే అలా ఉండాలి భర్తని ప్రతిరోజూ పూజిస్తూ!" అతని ఎడంచెయ్యి విలాసంగా మీసాలపైకి వెళ్ళింది.

హరితకు ఒక్కసారి ఒళ్ళు మండింది. అతని చేతిమీద టక్కున ఒక్కదెబ్బ వేసింది, చురుక్కుమనేలా !

మీసాలమీద ఉన్న అతని చేతివేళ్ళకి షాక్ కొట్టినట్టు ఒక్కసారి ఆగిపోయాయి ఆమె చేతిదెబ్బకు.

"కబుర్లతో కాలం గడిపేస్తారు. అసలు విషయం చెప్పరు. ఇది యిల్లు. కోర్టు కాదు. కేసుని ఎలా గెలవాలా! ఎదుటి లాయర్ని ఎలా పట్టి కొట్టించి తికమకపెట్టాలా ! అన్న ఆలోచన మానండి."

కృష్ణసుమంత్ గట్టిగా నవ్వేశాడు భార్య మాటలకి. భోజనం ముగించి, లేచి షింక్ దగ్గరకు వెళ్ళి చెయ్యి కడుక్కుని, అతడి చెయ్యి భార్య చీరకొంగుకి తుడిచేశాడు. ఆమె భర్త దగ్గరకు వస్తూనే కంగారుపడి దూరంగా వెళ్ళబోయింది. అయినా అతను వూరుకోలేదు, గభాలున కొంగు అందుకున్నాడు.

"అక్కడ టవల్ వుంది, కనిపించటంలేదా?" చిరుకోపంతో చూసింది.

"టవల్తో చేతులు తుడుచుకునేది బ్రహ్మచారులు చేసేపని. నాకు ఆ రోజులు వెళ్ళిపోయాయి. శ్రీమతిగారి కొంగు వుంటే ఇక టవల్తో పనేముంది" అంటూ కొంటెగా చూశాడు.

"రేపు మా యింటికి నాతో వస్తారా! రారా ?" అతని కొంటెచూపులు లెక్కచేసుకోకుండా నిలవేసి అడిగినట్టు అడిగింది.

"రేపటి సంగతి కదా ! ఆలోచిద్దాం" అన్నాడు తాపీగా.

"ఎంతయినా మీ లాయర్ బుద్ధి పోనిచ్చుకున్నారు కాదు. ఇదేమయినా కేసు విషయమా ఆలోచించడానికి" అంది విచిత్రంగా చూస్తూ !

అతను ఏం మాట్లాడలేదు. నవ్వుకుంటూ అక్కడనుండి వెళ్ళిపోయాడు.

హరిత భోజనం చేసి మేడమీదకు వచ్చింది. కృష్ణసుమంత్ దిండుకి చేరబడి కూర్చున్నాడు మంచంమీద. హరిత తెల్లచీర, తెల్లజాకెట్, తలలో సన్నజాజులు, నుదుట ఎర్రని గుండ్రని పెద్ద బొట్టు, మెడలో మంగళసూత్రాలు, నల్లపూసలు, కాళ్ళకి మట్టెలతో అతని కళ్ళకు రతీదేవిలా కనిపించింది. ఒక్కక్షణం ఆమె సౌందర్యాన్ని చూస్తూ మైమరిచిపోయాడు. అలాగే ఆమెను పరీక్షగా చూసి చెప్పాడు –

"ఆ తలుపులు మూసి, లైటు ఆర్పేసి ఇలారా ?" అని భార్యని భర్తగా మృదువుగా ఆజ్ఞాపించాడు.

"ఊహుం! నేను కాస్సేపు కూర్చుని చదువుకుంటాను. నాకు ఇంకా నిద్ర రావటంలేదు" మొండిగా, బింకంగా అంది.


"పుస్తకం రేపు చదువుకుందువుగానిలే, లైటు ఆర్పేయ్ !"

"ఊహుం !" మరికాస్త మొండిగా అంటూ పుస్తకం తీసుకుని అక్కడ సోఫాలో కూర్చుంది.

"నిన్నూ, లైటు ఆర్పి రమ్మంటుంటే !" తెచ్చిపెట్టుకున్న కోపంతో అన్నాడు.

/ఇంకా వుంది/

19-9-'80
వినాయకచవితి
సంచికలో
కొత్త సీరియల్
ప్రారంభం !





'సర్దార్ పాపారాయుడు'లో ఒక సన్నివేశం

సినిమా

భోగిపండుగ రోజున భోగిమంటలు

"మేము లోగడ ప్రకటించిన 'రౌడీరాజా' చిత్రాన్ని తర్వాత తీస్తాం. ముందుగా కృష్ణ హీరోగా విజయనిర్మల దర్శకత్వంలో 'భోగిమంటలు' అనే మా రోహిణీ ఆర్ట్స్ తొలి చిత్రాన్ని మొదలెట్టాం," అన్నారు టి. ఎస్. కిశోర్. ఈ యువకుడు మద్రాసులోని సారథి స్టూడియోస్ చిత్ర నిర్మాణ విభాగంలో నాలుగేళ్ళుగా మేనేజర్‌గా ఉండి, ప్రస్తుతం పూంపుహార్ ప్రొడక్షన్స్ "అమ్మాయి మొగుడు—మామకు యముడు" చిత్రానికి నిర్వాహకుడుగా పనిచేస్తున్నాడు. కృష్ణ, రతి, శంకరాభరణం రాజ్యలక్ష్మి, సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్, అల్లురామలింగయ్య, గిరిబాబు ముఖ్య భూమికలు నిర్వహిస్తారు "భోగిమంటలు" చిత్రంలో. త్రిపురనేని మహారథి రచయిత. రమేష్‌నాయుడు, పుష్పాల గోపీకృష్ణ, ఆదుర్తి హరనాథ్ ఇతర సాంకేతికవర్గం. "ఈ గ్రామీణ వాతావరణం గల చిత్రానికి తొలి పాట ఆగస్టు 15న రికార్డవుతుంది. అక్టోబర్—డిసెంబర్‌ల మధ్య షూటింగ్ పూర్తవుతుంది. సంక్రాంతి కానుకగా భోగిరోజునే విడుదల చేస్తాం," అన్నారు డైరెక్టర్ విజయనిర్మల.

దాసరి నారాయణరావు చిత్రాలు

పూర్ణా పిక్చర్స్ జి. కామరాజు సమర్పణలో పారగోపాల్ నిర్మించే ఉమా ఫిలిమ్స్ కంబైన్స్ "సంగీత" చిత్రంలో బేబీ సుమతి, నారాయణ మూర్తి, చాట్ల శ్రీరాములు ముఖ్య పాత్రధారులు. ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం సంగీత దర్శకుడు. కె. ఎస్. మణి ఛాయ, భాస్కరరాజు శిల్పం, రాజగోపాల్ కూర్పు, కె. ఎల్. ఎన్. శాస్త్రి ప్రొడక్షన్ నిర్వహిస్తారు.

ఎ. ఎన్. ఆర్., జయసుధ, జయప్రద, మోహన్‌బాబు, అల్లురామలింగయ్య, ఎస్. వరలక్ష్మి, సుకుమారి, చాట్ల శ్రీరాములు నటించే లక్ష్మి ఫిలిమ్స్ కంబైన్స్ "శ్రీవారి ముచ్చట్లు" చిత్రానికి ఆగస్టు 10 నుంచి 20 వరకు కాశ్మీర్‌లో షూటింగ్ జరుగుతుంది. దాసరి రాసిన నాలుగు పాటలను అక్కడ చిత్రీకరిస్తారు. "సెప్టెంబర్ 10 నుంచి 20 వరకు, అక్టోబర్ 7 నుంచి 15 వరకు అన్నపూర్ణా స్టూడియోలో షూటింగ్ జరుగుతుంది," అన్నారు ఈ చిత్రాన్ని సమర్పించే నంగునూరు శ్రీనివాసరావు. చక్రవర్తి, సెల్వరాజ్, కృష్ణ, భాస్కరరాజు, మోహన్‌జీ—జగన్ వగైరా సాంకేతికవర్గంతో ఎస్. ఆర్. అనూరాధాదేవి నిర్మాత.

పై రెండు చిత్రాలకూ కథ, మాటలు, చిత్రానువాదం, దర్శకత్వం దాసరి నారాయణరావు.

సీతాదేవి

ఈరంకి శర్మ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో టి. రామన్ నిర్మించే చిత్రానికి ఆగస్టు 1,2 తేదీల్లో మూడు పాటలు రికార్డయ్యాయి. చిరంజీవి, సుజాత, పి. ఎల్. నారాయణ, సత్యేంద్రకుమార్, హరిబాబు, రాళ్ళపల్లి, వంకాయల, భక్తవత్సలం, జానకి, పల్లవి, జయశ్రీ పాత్రధారులు. దిలహరి కథకు ఎన్. ఆర్. నంది మాటలు రాశారు. ఆత్రేయ గీతాలకు విశ్వనాథం బాణీలు కూర్చారు. రఘునాథరెడ్డి ఛాయ, రాంకుమార్ శిల్పం, సత్యం ప్రొడక్షన్, కృష్ణమోహన్ సహకార దర్శకత్వం, శివారెడ్డి సహాయ దర్శకత్వం నిర్వహిస్తున్నారు. "ఆగస్టు 11 నుంచి 22 వరకు తొలి షెడ్యూల్, సెప్టెంబర్ 10 నుంచి 20 వరకు మరి షెడ్యూల్ ఉంటుంది. మూడవ షెడ్యూల్‌తో షూటింగ్ ఫినిష్ అవుతుంది" అన్నారు డైరెక్టర్. భూమిచిత్ర పతాకంలో సుజాతా ఫిలిమ్స్ (ప్రై) లిమిటెడ్ సమర్పించే చిత్రమిది. జనవరి 14న విడుదలవుతుంది.

—జి.వి.జి.

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]



'పసిడిమొగ్గలు'లో
మధుమాలిని

మూడు ముళ్ళ బంధంలో మూడో పెళ్ళి ముహూర్తం

రామదాసు (సాక్షి రంగారావు) వీధిలో ఎదురు చూస్తున్నాడు. శాస్త్రులు (మోదుకూరి సత్యం), ముసలి పెళ్ళికొడుకు సుబ్రహ్మణ్యం (నేరెళ్ళ లక్ష్మణరావు) రావడం కనిపించగానే రామదాసు ముఖం విప్పారింది. వెంటనే పాలిపోయింది. "దయ చేయండి–దయ చేయండి. అవునూ యమగండంలో వచ్చారే?" అన్నాడు.

"ఫరవాలేదు. జపం చేసి సర్దుబాటు చేసుకుందాం. తాంబూలం నగా నట్రా అన్నీ తెచ్చాం. ఇక అమ్మాయిని పిలిపిస్తే, ప్రధానం పెడ్తాం," అన్నాడు శాస్త్రి.

రామదాసు "లక్ష్మీ, వియ్యాలవారికి వేడి వేడిగా కాఫీ గట్రా పంపించవోయ్!" అని కేకేశాడు. భార్య లక్ష్మమ్మ (అత్తిలి లక్ష్మి) వంటింట్లోంచే "కాఫీ గట్రా లేదు. అసలివాళ పొయ్యే రాజెయ్యలేదు," అంది. "కట్టెలు తడిసుంటాయ్," అని వియ్యాలవారికి సర్ది చెప్తూ, పక్కనున్న సుపుత్రుడు అంజి (మాస్టర్ రవి) వంక తిరిగి, "అంజిగా, నువ్వయినా హోటల్‌కెళ్ళి కాఫీ పట్రారా!" అన్నాడు రామదాసు. "అంతా పైవాడే చూసుకుంటాడు. నేను లేను," అంటూ చల్లగా జారుకున్నాడు అంజి. ఇరకాటంలో పడ్డ రామదాసు "అంతా స్ట్రయిక్ చేశారు, సుబ్రహ్మణ్యంగారూ! ఏమనుకోకండి," అంటూ దిగాలుగా చూశాడు.

"ఏమీ ఫరవాలేదు. అన్నీ చూసుకోవడానికి నేనొకడ్ని ఉన్నా కదుటండీ?" అభయమిచ్చాడు శాస్త్రి.

"అమ్మాయి బదులు నా చేతికివ్వండి. నేను పుచ్చుకుంటాను," అంటూ చేతులు చాపాడు రామదాసు.

ఇంతలో పద్మ (విజయకళ) వస్తూ, "నాన్నా, ఏమిటి మీరు చేస్తున్నది?" అంది.

"పెళ్ళమ్మా! నీకు పెళ్ళి ..." అన్నాడు రామదాసు.

"అక్కర్లేదు. నాకక్కర్లేదు. మీకంత భారంగా ఉంటే చెప్పండి – ఏ నూతిలోనో, గోతిలోనో దూకుతాను. అంతేకాని, కాటికి కాళ్ళు చాచుకున్న ముసలాడికిచ్చి నన్ను కట్టబెట్టాలని చూస్తారా? నిలువునా నా గొంతు కోస్తారా? మీరూ ఒక కన్నతండ్రేనా? కొంచెం కూడా మానవత్వం లేకుండా మీరు ప్రవర్తించినప్పుడు నేనీ ఇంట్లో ఒక్క క్షణం కూడా ఉండను," అంటూ పద్మ విసురుగా పోబోయింది. ఆమె చేతులు పట్టుకొని, "పెళ్ళయ్యేంత వరకు నిన్ను గదిలో వేస్తేగాని, బుద్ధిరాదు," అంటూ రామదాసు లాక్కెళ్ళబోతూండగా "ఏమైనా, రామదాసుగారూ! తొందరపడితేగాని లాభంలేదు," అన్నాడు ముసలి పెళ్ళికొడుకు సుబ్రహ్మణ్యం.

"అవునవును. ఈ రాత్రి ఎనిమిది గంటలకే ముహూర్తం పెట్టేదాం," అన్నాడు రామదాసు, కూతుర్ని గదిలో తోసి, తలుపు మూసి గొళ్ళెం పెడుతూ.

వేళ్ళు లెక్కెడుతూ, "ఈ రాత్రి ఎనిమిది గంటలకు ముహూర్తం లేదే!" అన్నారు శాస్త్రి.

"మూడో పెళ్ళికి అసలు ముహూర్తం చూడ్డం ఎందుకండీ?" అన్నాడు రామదాసు.


"శుభస్య శీఘ్రం. మరి కానివ్వండి – కానివ్వండి," అంటూ చతికిలబడ్డాడు శాస్త్రి.


"సెప్టెంబర్‌లో విడుదల చేస్తున్నాం," అన్నారు గోమాతా ఆర్ట్ క్రియేషన్స్ "మూడు ముళ్ళ బంధం" చిత్ర నిర్మాతలు పొన్నతోట రఘురాం, రంగన అశ్వత్థనారాయణ. శరత్‌బాబు, మాధవి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, జిత్ మోహన్‌మిత్రా, కల్పనారాయ్, జయవాణి, లక్ష్మీకాంతమ్మ తక్కిన పాత్రధారులు. అప్పలాచార్య సంభాషణలకర్త. పి. నారాయణరెడ్డి గీతాలకు సత్యం బాణీలు కూర్చారు. ఐ. దశరథరామ్ ఛాయాగ్రాహకుడు. చంద్రమోహన్ సంకలనకర్త. నాయుని చంద్రమోహనరావు, టి. వి. నాగసుబ్రహ్మణ్యం సహకార దర్శకులు. ముత్యాల సుబ్బయ్య కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తయారైన చిత్రమిది.

శోభన్‌తో బాబూ ఆర్ట్స్ చిత్రం


నటి రేఖ తొలి క్లాప్, శ్రీ బి. నాగిరెడ్డి కెమెరా స్విచ్ ఆన్‌తో ఆగస్ట్ 1న ప్రారంభమైన చిత్రంలో శోభన్‌బాబు, జయసుధ, శ్రీదేవి, రమాప్రభ, సత్యనారాయణ, కాంతారావు, మిక్కిలినేని ప్రభృత నటవర్గం. గొల్లపూడి, చక్రవర్తి, కన్నప్ప, జి. వి. సుబ్బారావు, కృష్ణస్వామి, బాలు, సత్యనారాయణ, పుల్లారావు వగైరా సాంకేతికవర్గంతో తాతినేని రామారావు దర్శకత్వంలో జి. బాబు నిర్మాత.


'బంగారు బావ'లో
కృష్ణ, శ్రీదేవి





వడ్డే కిషోర్ సమర్పించు
విజయమాధవి పిక్చర్స్
బెబ్బులి
స్కోప్ & కలర్
నిర్మాత:
వడ్డే శోభనాద్రి
నిర్వహణ:
వడ్డే రమేష్
దర్శకత్వం:
వి. మధుసూదనరావు
అన్నపూర్ణ



ఒక్క విమల్ మాత్రమే ప్రతి ఏడాది మీకు
అసామాన్య సూటింగ్స్‌ను సమర్పిస్తుంది.
అదే వరవడిలో ఈ ఏడుకూడా ఎన్నో కొత్త రకాలు.
అద్వితీయ



Mudra /BTI/95 TEL



'ఆశాజ్యోతి'లో మురళీమోహన్



★ 'అల్లరిబావ'లో కృష్ణ




★ 'జగమొండి'లో సత్యనారాయణ

తల్లిదండ్రులూ జాగర్త!

"సెప్టెంబర్ నెలాఖరులోగాని, అక్టోబర్ మదటి వారంలోగాని రిలీజ్ చేయాలను కుంటున్నాం," అన్నారు ప్రగతీ మూవీస్ అధినేత ఏ. పి. ఎల్. ప్రభాకరరావు. ఈశ్వరరావు, ప్రసాద్‌బాబు, హరిబాబు, లక్ష్మీకాంత్, శంకర్ నారాయణ, బాలసుబ్రహ్మణ్యం, ప్రవీణ, సత్యచిత్ర, విజయగౌరి, వరలక్ష్మి నటించారు.

'మదనమంజరిలో' కల్పనారాయ్, జయమాలిని

సి. నారాయణరెడ్డి, నరాల రామారెడ్డి గీతాలకు గరిమెళ్ళ గోపాలరావు బాణీలు కూర్చారు. వి. అంకిరెడ్డి కూర్పు, పి. వి. ఎస్. మూర్తి ఛాయతో మోహన్‌దాస్ కథ, మాటలు, దర్శకత్వం నిర్వహించారు.



సులభంగా జీర్ణమయే బియ్యపు సీరియల్ మీ పాప ఆహారానికి తెస్తుంది కొత్తదనం



మీ పాపకి 4 నెలలు వస్తే, అతని ఆహారంలో ఘన పదార్థాలు ప్రవేశ పెట్టండి. అతనికి మొట్టమొదటగా ఉపయోగించతగిన ఘన పదార్థం నెస్టమ్ బేబీ సీరియల్. రైస్.

జీర్ణం చేసుకోవడం సులభం బియ్యం నుంచి తయారయిన సీరియల్ జీర్ణం చేసుకోడానికి సులభమయినది.

పలురకాలు
పాలతో నెస్టమ్‌ని యివ్వడం ప్రారంభించండి. పాప పెరుగుతూ వుంటే, ఆహారంలో నెస్టమ్‌ని ఉడకబెట్టిన పండ్లు, వండిన మరియు మెత్తగా చేసిన కాయగూరలు, పప్పులతో పలురకాలుగా ప్రవేశ పెట్టండి.


నెస్టమ్®

బేబీ సీరియల్ రైస్

తయారుచేయడం సులభం!



ముందుగ మరిగిన వెచ్చని పాలు పోయండి.



నెస్టమ్ చేర్చండి కలపండి.



తినిపించుటకు తయారు



NESTLÉ

SAA/FSL/N/1554/TEL




'అమ్మాయి మొగుడు–మామకి యముడు'లో కృష్ణ, రాజ్యలక్ష్మి

★ ''ప్రేమతరంగాలు' తరువాత ఎస్. పి. చిట్టిబాబు దర్శకత్వంలో ఎం. వి. హెచ్. రాయపరాజు నిర్మించే ప్రభు చిత్రహారి ద్వితీయ చిత్రం ద్వారా తెలుగు వీక్షకులకు పరిచయమయ్యే రాధిక స్వర్గీయ ఎం. ఆర్. రాధా కూతురు. చాలా కాలంపాటు సింహళంలో ఉంది. అక్కడ ఈమే, సుజాత ఒకే స్కూల్లో చదువుకున్నారు. ఇప్పుడు మద్రాసులో వీరిద్దరూ కలుసుకున్నప్పుడల్లా సింహళ భాషలోనే మాట్లాడుకుంటారు. "నా ఆప్తమిత్రురాలెవరో తెలుసాండీ ? సరిత !'' అంది రాధిక. ''తప్పు తాళంగల్ – చిత్రంలో సరిత నటనకు ముగ్ధురాలినైపోయాను. వెంటనే ఆమెకు ఫోన్ చేసి 'నువ్వు సూపర్ ఆర్టిస్ట్,' అని మెచ్చుకున్నాను. 'నిరమ్ మారాద పూక్కళ్' చిత్రంలోని నా నటన తనకెంతగానో నచ్చిందట. ఇటీవల సరితకు నేనొక అందమైన అద్దాన్ని కానుకగా ఇచ్చాను. ఆ విషయాన్ని ఏదో మాటల సందర్భంలో నేనొక నడివయస్కురాలికి చెప్పాను. 'అయ్యో! ఎంత పని చేశావమ్మాయ్! స్నేహితురాలికి ఉచితంగా అద్దం ఇస్తే, మీ ఇద్దరికీ తగాదా వస్తుంది,' అందామె. నా గుండె తారెత్తిపోయింది. వెంటనే కారు తీసుకొని సరిత ఇంటికి వెళ్లాను. అప్పుడామె భోంచేస్తోంది. నన్నూ భోంచేయమంది. 'అర్జంట్‌గా వెళ్లిపోవాలి. ఒక్క రూపాయి ఇవ్వు,' అన్నాను. ఆమె తెల్లబోయింది. ఎందుకు, ఏమిటని అడక్కుండానే పర్సులోంచి ఒక రూపాయినోట్లు పది తీసింది. అందులోంచి ఒక్క నోటే తీసుకొని, 'టా–టా' చెప్పి, అక్కడ్నుంచి చల్లగా జారుకున్నాను,'' అంది రాధిక.


★ తమిళ నటుడు బాలాజీ ''సుజాతా'' పేరున తమిళంలో ఓ చిత్రం నిర్మిస్తున్నాడు. అందులో ఒక సన్నివేశంలో సరిత బోడితలతో కనిపిస్తుంది. ''అలా ప్లాస్టిక్ మేకప్ చెయ్యడానికి నాలుగు గంటలు పడితే, ఆ తర్వాత ఆ మేకప్‌ను తీసెయ్యడానికి గంటన్నర టైమ్ పట్టింది. ఆ రోజంతా విపరీతమైన తలపోటు,'' అంది సరిత. ఈమె గుడ్డిపిల్లగా నటిస్తోంది ''ఇంగెయుం ఒరు కణ్ణగి'' అనే బాలచందర్ చిత్రంలో. ఈమె చెల్లెలు సావిత్రి కూడా సినిమా రంగంలో ప్రవేశించింది. ''తిల్లు ముల్లు'' అనే చిత్రంలో రజనీకాంత్ సోదరిగా నటిస్తోంది. ఇద్దరి పోలికలూ దాదాపు ఒకేలా ఉంటాయి. ఒక్కోసారి ''సరితగారు మీరేనా ?'' అంటూ చెల్లెల్ని కొందరు పొరబాటున అడగడమూ కద్దు.

★ ''సావిత్రి'' అనే మలయాళ చిత్రాన్ని దీప తల్లి నిర్మిస్తోంది. ''ఆ చిత్రం తర్వాత మా అమ్మాయికి పెళ్ళి చేయాలని ఉంది,'' అందామె.


దిట్టమైన జత
అన్ని కాలాలకు పాదరక్ష
TROT®
ట్రాట్-ప్లాట్‌ఫామ్
మగవారివి 7 – 10 రూ. 16.50
ఆడవారివి 2 – 6 రూ. 15.25
పిల్లలవి 9 – 1 రూ 10.75
స్థానిక పన్నులు అదనము
TROT®
ట్రాట్-కుషన్
జయింట్స్ 11 & 12 రూ. 14.50
మగవారివి 7 – 10 రూ. 12.99
ఆడవారివి 2 – 6 రూ. 11.99
పిల్లలవి 9 – 1 రూ. 9.95
పసిపాపలవి 6 – 8 రూ. 8.30
స్థానిక పన్నులు అదనము
అదనపు
మెత్తదనము
మరియు
సౌకర్యము
Grant. DRP. 10Tel
గతిశీలురైన "డైనమిక్" వారివద్ద ఎన్నెన్నో క్రొత్త క్రొత్తవి ఉన్నాయి మీకు
ట్రాట్ ట్రేడ్‌మార్క్ స్వంత
ట్రాట్ షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
19/4ఎ, మున్షీగంజ్ రోడ్, దర్‌పూర్, కలకత్తా-700 023
తయారీ లైసెన్సు పొందినవారు:
డైనమిక్ రబ్బర్ అండ్ ప్లాస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్
వైట్‌ఫీల్డ్ రోడ్, మహాదేవపుర పోస్ట్, బెంగళూరు-560 048



అవునా తన్నామన్నా! అందరికి దండాలన్నా!
సూపర్ హీరో సూపర్ కలెక్షన్లు!
ఎమ్. బాలయ్య సమర్పించు అమృతా ఫిలింస్ వారి...
చుట్టాలున్నారు జాగ్రత్త!
కలర్
గయ్యాళి అత్తగారికి రౌడీ అల్లుడు
ఎలా బుద్ధి చెప్పాడు...? చూడండి...!
కుటుంబ వినోద భరిత చిత్రం...!
దర్శకత్వం: బి.వి.ప్రసాద్
నిర్మాతలు: అలపర్తి సూర్యనారాయణ, మన్నవ వెంకట్రావు
శ్రీ ఫిలింస్
GEETHA



మాదాల రంగారావు
సారథ్యంలో
నవతరం పిక్చర్స్
యువతరం కదిలింది
దర్శకత్వం: ధవళ సత్యం
స్కోప్ 35MM కలర్
తారకరామ




విజయబాపినీడు
కె.జి.పి. ప్రొడక్షన్స్
గూటిలోని రామచిలుక
సమర్పణ
ఎస్. పి. శివలింగేశ్వరరావు
దర్శకత్వం
జి.రామమోహనరావు
లక్ష్మీచిత్ర.... శ్రీ లక్ష్మీచిత్ర
SREE PUBS



'రోజులుమారాలి'లో
ప్రభ, చంద్రమోహన్





[పైన] 'పండంటి జీవితం'లో శోభన్‌బాబు, జయమాల
[దిగువ] 'మొగుడు కావాలి'లో యస్. వరలక్ష్మి, చిరంజీవి, గాయత్రి

సింహస్వప్నం చివరి షెడ్యూల్

పి. డి. ప్రసాద్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పి. నారాయణన్ సమర్పించే కార్తికేయా పిక్చర్స్ "సింహస్వప్నం" ఆఖరి షెడ్యూల్ ఆగస్టులో మదనపల్లి పరిసర ప్రాంతాలలో జరుగుతుందని నిర్మాత పి. ఎస్. ప్రసరకుమార్ చెప్పారు. నరసింహరాజు, రాజ్‌బాబు, కె. విజయ, కార్తీక, రాజేశ్వరి, రమణమూర్తి, ఆనందమోహన్, కొత్త విలన్ భాషా పాల్గొంటున్నారు. విజయరత్నం రచన, ఉదయరాజ్ ఛాయ, దేవదాస్ కోటీ సంగీతం, వాలి శిల్పం, నరసింహారావు కూర్పు, బాబు సహకార దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

బంగారు బావ

మద్రాసుకు 30 కిలోమీటర్ల దూరంలో పడవ అనే గ్రామముంది. అక్కడ ఉన్నవారంతా తెలుగువారవడం విశేషం. వ్యవసాయం, తోటల పెంపకం అక్కడివారి వృత్తి. మన తెలుగు వాతావరణాన్ని గుర్తుకు తెచ్చే ఆ గ్రామంలో శంభు ఆర్ట్స్ పిక్చర్స్ "బంగారు బావ" చిత్రం షూటింగ్ ప్రారంభమైంది హీరో కృష్ణతో. శ్రీదేవి, శ్రీధర్, సత్యనారాయణ, రావుగోపాలరావు, నాగభూషణం, రాచపూటి, ఎస్. వరలక్ష్మి, కాకినాడ శ్యామల, సి. హెచ్. కృష్ణమూర్తి, భీమరాజు ప్రభృత నటవర్గం. అన్నంతొట్లవారి పాలెం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన ఒంగోలు ఎద్దుల జత ఒక పాటలో, కొన్ని ముఖ్యమైన సన్నివేశాల్లో పాల్గొంటున్నట్లు తెలియజేశారు నిర్మాత యార్లగడ్డ శంభుప్రసాద్. కలువకొలను సదానంద కథకు కాశీ విశ్వనాథ్ మాటలు రాశారు. సత్యం స్వరకల్పనలో కొసరాజు, వేటూరి గీతాలు రాశారు. పుష్పాల గోపీకృష్ణ, కొండపనేని రామలింగేశ్వరరావు, వీరప్ప, హరిప్రసాదరావు, కుర్రా రంగారావు, స్వామి, అంజనేయులు ప్రభృత సాంకేతిక సహకారంతో కట్టా సుబ్బారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు. రెండో షెడ్యూల్ ఆగస్టు 22 నుండి సెప్టెంబర్ 1 వరకు జరుగుతుంది. ★



రోజంతా తన ప్రతాపాన్ని చూపిన సూర్యుడు మెల్ల మెల్లగా అస్తమిస్తున్నాడు. హుసేన్ సాగర్ పైనుంచి వచ్చే చల్లనిగాలి ట్యాంక్‌బండ్ మీద కూర్చున్న వారి మనసులకు చల్లదనాన్ని, హాయిని ఇస్తోంది.

ఒకచోట బల్లమీద కూర్చుని అస్తమిస్తున్న సూర్యుణ్ణి చూస్తూ తన భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నాడు రాజా. ఆ మహానగరానికి ఒక కంపెనీలో ఇంటర్వ్యూ కోసమని వచ్చాడతను. ఫలితం తనూహించినదే! ఆ పోస్టు గట్టిగా రికమెండ్ చేయబడిన అభ్యర్థికి దక్కింది. ఈ ఇంటర్వ్యూతో వరుసగా ముప్పైఐదు ఇంటర్వ్యూలకు హాజరయ్యాడు. ప్రతి దాంట్లో సంతృప్తికరంగా సమాధానాలు చెప్పాడు. కాని ఏ ఒక్కదానికి అతను సెలెక్టు కాలేదు. ఎంతో కష్టపడి తెచ్చుకున్న ఎం. ఏ. సర్టిఫికెటు అతనికి కనీసం ప్యూను ఉద్యోగమైనా తెచ్చి పెట్టలేకపోయింది. కేవలం సర్టిఫికెటే కాకుండా దానితోబాటు ఉత్తరమో, దక్షిణమో ఉండాలని తెలుసుకున్నాడు. తమకున్న ఆస్తి తన చదువుకే సరిపోయింది. ఇక తను లంచం ఎక్కడ నుంచి తెస్తాడు? రికమెండేషన్ చేయించడానికి అతనికి పెద్ద మనుషులెవరూ పరిచయం లేరు. ఊరు వెళ్ళి తల్లికి తన ముఖం చూపించాలంటే బాధగా ఉందతనికి. ఎం. ఏ. పాసు కాగానే ఈ ప్రపంచాన్నే జయించినంత సంతోషపడ్డాడు. మొదటి ఇంటర్వ్యూ ఉత్సాహంగా చేసి ఆ ఉద్యోగం తనకే వస్తుందనుకున్నాడు. కాని జరిగిందేమిటి! గంపెడు ఆశతో ప్రతి ఇంటర్వ్యూకు హాజరుకావడం నిరాశతో ఇల్లు చేరడం జరుగుతోంది. తన జీవితమంతా ఇలా ఇంటర్వ్యూలకు హాజరవడంతోటే గడచిపోతుందా? ఇక తనకు ఏ ఉద్యోగం రాదా? తన తల్లి, చెల్లి, తమ్ముడు పస్తులతో గడపవలసిందేనా? ఏంచెయ్యాలి? ఏం చేసి తను ఉద్యోగం సంపాదించాలి? అతని ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ, "పాపా! ఆగు!" అన్న పిలుపు వినిపించడంతో అటుకేసి చూసాడు. ఐదేళ్ళ పాప పేవ్‌మెంట్ దాటి రోడ్‌వైపు వెళుతోంది. ఎదురుగా వస్తున్న మిలటరీ ట్రక్కును ఆ పాప చూడలేదు. రాజు లేచి ఒక్క అంగలో అక్కడికి చేరుకుని ఆ పాపను ఇవతలకి లాగేసాడు. ఆ పాప తల్లిదండ్రులు కాబోలు పరిగెత్తుకుంటూ వచ్చారు. పాప తల్లి పాపను దగ్గరకు తీసుకుంది. అతను రాజాతో — "సమయానికి దేవుడిలా వచ్చి మా పాపను కాపాడారు. మీ ఋణం ..." అంటూ ఆగి, "మీరు ... మీరు ... నువ్వు రాజావి కదూ?" అన్నాడు. రాజా అతణ్ణి గుర్తుపట్టాడు.

"నువ్వా రవీ? బాగున్నావా?" అని పలకరించాడు.

"ఈ మర్యాదలెప్పట్నించిరా నాయినా? కొత్తగా నేర్చుకున్నావా?" అంటూ అతని భుజంపైన చరిచి, భార్యవైపు తిరిగి — "దేవీ! వీడు నా చిన్నప్పటి స్నేహితుడు. పేరు రాజా. ఒరే రాజు! ఈమె నా మిసెస్ శ్రీదేవి. మా పెళ్ళి అనుకోకుండా జరగటం వల్ల, నీ అడ్రసు నాకు తెలియకపోవటం వల్ల నీకు తెలియపరచలేకపోయాను" అంటూ పరస్పర పరిచయం చేసాడు. అతని నమస్కారానికి ప్రతి నమస్కారం చేస్తూ, ఆమె "సమయానికి మీరే కనక రాకపోతే..." అంటుంటే, "ఫరవాలేదమ్మా! ఇందులో నేను చేసింది ఏముంది?" అని వారించాడు.


"ఇప్పుడేం చేస్తున్నావురా?" అడిగాడు రవి.

"ప్రస్తుతానికి మీతో కలిసి ట్యాంక్ బండ్‌మీద నడుస్తున్నాను" అన్నాడు రాజా నవ్వుతూ.

కాని దాంట్లో జీవం లేదు.

"నీ జోక్కి సంతోషించాం గాని ఇప్పుడంటే ఇక్కడ కాదు. ఏదైనా ఉద్యోగం చేస్తున్నావా? లేక చదువుకుంటున్నావా? అని నేను అడుగుతోంది."

తెల్లదనానికి మొదటిది
ప్రకాశానికి మొదటిది



నీలం 501
డిటర్జెంట్ బార్

"హెచ్చు
ఉతికే శక్తి !
హెచ్చు పొదుపు"



"ముద్ద కాదు, ఎక్కువ
రోజులు వస్తుంది.
పుష్కలమైన నురుగు !"

మరొక 501 విజేత

CAST-5-253 TL

టాటావారి తయారీ

"ప్రస్తుతానికి నిరుద్యోగ వర్గంలో ఉన్నాను."

"వాట్! ఆడేవిట్రా నీలాంటి మెరిట్ స్టూడెంట్‌కి ..."

"ఆఁ అవన్నీ పాతరోజుల్లోనే" అంటూ కట్ చేశాడు రాజా.

ఇంతలో పాప "ఇంటికి వెళదాం" అంటూ పేచీ పెట్టడంతో — "బేబీ పేచీ పెడుతోంది. పద ఇంటికెళ్ళి తీరికగా మిగతా విషయాలు మాట్లాడుకుందాం" అన్నాడు రవి.

"మరెప్పుడైనా వస్తాలేరా" అంటూ తప్పించుకోబోయిన రాజును — "నీకు ఏమైనా ప్రోగాంలు ఉంటే తర్వాత చూసుకోవచ్చులేరా. ఇన్నాళ్ళకి కనిపించి అప్పుడే వెళ్ళిపోతానంటావె?" అంటూ వాళ్ళింటికి తీసుకెళ్ళాడు. వాళ్ళ బలవంతంమీద అక్కడే భోంచేసాడు. భోజనాలయ్యాక రవి భార్యతో "మేమలా వెళ్ళొస్తాం" అని చెప్పి రాజుతో కలిసి బయలుదేరాడు. ఇద్దరూ దగ్గరలో ఉన్న ఒక పార్కులో కూర్చున్నాక—

"ఇప్పుడు చెప్పరా వాన్నా నీ సంగతి" అన్నాడు రవి.

ఏమైనా ముఖ్య విషయాలు మాట్లాడుకోవడానికి పొలాలగట్లకి, పార్కులకి వెళ్ళటం ఇద్దరికీ అలవాటే. ఇద్దరిమధ్య దాపరికాలు ఉండేవికావు.

"చెప్పటానికేముంది? మామూలే! ప్రతి నిరుద్యోగి కథలాంటిదే నాదికూడా..." వప్పరించేసాడు రాజు.

"అసలేమైందిరా?"

"నీకు జ్ఞాపకం ఉందిగా మన టెంత్ రిజల్ట్స్ వచ్చిన రోజు. ఆ రోజు అమ్మతో "అమ్మా! నేను ఇంటర్‌లో చేరుతాను" అన్నాను. అమ్మ అభ్యంతరం చెప్పలేదు. కాలేజీలో చేరాను. ఇంటర్ పూర్తయ్యింది. డిగ్రీలో చేరిన తర్వాతగానీ తెలియలేదు, కాలేజీ చదువు ఖర్చుతో కూడుకున్నదని. నేను డిగ్రీ పూర్తిచేసేలోపలే మా రెండెకరాల పొలాన్ని అమ్మకానికి పెట్టాల్సివచ్చింది కష్టపడి డిగ్రీ కూడా ఫస్టుక్లాసులో పాసయ్యాను. ఈసారి ఎం.ఏలో చేరుతానంటే అమ్మ వారించింది. "ఇప్పటివరకూ చదివినది చాలు బాబూ! మనకున్న ఒక్క జీవనాధారమైన పొలాన్ని అమ్మేసాం. ఏదైనా ఉద్యోగం చెయ్యి" అంది. అమ్మ చెప్పినట్టుగా చదువు మానేస్తే కనీసం

ఏం చదువులో

ఉన్న స్వంత ఇల్లైనా దక్కేదని ఇప్పుడనిపిస్తోంది. కాని అప్పట్లో నాకు చదువుకోవాలన్న ధ్యాస తప్ప వేరే విషయాల గురించి ఆలోచించేవాడినికాదు. ముఖ్యంగా ఇంటి విషయం గురించి. అందుకే, "ఎం. ఏ. కూడా పూర్తిచేస్తే మంచి ఉద్యోగం వస్తుందమ్మా! ఈ కాలంలో బి. ఏ. కు అంత విలువలేదు." అని అమ్మకు నచ్చజెప్పాను. అమ్మ గాఢంగా నిట్టూర్చి, "సరే, నీ ఇష్టం" అంది. ఫలితం ఇల్లు అమ్మకానికి పెట్టాల్సివచ్చింది. ఎం. ఏ. పూర్తిచేసి ఉత్సాహంగా ఇంటికి వచ్చిన నన్ను ఇంటి పరిస్థితి నిర్వీర్యుణ్ణి చేసింది. ఫలితాలు తెలిశాయి. నేననుకున్నట్లుగానే ఫస్టుక్లాసు వచ్చింది. అప్పటినుంచి ఇప్పటి వరకూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాను. ఏదీ ఫలించలేదు. ఇల్లు అమ్మగా మిగిలిన కొద్ది డబ్బుతోనే అమ్మ సంసారాన్ని నెట్టుకొస్తోంది. ఒక పూట తింటే మరో పూట పస్తు పడుకునే స్థితికి దిగజారింది ఇంటి పరిస్థితి. ప్రతి ఇంటర్వ్యూ చేసి ఆ ఉద్యోగం నాకు రాదని తెలుసుకుని ఇల్లు చేరిన నాకు, నా భవిష్యత్తుమీద కొండంత ఆశ పెట్టుకున్న అమ్మ మొహం కనిపించి ఆమెకు ఏమని చెప్పాలో తోచక, "అన్నయ్యా! ప్రక్కింటివాళ్ళలా రెండు పూటల మనం అన్నం ఎప్పుడు తింటాం" అంటూ అమాయకంగా అడిగే చెల్లికి, తమ్ముడికి ఏ సమాధానం చెప్పలేక దీనికంతటికి కారణం నేనే అని నాలో నేనే కుమిలిపోయేవాడిని. ఆఖరుకు ప్యూను ఉద్యోగానికి కూడా సిద్ధపడితే, "అబ్బే మీరలా నిరాశపడకూడదు. మీకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది" అంటూ ఇంటర్వ్యూ బోర్డువారు పలికే శుష్క ప్రియాలతో విసుగెత్తింది. ఒకరోజు కూలీ పనికి వెళ్ళాను. అక్కడి మేస్త్రి "సదూకున్నోరు, మీరేటి సేత్తారుబాబు ఈ మోటపనులు. మీలాటోళ్ళు ఆఫీసుల్లో పని చేయాలి" అన్నాడు సానుభూతిగా. అతణ్ణి బ్రతిమాలి పనిలో చేరాను. కాని కడుపునిండా తిండి లేకపోవటంవల్ల, ఆ పని కష్టమైనది కావటంవల్ల మధ్యాహ్నం సొమ్మసిల్లి పడిపోయాను. అప్పుడు ఆ మేస్త్రీయే ముఖంమీద నీళ్ళు చిలకరించి,

"నే సెప్పలే బాబూ! మీరు పనికిరారు. మంచిగా ఆఫీసరుద్యోగం సేసుకోండి" అంటూ ఆ రోజు కూలీ ఇచ్చి పంపేశాడు. అప్పుడనిపించింది, చిన్నప్పటినుంచి చదువుకోకుండా ఈ కూలీపనే చేసివుంటే ఇప్పటికి నా తల్లి, చెల్లి, తమ్ముళ్ళ కడుపులు నింపగలిగేవాణ్ణని."

"రాజూ!" అప్పటివరకూ వింటున్న రవి బాధగా వారించాడు. "అంత మాటనకురా! అలా దిగాలుపడిపోతే ఎలా? ఇటువంటి పరిస్థితుల్లోనే ధైర్యంగా ఉండాలి" అంటూ ఓదారుస్తున్న రవి కళ్ళకు వాళ్ళ పదవ తరగతి ఫలితాలు వచ్చిన రోజు జ్ఞాపకం వచ్చింది.

* * *

"ఒరే రవి! మీ రిజల్ట్సు వచ్చాయిట. వెళ్ళి పేపర్ కొనుక్కురా! అలాగే వస్తూ— రాజును కూడా వెంటబెట్టుకురా!" అన్నారు రవి నాన్నగారు. ప్రతి క్లాసులోను ఫస్టున పాసయ్యే రాజా అంటే ఆయనకు అమిత వాత్సల్యం.

రవి బజారుకెళ్ళాడు. ఆ రోజు సామాన్యంగా పేపరు దొరకడం చాలా కష్టం. అందుకని రవి పేపరు బ్లాకులో కొన్నాడు. అక్కడికక్కడే రిజల్ట్సు చూసాడు. తన నెంబరు పాసు డివిజనులో, రాజా నెంబరు ఫస్టుక్లాసులో కనిపించాయి. రాజాకు ఈ విషయం చెబుదామని వాళ్ళింటికి వెళ్ళాడు.

రాజా అప్పుడే బజారుకువెళ్ళబోతున్నాడు. రవిని చూసి "ఏరా రిజల్ట్సు వచ్చాయా?" అని అడిగాడు ఆత్రుతగా.

వారిద్దరూ చిన్నప్పటినుంచి ఒకే బడిలో చదువుకున్నారు. ఇద్దరిదీ ఒకే మాట. ఏ పని చేసినా ఇద్దరూ కలిసే చేసేవారు. రాజాది చురుకైన స్వభావం కావటంచేత ఏ విషయాన్నైనా ఇట్టే గ్రహించేవాడు. రవి ప్రతితరగతిలోను బొటాబొటి మార్కులతో పాసయ్యేవాడు. అతడికి చదువుకన్నా లౌకికజ్ఞానం ఎక్కువగా ఉండేది. రాజాకు పై చదువులు చదవాలని ఎంతో కోరిక. కాని రవి అందుకు విరుద్ధం. ప్రస్తుత పరిస్థితిలో అది సమంజసం కాదని అతని ఉద్దేశ్యం.

రాజా ప్రశ్నకు సమాధానంగా, "కంగ్రాచ్యులేషన్స్! నువ్వు ఫస్టుక్లాసులో పాసయ్యావు" అన్నాడు రవి.



daCunha-GCM-29 Tel

"మరి నీ సంగతి ?"

"మన సంగతి షరా మామూలే! పాస్ డివిజనులో ఉంది నా నెంబర్. పాసయ్యావుగా మరి నీ ఫ్యూచర్ ఏమిట్రా ?" అడిగాడు రవి.

"మనం పరీక్షల ముందు అనుకున్నట్లుగా ఇంటర్‌లో చేరుతాన్రా" ఉత్సాహంగా జవాబిచ్చాడు రాజు.

"మానాన్నగారు నిన్నొకసారి రమ్మని చెప్పార్రా."

"పద వెళదాం."

ఇద్దరూ రవి ఇంటికి వెళ్ళారు. రవి తండ్రితో తమ ఫలితాలు చెప్పాడు. ఆయన రాజును, "వెరీగుడ్! నే ననుకుంటూనే ఉన్నాను నువ్వు ఫస్టొస్తావని. మా వాడే పాసవుతాడనుకోలేదు" అని అభినందించి, "ఏరా! ఇంటర్‌లో చేరుతావా?" ప్రశ్నించాడు రవిని.

"లేదు నాన్నగారు నేను ఇంటర్‌లో చేరను."

ఆతడి మాటలు విన్న వాళ్ళ నాన్నగారు, రాజా ఆశ్చర్యపోయారు.

"ఆదేమిట్రా ఎందుకని?" అని అడిగాడు రాజా.

"మరి ఏం చేస్తావోయ్ ?" గంభీరంగా అడిగారు రాఘవయ్యగారు.

"నేను ఐ. టి. ఐ. లో చేరుతాను నాన్నగారు" అన్నాడు రవి.

రాజాకు అతని ఆలోచన నచ్చలేదు. రవి నిర్ణయాన్ని విన్న రాఘవయ్యగారు కాసేపటి వరకూ ఏమీ మాట్లాడలేదు. రవి వారి ఏకైక సంతానం. అందుకే తగినంత స్వేచ్ఛను ఇచ్చారు. రవి దాన్ని దుర్వినియోగం చేయకుండా క్రమశిక్షణతో పెరిగాడు. అప్పుడప్పుడే తన చుట్టూ ఉన్న పరిస్థితులను ఆకళింపు చేసుకొంటున్న అతనికి గ్రాడ్యుయేషనులు, పోస్టు గ్రాడ్యుయేషనులు చదివి ఉద్యోగాలు దొరకక తిరుగుతున్న కొందరు యువకులను చూసి, [illegible] ఆలోచించి ఈ నిర్ణయం తీసు[illegible] ఏ నిర్ణయమైన తీసుకుంటే [illegible] రాఘవయ్యగారికి [illegible] ఆయనకు [illegible] అందుకే అభ్యంతరం పెట్ట[illegible] [illegible] ఉద్దేశ్యం [illegible] లేదు. [illegible] ఉండను

ఏం చదువులో

హైదరాబాదు వెళ్ళిపోయాడు. వాళ్ళ నాన్నగారికి కూడా అక్కడి నుంచి బదిలీ కావటంతో ఇద్దరి మధ్య ఉత్తరాలు సాగేవి. రవికి ఉత్తరాలు రాయటమంటే కొంచెం బద్ధకం. రాజా నాలుగు ఉత్తరాలు రాస్తే రవి ఒక ఉత్తరానికి సమాధానం రాసేవాడు. రెండేళ్ళు గడిచాక ఇద్దరి మధ్య ఉత్తరాలు ఆగిపోయాయి. అప్పట్నించి మళ్ళా ఈరోజే కలుసుకోవడం. తన ప్రియస్నేహితుణ్ని ఆ స్థితిలో చూసి రవి కరిగిపోయాడు. అప్పటికి రాజా కొంచెం తేరుకున్నాడు. రవి

ది
న
ఆంధ్రపత్రికలో
త్రి
కలో

* నారీ దృక్పథం
* డాక్టరు కబుర్లు
* గ్రంథ సమీక్షలు
* రామాయణం
* శ్రీకృష్ణ భాగవతం

చదవండి!

మాట్లాడకపోవటం చూసి తనే, "నీ సంగతి చెప్పు" అన్నాడు.

"ఐ. టి. ఐ. కోర్సు పూర్తిచేసిన ఒక సంవత్సరానికి ఒక కంపెనీలో అప్రెంటిసుగా చేరి దాంట్లోనే ఉద్యోగం సంపాదించి ఇక్కడే ఉండిపోయాను."

"మీ అమ్మ, నాన్న ఎక్కడున్నారు ?"

"నన్నొక ఇంటివాణ్ణి చేసి తీర్థయాత్రలకు వెళ్ళారు."

"ఒక వేళ నీకు ఉద్యోగం రాకపోతే ఏం చేసేవాడివిరా ?" మనసులో పీకుతున్న అనుమానాన్ని బయటపెట్టాడు రాజా.

"నేను దేనికైనా మంచి చెడు ఆలోచించే నిర్ణయం తీసుకుంటానని నీకు తెలుసు. ఒకవేళ నాకు ఉద్యోగమే దొరకక పోతే బాధపడాల్సిన పనిలేదు. స్వయం ఉపాధి పథకం కింద ఒక వర్క్‌షాపు పెట్టే వాడిని. ఒక సాంకేతికమైన పని నేర్చుకున్నప్పుడు ఉద్యోగం కోసం పాకులాడే అవసరం లేదు. అందుకే నేను ఐ. టి. ఐ. లో చేరాలని నిశ్చయించుకున్నది. ఎందరో పట్టభద్రులు నిరుద్యోగులుగా ఉన్న ఈ తరుణంలో ఒక పట్టభద్రుడయ్యేకన్నా ఒక సాంకేతిక నిపుణుడవటం మంచిదని నా ఉద్దేశ్యం. ఈ విషయాలన్నీ అప్పుడే నా కెందుకు చెప్పలేదు, అని నువ్వడగవచ్చు. నువ్వు మెరిట్ స్టూడెంట్‌వి, నీకు ఎలాగైనా ఉద్యోగం వస్తుంది. అంతేగాకుండా పై చదువులు చదవాలన్న నిన్ను నిరాశ పర్చటం నా కిష్టంలేదు."

"నీ ఉద్దేశ్యం సరియైనదేరా! అప్పుడు నేను నీలాగే చేసివుంటే ఇప్పుడు యిలా బాధపడాల్సివచ్చేది కాదు. పరిస్థితి చెయ్యి దాటిపోయింది." అంటున్న రాజా మాటలకు అడ్డొస్తూ, "చెయ్యిదాటిపోలేదురా! నిన్ననే పేపరులో ఒక అడ్వరటైజ్‌మెంట్ పడింది. దాంట్లో టెక్నీషియన్ ట్రైనింగ్‌కి అభ్యర్థులు కావాలని అడిగారు. వారికి క్వాలిఫికేషన్ ఉన్న అభ్యర్థులేకాక, తెలివిగల వారుకూడా కావాలి, కాబట్టి నీకు తప్పకుండా దొరుకుతుంది. రేపే అప్లయి చెయ్యి. నేనుకూడా ప్రయత్నిస్తాను" అన్నాడు.

పోయిందనుకున్న పెన్నిధి దొరికినట్లయ్యింది రాజాకి, రవి మాటలతో. "నాకు తప్పకుండా దొరుకుతుందా రవి ?" అడిగాడు ఆత్రుతగా. ఉద్యోగం వస్తుందన్నమాట అతనిలో ఆశలను రేపింది.

"తప్పకుండా! నువ్వు అప్లైచేసిచూడు నా మాట నిజమో, అబద్ధమో తెలుస్తుంది" అని చెప్పాడు రవి.

ఆ మర్నాడు రాజా అప్లైచేసాడు. రవి చెప్పినట్లుగానే అతను సెలెక్టయ్యాడు. విషయం విని అభినందిస్తున్న రవిని గాఢంగా కౌగిలించుకుని, "ఇది నువ్వు పెట్టిన భిక్షేరా!" అన్నాడు గాద్గదికంగా రాజా.

"దీంట్లో నా ప్రమేయం ఏమీలేదు. అంతా నీ అదృష్టం" అన్నాడు రవి. ☆


తమ పిల్లల పౌష్టిక ఆహారం
గురించి తల్లులు బాధపడుతుంటారు.
అయితే సుచిత్రకు ఆ చింత లేదు...
"ఎందుకంటే, నేను మాపిల్లలకు రోజూ హార్లిక్స్
ఇస్తాను. హార్లిక్స ఇమ్మని డాక్టరు చెప్పినప్పటినుంచి,
ప్రతి రోజూ హార్లిక్స్ త్రాగటం మా పిల్లలకు
అలవాటు చేసాను. హార్లిక్స్ రోజంతా వారిని
ఆరోగ్యంగా, చలాకీగా ఉంచుతుందని
నాకు తెలుసు.
మీ పిల్లలకు మీరు కూడా
హార్లిక్స్ ఇస్తారు. అవును కదూ?"
"హార్లిక్స్ ప్రధాన పుష్టిదాయక పానీయం.
పుష్టిదాయకమైన ఆహార పదార్థాలతో అద్భుతంగా
దాన్ని రూపొందించారు. హార్లిక్స్ ఏళ్ళ తరబడి
నిరంతరంగా సత్ఫలితాలను చూపిస్తోంది. మా కుటుంబ
సభ్యుల ఆరోగ్యం కాపాడేందుకూ, వారు
ఏరోజుకారోజు చురుగ్గా ఉండేందుకూ నేను హార్లిక్స్‌ను
మీకు సిఫార్సు చేస్తున్నాను."
Horlicks
హార్లిక్స్
మంచి పుష్టికరమైనది
Hx-6082 Tel

వంటలు

కొబ్బరితో కొన్ని రుచులు!

కావలసినవి : పాలకోవా 200 గ్రా, కొబ్బరికాయ 1, చక్కెర 250 గ్రా.

కొబ్బరిని కోరుకోవాలి. కోరుకున్న కొబ్బరిని మెత్తగా రుబ్బి, కొబ్బరి పాలుతీసి పల్చటి గుడ్డలో వడకట్టాలి. వడగొట్టిన పాలని కదపకుండా ఉంచుకోవాలి. కోవా, చక్కెర, వడగొట్టగా వచ్చిన కొబ్బరి ముద్ద మూడూ మెత్తగా చేత్తో కలపాలి. కలిపిన ముద్దను మందపాటి గిన్నెలో వేసి సన్నని సెగ మీద మెత్తగా ఉడకనివ్వాలి. అవతల పెట్టిన కొబ్బరి పాలు పోస్తూ నాలుగు ప్రక్కలా కలపాలి. ఏలకుపొడి, పచ్చ కర్పూరం వేస్తే ఘుమ ఘుమ లాడుతూ వుంటుంది. నెయ్యి రాసిన పళ్లెంలో దీనిని వేసి ముక్కలు కోసుకొని చల్లారిన తర్వాత తినవచ్చు. నాలుగైదు రోజులు నిలువ వుంటుంది.

*   *   *

కావలసినవి : వేరుశనగపప్పు 250 గ్రా, పంచదార 250 గ్రా, నెయ్యి 100 గ్రా, ఏలక్కాయలు 10, కుంకుమ పువ్వు, పచ్చకర్పూరం.


వేరుశనగపప్పుని పావుగంట సేపు నీళ్లలో నానివ్వాలి. నానిన పప్పు పొట్టు శుభ్రంగా తీసి పొట్టు తీసిన పప్పును రోట్లోవేసి మెత్తగా రుబ్బాలి. రుబ్బిన ముద్దను, పంచదారను మందపాటి గిన్నెలో వేసి సన్నని సెగ మీద పెట్టి అడుగు అంటకుండా తిప్పాలి. పంచదార పాకం అవుతూ ముద్ద బాగా ఉడుకుతుంది. (చేతికి అంటకుండా వచ్చేంత వరకు ఉడకనివ్వాలి.) నెయ్యి, ఏలకపొడి, కుంకుమపువ్వు, పచ్చకర్పూరం వేసి కలపాలి. కావల్సిన వాళ్ళు రంగు వేసికోవచ్చును. హల్వా ఉడుకుతున్నంత సేపు అడుగు అంటకుండా తిప్పడం మరిచిపోవద్దు.

*   *   *

కావలసినవి : గోధుమపిండి 250 గ్రా, పంచదార 250 గ్రా, నెయ్యి 100 గ్రా, పాలు అరలీటర్, పచ్చకర్పూరం.

50 గ్రా, నెయ్యిలో గోధుమపిండిని వేయించాలి. పాలని పొయ్యి మీద పెట్టి పొంగువచ్చిన తరువాత పంచదార పొయ్యాలి. పంచదార కరగగానే వేయించిన గోధుమ పిండి ఉండలు కట్టకుండా కలుపుతూ పోయాలి. మిగిలిన నెయ్యి, పచ్చకర్పూరం వేసి దించుకొని చల్లారిన తర్వాత తింటే చాలా బాగుంటుంది.

-పి. వరలక్ష్మి



శ్రీటెక్స్ ఫ్యాబ్రిక్స్
ఇంటింటి అవసరాలకు...
ఇంటిల్లిపాది ఆనందానికి...
శ్రీటెక్స్ దుప్పట్లు
శ్రీటెక్స్ తువ్వాళ్ళు
శ్రీటెక్స్ ఫర్నిషింగ్స్
అందానికి...
ఆకర్షణకి...
మన్నికకు...నమ్మికకు
మేలైన రంగులకు
వాడండి!
SreeTEX SALEM
ఉత్పత్తిదారులు:
ఓ.జి. టెక్స్‌టైల్స్ (ప్రై) లిమిటెడ్.
సేలం-636006

బురఖా

నాచిరాజు కామేశ్వరరావు



మరోసారి ఆమెని చూడాలనిపించింది ఆనంద్‌కి!

అదేదో కళ్ళు చెదిరిపోయే అందం కాదు. అయితే మళ్ళీ మళ్ళీ చూడాలనిపించే ఆకర్షణ ఉంది ఆమెలో.

ముఖ్యంగా ఆ కళ్ళు!

విశాలంగా ముఖమంతా పరచుకుని... మెత్తగా వాలి ... కోనేటిలో చేపల్లా మెరుస్తూ!

ఆమె చామన చాయగా ఉంది. అయినా తీర్చిదిద్దినట్టున్న అంగసౌష్ఠవంతో పొందికగా ఉంది.

ఆమె కిటికీలోంచి కదులుతూన్న ప్రకృతిని, అస్తమిస్తున్న భాస్కరుడి అందాన్ని చూస్తోంది.

సాయం సంధ్య నారింజ రంగుని ఆమె లేత బుగ్గలకి పులుముతోంది.

ఆమె పక్కన బురఖా వేసుకుని ఒక స్త్రీ కూర్చుని ఉంది. ముస్లిం స్త్రీ పక్కనే కాపలా కాస్తున్నట్టు ధీరగా, దుబ్బుగా, కోరమీసంతో ఉన్న మనిషిని చూస్తే, ఆమె భర్త అని అనిపిస్తుంది ఎవరికైనా!

రైలు పచ్చని పొలాలు, చెట్లు దాటుకుంటూ తన గమ్యం వైపు ఉరకలు వేస్తోంది.

ఆనంద్ పక్కనే కూర్చుని ఉన్న షష్ఠిపూర్తి జంట కూర్చునే హాయిగా కునుకు తీస్తోంది.

ముస్లిం స్త్రీ పక్కన పడుకోబెట్టి ఉన్న ఆరు నెలల పసిబిడ్డ ఏకధాటిగా రాగం అందుకుంది.

ఆమె పిల్లని ఎత్తుకుని ఊరుకోబెట్టే పాట్లు పడుతోంది.

"ఇంత చదువుకున్నా ఈ ముస్లిం స్త్రీలు వాళ్ళ సంప్రదాయమైన బురఖాని వదిలి పెట్టలేకపోవడం నిజంగా గొప్ప కదండీ! మన వాళ్ళు నాలుగు ముక్కలు చదువుకుంటే చాలు. సంప్రదాయాలని అవహేళన చేయటం విధి అనుకుంటారు" పిల్లవాడి ఏడుపుకి లేచిన ముసలాయన ఆనంద్‌తో మాట కలిపాడు.

ఆనంద్‌కి ఏం అనాలో తోచలేదు. నవ్వి ఊరుకున్నాడు.

ఆనంద్ నుంచి జవాబు రాకపోయేసరికి క్షణాల్లో సుషుప్తిలోకి జారుకున్నాడు ముసలాయన.

"హూ, గొప్ప సంప్రదాయమే! మగవాడు తన స్వార్థం కోసం శతాబ్దాల క్రితం ప్రవేశ పెట్టిన బురఖాని చదువుకున్న స్త్రీ కూడా అమలు పరచడం అవివేకం!" హఠాత్తుగా ఆవేశంతో అన్నది ఆమె.

ఆనంద్ ఉలిక్కి పడ్డాడు.

ఆమె ఎవరితో అంటున్నది?

"ఏమంటున్నారండీ?"

"ఆడదానిని అణగ దొక్కడానికి బురఖాని కనిపెట్టారంటున్నాను."

సందేహంలేదు, ఆమె తనతోనే మాట్లాడుతోంది.

ముసలాయన అభిప్రాయానికి వంత పాడుతూన్నట్టుగా నవ్వి, ఇప్పుడు ఈవిడ అన్నదానికి కూడా "ఔను" అంటే ఆమె తననో వెన్నెముక లేని ప్రాణిగా అపార్థం చేసుకోవచ్చు. అదీగాక ఆమె 'తన' జాతి మీదనే అపవాదు వేసింది. ఆ జాతి మనిషిగా ఆమెకు జవాబు చెప్పాల్సిన విధి తన మీద ఉంది.

"అలా అని ఎందుకనుకుంటారు? ఆడదానికి మరింత రక్షణ కల్పించడానికే బురఖా ఆచారం వచ్చిందని ఎందుకనుకోరు? బురఖాలో ఉన్న మనిషి అందచందాలు ఎదుటివాడికి కనిపించవు. కనక ఆమె వెంటపడి గోల చేసే అవకాశం మగవాళ్ళకి ఉండదు కదా!"

"నాన్సెన్స్! బురఖాలో ఉన్నది ఆడదని తెలుస్తూనే ఉంటుంది కదా! అయినా అందమైన అమ్మాయనే గోల చేస్తారా

బ్యాంకింగ్ సర్వీస్
రిక్రూట్‌మెంట్ బోర్డు

"BANK COMPETION EXAMS"
for Clerical Cadre
By Dr .S. Lakshmi Narayana
M A., Ph.D.

Intelligence& Psychological Tests,
Arithmetic, Essays & Letter-Writing


వెల : 12-00 రూ॥లు

డి. బోస్ & బ్రదర్స్,
3—3—858 కాచిగూడ,
హైదరాబాదు 500 027.

దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం!



దురభ్యాసములకులోనై దాంపత్యసౌఖ్యంపొంద లేనివారు, హెర్నియా, దీర్ఘవ్యాధులకు పోస్టు ద్వారావరిబీజము(బుడ్డ). మూత్రవ్యాధులు, ఇస్నోఫీలియా, దమ్ము, ఉబ్బసమునకు ఆపరేషనులేకుండ రండి.
డా॥ దేవర,
5/1, బ్రాడిపేట, గుంటూరు-2
బ్రాంచీలు: 26, నార్త్‌బోగ్‌రోడ్, మద్రాసు-17
మార్కెట్‌గుడివద్ద, తెనాలి. ఫోన్: 551



జౌవిన్ లోషన్
గజ్జి, తామరకు పేటెంటు మందు
అన్ని షాపులలోను దొరకును

పాస్ గ్యారంటీ
ఫెయిలయిన ఫీజు వాపసు
డైరక్టు B.A., B.,Com., ఆంధ్రా యూనివర్సిటీ
పోస్టలు/పోరల్ కోచింగ్ కలదు తెలుగు/ఇంగ్లీషు మీడియం కలదు.
వివరములకు Rs. 3/- M.O. చేయండి.
H.O. విజయా ట్యుటోరియల్ కాలేజి,
గూడూరు, నెల్లూరు జిల్లా * బ్రాంచి 14/27A కమలానగర్, అనంతపూర్.

శ్రీశ్రీనివాస నగలు
బంగారు రేకు కవరింగ్‌చేయబడినవి
నాణ్యానికి ప్రఖ్యాతిగాంచినవి.
సరికొత్త డిజైన్లు అడగండి!



శ్రీ శ్రీనివాస గోల్డ్ కవరింగ్ వర్క్స్

బురఖా

మీ ఉద్దేశం? అనాకారులని "కామెంట్స్" అనే శూలాలతో గుచ్చి గుచ్చి వదలరూ? మీ మగవాళ్ళ సంస్కారం అలవర్చుకుంటే ఇలా అందాన్ని తెరవెనక దాచాల్సిన అవసరం ఉండదు."

"అదీ నిజమే అనుకోండి! అయినా అది వాళ్ళ ఆచారం. దాన్ని మనం వీలా తప్పు పట్టగలం?" రాజీ ధోరణిలో అన్నాడు ఆనంద్. ఆమె రెచ్చిపోవడంతో ఆ ప్రసంగం అంతటితో ఆపి చేస్తే బావుంటుందన్నట్టుగా అతనికి తోచింది.

"ఈ కాలంలో ఇంకా బురఖాలేమిటండీ! చదువుకున్నవాళ్ళు ఇప్పుడిప్పుడే బురఖాల నుంచి బయటికి వస్తున్నారు. అది సంతోషించాల్సిన విషయం. నాకు ఇప్పుడూ ఒకటి డౌట్ వస్తూంటుందండీ, పదిమంది ఒకే రకం బురఖాలు వేసుకుంటే భర్తకి వాళ్ళల్లో తన "బీబీ" ఎవరో వీలా తెలుస్తుందా అని!" అంటూ పకపకా నవ్వింది ఆమె.

సంభాషణ హాస్యధోరణిలో పడినందుకు తేలిగ్గా నిట్టూర్చాడు ఆనంద్.

ఆ సరికి రైలు విజయవాడ చేరింది.

"నేను టిఫిన్ తినడానికి వెళుతున్నాను. మీకేమైనా తెచ్చిపెట్టమంటారా?" ఆనంద్ లేచి నిలబడ్డాడు.

"నో థాంక్స్, నా దగ్గర ఫ్రూట్స్ ఉన్నాయి."

ఆనంద్ టిఫిన్ చేసి వచ్చేసరికి ఆమె ఆనంద్ సీట్లో కూర్చుని ఏదో తెలుగు పేపరు చూస్తోంది.

ముస్లిం స్త్రీ ఆమె స్థానంలో కిటికీ దగ్గర కూర్చుని, కిటికీ అవతల ఉన్న మరో రెండు బురఖాలతో ఖుషీగా కబుర్లు చెబుతోంది.

షష్టిపూర్తి దంపతులు ఇడ్లీ ఫలహారం చేస్తున్నారు.

ఆనంద్‌ని చూడగానే ఆమె కిటికీని మరింతగా కరుచుకుంటున్నట్లు జరిగింది.

అంటే తనని పక్కన కూర్చోమంటున్నట్టే.

ఆనంద్ ఆమె పక్కన కూర్చున్నాడు.

షష్టిపూర్తి దంపతులు మరికాస్త ఆ వైపుకి జరిగారు.

ఆనంద్ తను తెచ్చిన రెండు యాపిల్ పళ్ళు ఆమె చేతి కిచ్చాడు.

"ఇప్పుడే అరటిపళ్ళు తిన్నాను. మళ్ళీ ఇవి ఎందుకు తీసుకున్నారు? ఒకటి మీరు తినండి!" అందంగా నవ్వుతూ ఒకపండు మాత్రం పుచ్చుకుంది ఆమె.

బురఖా ఆడవాళ్ళు గోలగోలగా ఉర్దూలో మాట్లాడుకుంటున్నారు.

ముస్లింస్త్రీ కాళ్ళదగ్గిర ఉన్న సంచి లోంచి, ఎంబ్రాయిడరీచేసిఉన్న మెరుస్తున్న పల్చని బురఖాని తీసి వాళ్ళకి చూపిస్తూ "ఇ షహనాజ్‌కె వాస్తె లియావున్" అని చెప్తోంది.

వాళ్ళు ఆసక్తిగా ఆ బురఖాని, దానిమీద ఉన్న ఎంబ్రాయిడరీ పనితనాన్ని చూస్తున్నారు.

"వాళ్ళ ముట్టాలి పిల్ల షహనాజ్ కొత్తగా పెద్దమనిషి అయిందేమో! ఆ అమ్మాయి కోసం బురఖా అవేజైలని కొనిపెట్టుకు వెళుతోంది ఈవిడ." ఆనంద్‌కి మాత్రం వినిపించేలా అంది ఆమె.

ఆనంద్‌కి నవ్వు వచ్చింది.

రైలు కదిలేదాకా మరి మాట్లాడుకో లేదు వాళ్ళు.

ఆమె పేపర్ చదవడంలో మునిగి పోయింది.

అది మర్నాటి పేపరు. అది విజయవాడ కాబట్టి రాత్రి పదిగంటలకే వచ్చేసింది.

రైలు కదలగానే ఆమె తన సీట్లోకి వెళ్ళి పోయింది.

హఠాత్తుగా ఆమెలో ఏదో మార్పు వచ్చినట్టుగా కనిపించింది ఆనంద్‌కి. ఆమె మొహం వివర్ణం అయింది.

"చూస్తారా!" అంటూ జవాబుకోసం ఆశించకుండా, పేపర్ ఆనంద్ చేతిలో పెట్టేసి, చీకట్లోకి చూస్తూ కూర్చుంది ఆమె.

ఆమె మొహంలో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది.

రైలు కృష్ణానది మీద చప్పుడుచేస్తూ వెళుతోంది.

ఆమెను గురించే ఆలోచిస్తూ పేపర్ యథాలాపంగా తిరగేస్తున్న ఆనంద్ కళ్ళు హఠాత్తుగా చురుగ్గా మారాయి.

మూడవపేజీలో "కనబడుటలేదు" అనే ప్రకటన కింద ఆమె ఫొటో!

పెట్టుకున్న తల ఎత్తి, ఆమె వైపు చూశాడు.

సరిగ్గా అదేసమయానికి ఆమె ఆనంద్ మొహంలోకి చూస్తోంది.

ఆనంద్ చూపులు తప్పించి, నాలుగవ పేజీలోకి వెళ్ళిపోయాడు.

ఆమె అశాంతిగా తన సీటులోనే అటూ ఇటూ కదులుతోంది.

కాస్సేపటికి కిటికీ మీదకు వాలి కళ్ళు మూసుకున్నది.

ఆనంద్ మళ్ళీ మూడవ పేజీలోకి వచ్చి ఆత్రుతగా వివరాలు చదివాడు.

'అమ్మా అపర్ణా! నీకుఇష్టంలేని పెళ్ళి ఎప్పుడూ చేయం. ఎక్కడున్నా వెంటనే తిరిగిరా! అమ్మ నీకోసం బెంగ పెట్టుకుని ఒక్కరోజులోనే మంచం పట్టింది. నువ్వు వస్తేనేగాని దక్కదు. సురేష్‌తో నీ పెళ్ళి జరిపించడానికి మాకేమీ అభ్యంతరంలేదు.

పై ఫొటోలో అమ్మాయికి ఇరవై ఏళ్ళు. చామన చాయగా ఉంటుంది. తెచ్చి అప్పగించినా, ఆచూకీ తెలిపినా ఐదువేల రూపాయలు బహుమానం!'

మరోసారి ఆ ఫొటోని, ఆమెను మార్చి మార్చి చూశాడు ఆనంద్.

సందేహం లేదు—

అపర్ణ...ఆమె...ఒక్కరే!

"అపర్ణ" అప్రయత్నంగా ఆ పేరుని పైకి అనేశాడు ఆనంద్.

"ఏం అన్నారు?" ఆమె ఉలిక్కిపడి కళ్ళు విప్పింది.

ఆనంద్ కంగారుపడి, "అబ్బే ఏంలేదు. అపర్ణ పేరు ఎలావుంది?" నోటికి వచ్చి నట్టు అడిగేశాడు.

ఆమె మొహంలో గబగబ రంగులు మారాయి. "ఇప్పుడు హఠాత్తుగా ఆ పేరు ఎందుకు గుర్తుకు వచ్చింది మీకు?"

మళ్ళీ మాటలకోసం వెతుక్కోవాల్సి వచ్చింది ఆనంద్‌కి.

"మా అక్కయ్య కూతురి కోసం ఆ పేరు సజెస్ట్ చేద్దాం అనుకుంటున్నాను!"

"బాగానేవుంది. అపర్ణ, అపర్ణ, అర్చన, అచల, అనిల— ఇటువంటి పేర్లన్నీ బాగానే వుంటాయి. అయితే కొన్నాళ్ళకి పేర్లవిబట్టి తెలుగు వారెవరో, బెంగాలీలు ఎవరో చెప్పలేం!" పొడిగా అంది.

ఆనంద్ సంభాషణ పొడిగించటం ఇష్టంలేనట్టు ఆగిపోయాడు.

అతను చీకట్లోకి చూస్తున్నా, అతని మనసు తీవ్రంగా ఆలోచిస్తోంది.


అపర్ణ ఎవరో సురేష్‌ని పెళ్ళి చేసుకో దలచి, వాళ్ళ తల్లిదండ్రులు మరో సంబంధాన్ని స్థిరపరచడం వల్ల ఇంట్లోంచి పారి పోయి వస్తోందన్నమాట! ఆడపిల్ల ఒంటరిగా ఇల్లు వదలి రావడం ఎంత ప్రమాదం!

"ఇంతసేపూ అడగనేలేదు, మీ పేరు?"

ఆమె చురుగ్గా ఆనంద్ కళ్ళల్లోకి చూసింది.

"ఇప్పుడు హఠాత్తుగా నా పేరు అడగా లని ఎందు కనిపించింది మీకు?"

ఆనంద్ నీళ్ళు నమిలాడు.



"విజయ" మళ్ళీ తనే అంది. "ఎక్కడికి ప్రయాణం అని కూడా మీరు ఇప్పుడు అడుగుతారని నాకు తెలుసు. వారంరోజులు మద్రాస్ చూసి వద్దామని, మా పిన్నిదగ్గరకి బయలుదేరాను!"

ఆమె అబద్ధం చెబుతోందని ఆనంద్ ఊహించాడు. మద్రాస్‌లో దిగగానే అపర్ణని ముందు తమ ఇంటికి తీసుకువెళ్ళాలి. ఇంట్లో ప్రశాంతంగా ఆమెతో మాటాడి, నచ్చజెప్పి, హైదరాబాద్ తీసుకువెళ్ళి ఆమె తల్లిదండ్రులకి అప్పజెప్పాలి. వాళ్ళిచ్చే ఐదువేల రూపాయల మీద తనకి ఆశలేదు. ప్రయాణం ఖర్చులు ఇస్తే చాలు!

అపర్ణ కిటికీని ఆనుకుని కునుకు తీస్తోంది.

ఆనంద్ ఆమెను గురించే ఆలోచిస్తూ కిటికీమీదకు ఒరిగాడు.

మళ్ళీ అతనికి మెలకువ వచ్చేసరికి రైలు ఏదో స్టేషన్‌లో ఆగివుంది.

"కాఫీ...కాఫీ" అరుచుకుంటూ వస్తున్నాడు ఓ కుర్రాడు.

"ఏ స్టేషన్ ఇది?" అడిగాడు ఆనంద్.

"కావలి. కాఫీ...కాఫీ" అరుస్తూ వెళ్ళిపోబోగాడు కుర్రాడు.

"ఏయ్, కాఫీ- ఇలారా" అరిచాడు ఆనంద్.

కుర్రాడు అందించిన కాఫీగ్లాసు అందుకుంటూ ఎదుటి సీట్లోకి చూసిన ఆనంద్ తుళ్ళిపడ్డాడు.

అపర్ణ సీటు ఖాళీగా వుంది!

బాత్‌రూమ్‌కి వెళ్ళిందేమో!

సీట్ కింద ఆమె తాలూకు బ్రీఫ్‌కేస్ ఏది?

అపర్ణ ఎక్కడో దిగిపోయినట్టుంది!

"రైలు కదలిపోతోంది — తొందరగా తాగండి కాఫీ" తొందర పెడుతున్నాడు కుర్రాడు.

కాఫీ తాగకుండానే గ్లాసు, పై జేబులోంచి అర్థరూపాయి తీసి, కదులుతున్న రైలులోంచి కుర్రాడి చేతిలో పెట్టేశాడు ఆనంద్.

పై జేబులో చేయి పెట్టినప్పుడు తగిలిన పచ్చనోటుని ఆశ్చర్యంగా పైకి తీశాడు.

బురఖా

ఆ నోటు తనది కాదు - తన జేబులోకి ఎలా వచ్చింది?

ఆ వందరూపాయల నోటులో మరో తెల్లకాగితం మడత.

ఆత్రుతగా దాన్ని విప్పాడు.

"మిస్టర్ ఎక్స్‌గారికి, (మీ పేరు తెలియదు గనక మరి!)

వికసిత కుసుమం

కారణం తెలియదు
కత్తులు తీసారు
గట్టిగా మారారు
క్షణాల్లో, నిముషాల్లో
గృహదహనాలు - లూటీలు
నాశనం—సర్వనాశనం
ఐనాక వేడి చల్లారింది —!
ఎందుకిలా చేసారంటే?
"ఏమో — వాడురుకుతుంటే నేనూ ఉరికాను
వాడు విసిరితే, నేనూ విసిరాను"—
"వాడు మూర్ఖుడైతే నీవు అవుతావా?"
"కాను"
వాడు విసురుతుంటే నీవూ విసురుతావా?
"మరి విసరను..."
ఆలోచనలేని, అర్థంలేని తన
ఆవేశాన్ని తిట్టుకుంటూ
పశ్చాత్తాపంతో వున్న
యువతరంలోని
ఓ వికసిత కుసుమం ఇది.

— సూర్యదేవర రామమోహన్

ఈపాటికి మీరు నా సీటు ఖాళీగా వుండటం చూసి "అపర్ణ పారిపోయింది మళ్ళీ!" అనుకుంటూ వుంటారని నాకు తెలుసు. కారణం ఇది!

మనుషుల్ని పోలిన మనుష్యులు వుంటారని విన్నాను - సినిమాల్లో చూశాను— ఇప్పుడు అది అక్షరాలా నిజం అనిపిస్తోంది నాకు!

ఆ పేపర్లో అపర్ణ ఫొటో చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను. అపరలో నా పోలికలు చాలా వున్నాయి.

అయితే ఆ పోలిక నాకే కనిపించిందా వేరే వాళ్ళకి కూడా కనిపిస్తుందా అని తెలుసుకోడానికి ఆ పేపరు మీకిచ్చాను. మీకూ నామీద అనుమానం వచ్చిందని గ్రహించాను.

అపర్ణని తెచ్చిస్తే ఐదువేలరూపాయలు బహుమానం అన్నారు వాళ్ళు. ఒకవేళ ఎవరైనా నన్ను బలవంతంగా తీసికెళితే అక్కడ ఆ అపర వాళ్ళ తల్లిదండ్రులకి, ఆ అన్‌నోన్ సురేష్‌కి నేనెంత కన్‌ఫ్యూజన్‌ని సృష్టిస్తానో ఊహించలేను. తర్వాత మరో భయంకరమైన ఆలోచన వచ్చింది. ఒకవేళ ఎవరైనా ఈ ఐదువేలకంటే ఎక్కువ రాబట్టాలని నన్ను కిడ్‌నాప్ చేయవచ్చు, ఆ అపర్ణని నేను కాదని ఎంత మొత్తుకున్నా వాళ్ళు వినకపోవచ్చు. క్షణంలో నేనెంత ప్రమాదంలో ఉన్నానో నాకర్థం అయింది.

అందుకే మద్రాస్ ప్రయాణం క్యాన్సిల్ చేసుకున్నాను. తెలియని ఊళ్ళో, భాషరాని ప్రాంతంలో నాకే ఆపద వచ్చినా దిక్కుండదు. అందుకే ఒంగోలులో దిగిపోవాలనుకుంటున్నాను. అక్కడ మా మామయ్య ఉంటాడు.

ఇంతకీ మీకీ విషయం అంతా ఎందుకు రాస్తున్నానంటే బురఖా ఆడవాళ్ళకి ఏ విధంగానూ ఉపయోగపడదనే నా వాదం తప్పని ఇప్పుడు అర్థం అయింది. ఈ పరిస్థితిలో ఆ బురఖా నాకు అత్యవసరం. మా మామయ్య ఇంటివరకూ బురఖాలో వెళితేనే మంచిదనిపించి, పక్కను న్న విడ షహనాజ్ కోసం కొన్న బురఖా తీసుకున్నాను. అసలే వెలుగు వచ్చేవరకు వెయిటింగ్ రూమ్‌లో ఉండవలసివుంటుంది. ఆవిడకి నా గురించి అంతా చెప్పి, క్షమార్పణతో ఈ వందరూపాయలు ఆవిడకిచ్చే బాధ్యత మీ మీద ఉంచుతున్నాను. నెరవేరుస్తారు కదూ!

ఒంగోలు దగ్గర పడుతున్నట్టువుంది. లైట్లు మెరుస్తూ కనిపిస్తున్నాయి. సెలవా మరి!

— విజయ"

పామోలివ్ షాంపూ.
ఎంతో మేలైనది. మరెంతో పొదుపైనది.







సారవంతమైన, అధునాతనమైన పామోలివ్ ఫ్యామిలీ షాంపూ

మీ ఇంట్లోని ప్రతి వారూ పామోలివ్ ఫ్యామిలీ షాంపూని వాడవచ్చు. ఇది పిల్లల జుట్టుపై మన్నితంగా పనిచేస్తుంది. మీ జుట్టును మెత్తగా మెరిసేలా చేస్తుంది. పొడిపొడిగా ఉన్నట్లనిపించకుండా జుట్టును శుభ్రపరుస్తుంది. ఇంటాయనకి కూడా సరిగ్గా సరిపడేది ఇది.

పామోలివ్ ఫ్యామిలీ షాంపూ : మీ కుటుంబంలోని వారందరికి చక్కని, సారవంతమైన షాంపూయొక్క సుఖాన్ని ఇచ్చేందుకు.



ప్రోటీన్ సమృద్ధిగాగల పామోలివ్ ఎగ్ షాంపూ

ఇప్పుడు మీరు మీ కుటుంబంలోని వారి కేశ సంరక్షణ కోసం సారవంతమైన ఎగ్ ప్రోటీన్‌ను సమకూర్చవచ్చు.. పామోలివ్ ఎగ్ షాంపూతో. కొత్త పామోలివ్ ఎగ్ షాంపూలో గల సారవంతమైన ఎగ్ ప్రోటీన్ జుట్టు యొక్క కుదుళ్ళను పోషించి జుట్టును ఆరోగ్యంగా, జీవం చిందించేలా, దువ్వుకునేందుకు వీలుగా రూపొందిస్తుంది.

పామోలివ్ ఎగ్ షాంపూ: మీ కుటుంబంలోని వారికి పొదుపైన రీతిలో కేశ సంరక్షణ కోసం ప్రోటీన్ సమృద్ధిగా గలది.

పామోలివ్ షాంపూలు: మీ కుటుంబానికి సున్నితమైన కేశ సంరక్షణ కోసం

PRS.G.8.TL

ధర్మపథం — ప్రహ్లాదుని ప్రబోధం — బులుసు వేంకటరమణయ్య

గురువుగారి గృహంలో ఇతర దైత్యబాలురతో పాటు విద్యనేర్చుకుంటున్నప్పుడు భక్తాగ్రేసరుడైన ప్రహ్లాదుడు- గురువులు లేని సమయంలో తోడి బాలురకు యిలా బోధించేవాడు

"మిత్రులారా! నేనొకటి చెప్తాను వినండి. నేనిలా చెప్పడం నా స్వార్థంకోసం గాని, మిమ్మల్ని చెరచాలనే దురుద్దేశంతో గాని కాదు. మీ మేలు కోసమే చెప్తూ ఉన్నాను.

గర్భశోకాన్ననుభవించి జన్మ పొందిన వాడు బాల్య యౌవనాల, ముసలితనం గడచిన తర్వాత మరణించి, మళ్ళీ మరో జన్మ ఎత్తుతాడు. జీవితకాలమంతా కష్టాలలోను, మనో విచారంతోనూ గడుస్తుంది. ఈ కష్టం ఉన్నవాడికీ, లేనివాడికీ కూడా సమానమే! లేనివాడు లేమిచే బాధపడతాడు. ఉన్నవాడు తన ఇల్లు కాలిపోతుందేమో, తన వస్తువులను సొత్తును ఎవరైనా తీసుకుపోతారేమో అనే దిగులు ఎప్పుడూ పీడిస్తూ ఉంటుంది.

మనకు సుఖాన్నిచ్చే వనుకునే వస్తువు లన్నీ దుఃఖాన్ని కూడా కలుగజేస్తాయి. మనం చలికాచుకొనే నిప్పు మన ప్రాణాలను కూడా తీయవచ్చును. జలమూ అంతే. మధురంగా ఉన్నాయి కదా అని పదార్థాలను ఎక్కువగా తింటే రోగం వస్తుంది. ఈ విధంగా జీవితం దుఃఖమయంగానే ఉంటుంది. దీనికి తరుణోపాయాన్ని ఆలోచించవలసి ఉన్నదే! అదే శ్రీహరి ధ్యానం. ఆ పరాత్పరుని ధ్యానం వల్ల మనం దుఃఖాలను మరచిపోతాము. వాటివల్ల విముక్తి లభిస్తుంది. మనం దాన్ని యిప్పుడే ప్రారంభించాలి. "మనం చిన్నపిల్లలం గదా! ఇది ఆటలాడుకొనే వయస్సు. పెద్దవాళ్ళమయాక ఆ విషయం ఆలోచించవచ్చు" నని అనుకోంటాగనేమో! చిన్నతనం ఆటలతో గడుస్తే, యౌవనంలో భోగాలనుభవించుటలోనే ఆసక్తి వుంటుంది. భగవద్ధ్యానం పైకి బుద్ధి పోదు. పనీ, పాటూ లేని ముసలితనంలో తరుణోపాయానికి పూనుకుందామని అనిపిస్తుంది ఇక వార్ధక్యం వచ్చాక అవయవాలు స్వాధీనం తప్పుతాయి. దేనినీ స్పష్టంగా ఉచ్చరించే శక్తి కూడా పోతుంది. శరీరంతో పాటు మనస్సు బలహీన మౌతుంది. భగవన్నుతి సాధ్యంకాదు. "అయ్యో! చిన్నప్పుడే భగవధ్ధ్యానం అలవరచుకుంటే బాగుండేదే! బుద్ధి తక్కువ" అని అనిపిస్తుంది. అందుచేత మీరు ఈ బాల్యంలోనే భగవంతుని ధ్యానిస్తూ తరుణోపాయానికి ప్రయత్నించండి. ఇది నా పరమోపదేశం."

ఈ చక్కని- సులభపద్ధతి ప్రబోధం విష్ణుపురాణంలో ఉన్నది.

సామాన్యుని సణుగుడు

నిత్య స్వగతాలు!

రోడ్డుమీద నడక మొదలెట్టాం- మనం మన పనిమీద వెళ్తున్నాం- ముందున్న ఆసామీ మీద ఓ కన్నేసి వుంచాలి...

"బాబ్బాబూ! కాండ్రించి ఉమ్మేటప్పుడు అది వెనకాతల వస్తున్న శాల్తీమీద పడుతుందని చూస్కోవయ్యా!"— అన్నది నిత్య స్వగతం

మన ప్రక్కనుంచి సిటీబస్సు వెళ్తాంటుంది... "భగవంతుడా! ఖాకీల్ని ఉమ్ములు- మండుతున్న సిగరెట్ పీకలు మీద పడకుండా చూడుమా" అన్నది లోపలి ఆర్తనాదం!

సినిమా చూస్తున్నప్పుడు వెనకసీట్లో- బ్లాకులో టిక్కెట్ కొనుక్కున్న సదరు సినిమా హీరోగారి 'ఫ్యాన్' వుంటాడు— "సారయ్యా! నువ్వు హీరోవి గావు- ఉత్త జీరోవి. దయచేసి, నీ హైహీల్ కాలు నా (సీటు) వెత్తిమీద పెట్టకురా తండ్రీ! నీకు పుణ్యముంటుంది—"

—సినిమాహాలు గేటుకీపర్‌కి టిక్కెట్ ముందుగానే చూపిస్తూ "చూడు గురూ! బుద్ధిగా టిక్కెట్టు చూపిస్కా- "ఏది గురూ! టిక్కెట్ రానీ" అనకు... నేను నీ క్లాస్‌మేట్‌ని గాను."

సిటీబస్సులో ఒంటికాలిమీద వ్రేలాడుతూన్నప్పుడు- "ఏమయ్యోయ్ బుష్‌షర్టూ! అవతల ఆడకూతుళ్ళు కట్టకట్టుకుని నిలబడ్డారు- ఇవతల నాలాంటి పొగ పడని శాల్తీలు వ్రేలాడుతున్నారు- ఎదురుగా ఎర్రని అక్షరాల్లో 'పొగ త్రాగరాదు' అన్న బోర్డుంది. నీ సిగరెట్ అవతల పారేద్దూ... ఛస్తున్నాం."

రోడ్డువారగా నడుస్తూ— "ఏ మహాతల్లి అయినా, మేడమీదనుంచో, గోడమీదనుంచో చెత్త పొట్లాం చెత్తన పారేయకుండా చూడు దేవుడా!"

సైకిల్‌మీదొస్తూ— "నాయుడయ్యా! మీరు స్టూడెంటు కుర్రాళ్ళు కదా... ఇట్టా బారా రోడ్డుకి అడ్డంగా కట్టిన చైనా గోడలాగా నిలబడకపోతే విశాలంగా కృష్ణానది వుందిగా! అందులోదూకరాదూ"

[ఇలాంటివి అనంతంగా ఉంటాయి. అందుచేత పశేషం....]

పి రా జీ

మనవి


ఉత్తరాలు రాసేవారు

* పూర్తిగా తెలుగు లిపిలోనే రాయాలనీ,
* వారి పేరు, పూర్తి చిరునామా కూడా రాయాలనీ,

మనవి చేసుకుంటున్నాము.

- సంపాదకుడు

బ్రిటానియా
పాల బిస్కట్



పెరిగే పాపాయిలకు రుచివంతమైన
తోడు!

రుచికరమైన, పుష్టికరమైన

బ్రిటానియా

మిల్క్ బికీస్



లింటాస్-BBC-MB-3-203 TL


ఇంటిముందు రిక్షా ఆగింది. అందులోంచి దిగింది రాజ్యం.

"రాజ్యం పిన్ని వచ్చిందే" ఒయట వరండాలో మంచంమీద పడుకుని ఇంగ్లీషు నవల చదువుతున్న రాజారావు అరిచాడు లేచి కూర్చుంటూ.

నవ్వుకుంటూ లోపలకు వచ్చి "ఏమిటా ఆ గావుకేకలు ? వచ్చినదాన్ని ఇంట్లోకి రాకుండానే పోతానా ?" అన్నది రాజ్యం.

ఇంతలోనే చెల్లెలుకు ఎదురు వచ్చింది శాంత.

"మరిదిగారు ఏడీ? నువ్వొక్కదానివే వచ్చావ్ ?" అడిగింది.



అక్కయ్య సలహా

ప్రతాప అరుణ

"ఆయనా...ఆయన ఆ పెళ్ళింట్లోనే వుండిపోయారు. గుడివాడలో రాత్రి ఆయన స్నేహితుడి పెళ్ళి. పెళ్ళికి ఇద్దరం వచ్చాం. పెళ్ళయినా ఆ స్నేహితుడు ఈయని వదల్లేదు. ఇంతదూరం వచ్చాముకి మిమ్మల్ని చూసిపోదామని, ఆయన కూడరదన్నా

కొడుకువో? కూలివాడివో?

పారమార్థిక సత్యాలను ద్యోతకం చేయడానికి ఐహిక సదృశ్యాలను కథారూపంగా చెప్పడంలో యేసుస్వామి ఆయన కాయనే సాటి, దేవుడికి మానవుడికి వుండే సంబంధాన్ని తీక్ష్ణంగా విపులీకరించడానికి ఈ కథ చెప్పాడు.

ఒక స్థితిమంతునికి యిద్దరు కుమారులున్నారు. చిన్నవాడికి లౌకిక భోగాపేక్ష మితిమీరడంతో ఆస్తిలో తన వాటానూ చేజిక్కించుకొని యిల్లువిడిచి దూరం వెళ్ళిపోయాడు. బెల్లంచుట్టూ చీమల్లాగా వీడిచుట్టూ అడ్డమైనవాళ్ళు స్నేహితుల్లాగ గుమికూడారు. ఊరికే వచ్చిన డబ్బు స్థిమితంగా వుండదు. అది చిందులు తొక్కుతుంది. తనమీద ఆధారపడినవాడిని చిందులు తొక్కిస్తుంది. ఈ దౌర్భాగ్యుడికి అంతసీ జరిగింది. బెల్లం కరిగిపోయాక చీమలన్నీ జారుకున్నాయి. దిక్కుమాలినతనం దాపురించింది. నెత్తిమీద కరువు విరుచుకపడింది. తిండికి అలమటించిపోతూ కడుపుకోసం చివరకు పందులుమేపే వ్యక్తికి తలవొగ్గడు, ఒకనాటి ఈ సుకుమారుడు, ఈ పందుల సాహచర్యంలో తన మానవతనే కోల్పోయాడు పాపమంతే మానవేతర ప్రాణికికూడా కిట్టదు కాబోలు. ఆ పందులుకూడా వీడిని బహిష్కరించాయి. దెబ్బతో యితనికి తెలివి వచ్చింది. లేచి ఇంటిముఖం పట్టాడు. కొంతకాలానికి అల్లంతదూరాన యిల్లు కనిపించింది. దూరంనుండే వీడిని చూసి పోల్చుకొన్న తండ్రి పే॥ యితడికి ఎదురుగా పరుగెత్తుకొంటూ వస్తోంది. భయంతో పాదమస్తకం వణికిపోతున్నాడు. కుర్రాడు వచ్చిరావడంతోనే, కన్నీరు మున్నీరుగా యేడుస్తూవున్న తండ్రి తన రెండు చేతుల్లో ఈ అభాగ్యుణ్ణి కావలించుకొన్నాడు. ఏంచేయాలో తెలియక వీడు ఆ చేతుల్లోకి వాలిపోయాడు. మెల్లిగా ధైర్యం కూడగట్టుకొని తండ్రీ. నేను మహాపరాధిని. నీకు, దేవుడికి విరోధంగా పాపం చేశాను. కొడుకునని పిలుచుకోడానికి నాకు అర్హత లేదు. రోజూ పట్టెడన్నం పెట్టి నీ కూలివానిగా నన్ను వినియోగించుకో అంటూ భోరున యేడ్చాడు.

ఆ మాటలు విన్న తండ్రి హృదయం జాలితో కరిగిపోయింది. బాబూ నీ దృష్టికి నీవు కూలివాడిగా కనిపించినా నా ప్రేమకు నీవు కొడుకువే కూలివాడివికాదు. నా హృదయంలో నీకు కొడుకు స్థానమే వుంది, నేను నిన్ను క్షమిస్తున్నాను. నా కొడుకుగా నుందు నా హృదయంలోకి రా. తరువాత మనం మన గృహంలోకి కలిసి వెళ్తాం అన్నాడు.

ఈ మహాసత్యాన్నే యేసు ప్రభునిద్వారా దేవుడు ప్రతి మానవుడితో చెబుతున్నాడు. ఆయన పనికి నా క్షమాపణ యిదే. యేసుస్వామిద్వారా మనలో పునరుద్ధరించిన రక్త బాంధవ్యం యిదే. పాపదోషంతో వున్న మనం దేవుని సన్నిధిలో కూలివాళ్ళలాగే అగుపిస్తాము. అయితే యేసుప్రభుని ప్రేమతో దేవుని క్షమాపణను అంగీకరించినప్పుడు మనం కొడుకులమే. కొడుకువో, కూలివాడివో తేల్చుకోవాల్సిన బాధ్యత నీదే.

షరా : ఈ సత్యం గురించి యింకా వివరంగా తెలిసికోగోరితే ఈ క్రింది చిరునామాతో సంప్రదించండి. ప్రియశిష్య....

మీ చిరునామా ఈరోజే మాకు వ్రాయండి. పోస్టుఖర్చులు మేమేభరించి ఉచితంగా మీకు పుస్తకం పంపుతాము.

డా॥ యస్. జాన్ డేవిడ్,

ఏ. యం. జి. ఇండియా ఇంటర్‌నేషనల్,

పి. బాక్సు నెం. 1820 : : ముషీరాబాద్ : : హైదరాబాదు-20. (ఏ.పి.)

అక్కయ్య సలహా

నేనొక్కదాన్నే వచ్చాను. మళ్ళీ రాత్రికే వెళ్ళిపోవాలి.''

అక్కడేవున్న కుర్చీలో కూర్చుంది రాజ్యం.

''బాగానేవుంది నీ పిచ్చాలో ప్రయాణం. ఆయన కూడా వచ్చి ఓరోజు వుంటే ఏమయ్యేదిట'' అన్నది శాంత.

''ఆయన సంగతి నీకు తెలియనిది ఏముంది? సర్లే.. పిల్లలు ఏరి? ఇంకా స్కూలు నించి రాలేదా? ఒంటిగంట కావస్తోంది.''

''వచ్చే వేళయింది. స్కూలు ఇక్కడకు దగ్గరే. అందుకే ఉదయం ఏదో వున్నది వేసుకుని తిని వెళతారు. మధ్యాహ్నం భోజనానికి వస్తారు. ఊ... ఏమిటే మీ అత్తగారింటి విశేషాలు? ఇలా చిక్కిపోయావేం? కాపురానికి వెళ్ళి నాలుగు నెలలు కూడా కాలేదు'' చెల్లెల్ని పరిశీలనగా చూస్తూ అన్నది అక్కయ్య.

నవ్వింది రాజ్యం...

''ఏముంటాయ్ విశేషాలు? మామూలే. ఇంటినిండా జనమే. పనికూడా ఎక్కువే. పైగా నేను పెద్ద కోడల్ని. పనంతా నేనే చెయ్యాలి. ఆడపడుచులున్నారంటే వాళ్ళు మనమీద పెత్తనం చేసేవాళ్ళేగాని మనకు సహాయం చేసేవాళ్ళు కాదుగదా. మరి ఇలా కాకుండా లావుగా తయారవుతానా?''

''అయినా నీ పిచ్చిగానీ నువ్వయినా మీ ఆయనకు చెప్పకూడదుటే. అంతమంది వున్న కొంపలో నువ్వు ఎందుకు వుండాలి? ఆ మందకు చాకిరీ చెయ్యలేనని చెప్పు. వేరేగా వుందామని చెప్పు. ఇలా అయితే నువ్వేం సుఖపడతావ్?''

అలా అనిన అక్కయ్యకేసి ఆశ్చర్యంగా చూసింది రాజ్యం. ఆయనకు వేరేగా వుందామని చెప్పాలా? ఆయన వింటారా? అసలు తనలా చెప్పటం న్యాయమేనా?

రాజ్యం ఏదో మాట్లాడబోయేంతలో స్కూలు నించి పిల్లలు వచ్చారు.

రాజ్యంని చూడటంతోనే ''రాజ్యం పిన్ని! రాజ్యం పిన్ని'' అంటూ చుట్టూ చేరారు.

ఆ పిల్లలకు రాజ్యం అంటే బాగా ఇష్టం. పెళ్ళి అవకముందు రాజ్యం కొన్నాళ్ళు అక్కయ్య దగ్గరే వున్నది.

పిల్లల్ని పలకరించింది రాజ్యం నవ్వుతూ.

శాంత పిల్లలకు అన్నం పెట్టటానికి వంటగదిలోకి వెళ్ళింది.

''ఏరా రాజా! నువ్వు యేదో బ్యాంకు ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయినావుట. ఎప్పుడొస్తుంది ఉద్యోగం?'' రాజారావు అడిగింది రాజ్యం.

''ఏమో. లిస్టు ప్రకారం వరుసగ ఉద్యోగాలు ఇచ్చుకుంటూ వస్తున్నారు. ఇంకో నెలలో రావొచ్చు అనుకుంటున్నాను''

''మరి ఉద్యోగం వస్తోంది. నాకే యినా పార్టీ వుందా లేదా?''

''నీ యిష్టం పిన్నీ. నువ్వు ఏ పార్టీ అడిగితే అది ఇస్తాను.''

''కబుర్లు కాదు, నిజంగానే ఇవ్వాలి.''


''ఓ యస్.'' [illegible] రాజారావు.

ఇంతలో వచ్చింది శాంత. కూర్చో

''ఇక మాకు ఫర్వాలేదే రాజ్యం. వీడి ఉద్యోగం వచ్చినట్టే. ఇన్నాళ్ళా, మీ బా ఆ బట్టల షాపులో పనిచేసి ఏట్టాగో వీడి డిగ్రీవరకూ చదువు చెప్పించారు. ఆయన కష్టాలు గట్టెక్కినట్టే. మ బాధ్యతంతా ఈ రాజారావుగాడిదే'' అన్న

''మరి ఇంతకీ కోడలుగారు వ దెప్పుడు?'' నవ్వుతూ అడిగింది రాజ్య

''ఆ రాణీగారు కూడా త్వరలో వస్తారు. ఇప్పుడే సంబంధాలు వస్తున్నా త్వరలోనే ఏదో సంబంధం కుదరవచ్చు



భోజనాలు చేసి పిల్లలు మళ్ళీ స్కూలుకు వెళ్లారు.

వాళ్లు వెళ్లగానే శాంత వేరుకాపురం గురించి చెల్లెలుకు మళ్ళీ హితబోధ మొదలు పెట్టింది.

"అసలు నువ్వు వొక్కదానివే అంత మందికీ ఎందుకు చాకిరీ చెయ్యాలే? మీ ఆయన సంపాదించటం, వాళ్లంతా పడి తినటం. అంతేకాకుండా నీచేత అడ్డమైన గొడ్డుచాకిరీ చేయించటం. నువ్వు ఏమయినా సరే మీ ఆయనతో చెప్పు. వేరుకాపురం పెడితేగాని ఒప్పుకోను. ఎట్లాగో ఆయన్ని లోబరుచుకో. నీ మాట వినేట్టుగా చేసుకో. అది తెలుసుకోవాలేగాని చెయ్యలేనిది ఏముంది? ఇప్పుడు కాకపోతే ఆయన ఇంకా ఎప్పుడు వింటాడు? నా మాట విను. వెళ్ళగానే మెల్లగా ఆయనతో ఈ విషయం చెప్పు. నీకు ఇలా అందరిలో కలిసివుంటే సుఖంగా వుండటం లేదనీ, వేరుగా వుంటే తప్పితే కుదరదనీ పోరు పెట్టు. ఆయనే ఒప్పుకుంటాడు." చెప్పుకు పోతోంది శాంత.

రాజ్యం వింటోంది మౌనంగా. రాజారావు కూడా వింటున్నాడు తల్లి మాటలు. కానీ ఆ మాటలు అతనికి సరయినవిగా తోచలేదు. తల్లి పిన్నికి ఇస్తున్న సలహా న్యాయమయినదిగా అనిపించలేదు.

పూరుకోలేక "ఇది అన్యాయం అమ్మా. కుటుంబ భారమంతా బాబాయే మోస్తున్నారు. అలాంటప్పుడు వీళ్ళిద్దరూ వేరుగా వుంటే వాళ్ళ గతేంకావాలి? వాళ్ళంతా ఏమయిపోతారు?" అన్నాడు.

"గంగలో దూకుతారు. వాళ్ళ చావు వాళ్లు చస్తారు. వాళ్ళ కోసం ఇది రెక్కలు ముక్కలు చేసుకుంటుందా? నువ్వు నోరు మూసుకో. నీకేంతెలుసు ఆడవాళ్ళ కష్టాలు?" అని కసురుకుంది శాంత.

మరి మాట్లాడలేదు రాజారావు. నవల చదవటంలో మునిగిపోయాడు.

ఆ తర్వాత చాలసేపటి వరకూ రాజ్యానికి వేరు కాపురం గురించీ, అందులో వున్న సుఖాల గురించీ బాగా నూరిపోసింది శాంత. వెళ్ళగనే ఆయన ఈ విషయం గురించి ఏమన్నదీ రాయమన్నది.

సరేనన్నది రాజ్యం. ఆ రోజు సాయంత్రానికే రాజ్యం అక్కడి నించి వెళ్ళిపోయింది.

ఇంటికి వచ్చిన తర్వాత రాజ్యం వేరు కాపురం గురించి భర్త విశ్వనాధంతో మాట్లాడింది. తర్వాత అతను ఏమన్నదీ అక్కయ్య శాంతకు ఇలా ఉత్తరం రాసింది—

"అక్కయ్యా! నువ్విచ్చిన సలహా ననుసరించి వేరు కాపురం గురించి ఆయనతో మాట్లాడాను. ఆయన ఏమన్నారంటే— 'పాతికేళ్ళు నేను వీళ్ళమధ్య పెరిగాను. వీళ్ళతో కష్టసుఖాలు పంచుకున్నాను. ఈ రోజు నేను నీ మొగుడ్ని అయ్యానంటే అందుకు వీళ్ళంతా కారణమే. ఈ రోజు నువ్వు వచ్చావని నీ సుఖం కోసం లేదా మన సుఖం కోసం వీళ్ళందరికీ అన్యాయం చేసి మన సుఖం మనం చూసుకోవాలనుకోవడం మనుషుల లక్షణం కాదు. కృతజ్ఞత లేని మనుషులు మనుషులే కారు. నేను ఎవరికీ అన్యాయం చెయ్యలేను. ఇంకోసారి వేరు కాపురం గురించి మాటాడకు—' అన్నారు. నిజమే! నేనూ ఆలోచించాను. నా సుఖం కోసం ఇంతమందిని కష్టాలకు గురి చెయ్యటం న్యాయంగ అనిపించలేదు. ఇక నా కష్టాలంటావా? అనుకుంటే కష్టాలు. లేకపోతే లేదు. ఈ రోజు కాకపోయినా రేపయినా వీళ్ళు నా గురించి తెలుసుకుంటారు. ఇక వేరు కాపురం ప్రసక్తే లేదు. ఉంటాను. ఉత్తరం రాయి— రాజ్యం."

ఆ తర్వాత రాజ్యానికి అక్కయ్య దగ్గర్నుంచి ఉత్తరం రాలేదు. మూడు నెలలు తర్వాత రాజారావు పెళ్ళి శుభలేఖ, దానితో ఉత్తరం వచ్చాయి. పెళ్ళికి వారం రోజులు ముందుగనే రమ్మని రాసింది అక్కయ్య.

కాని రాజ్యం ఆ పెళ్ళికి వెళ్ళలేకపోయింది. కారణం రాజ్యానికి టయిఫాయిడ్ జ్వరం వచ్చింది. పెళ్ళికి రాలేకపోవటానికి కారణం వివరిస్తూ అక్కయ్యకు ఉత్తరం రాసింది.

ఆ తర్వాత శాంత నించి రాజ్యానికి ఉత్తరం వచ్చింది. పెళ్ళి ఎంత వైభవంగా జరిగిందీ వివరిస్తూ రాసింది అందులో.

రాజ్యం [illegible] రెండు నెలలకుగాని మామూలు మనిషి కాలేకపోయింది.

కోలుకున్న తర్వాత అక్కయ్యగారి వూరుకు ప్రయాణమయ్యింది— రాజారావుని, అతని భార్యని చూడటానికి. ప్రజంటేషన్‌గా ఇవ్వటానికి ఓ స్టీలు సోప్ బాక్స్ కూడా కొని బయల్దేరింది.


విజయవాడలో రైలు దిగింది రాజ్యం. స్టేషన్ బయటకు రాగనే ఆమెకు రాజారావు కనిపించాడు.

"ఒరేయ్ రాజారావ్" అని పిల్చింది.

పిలుస్తున్న అతను వెనక్కి తిరిగి చూసి "పిన్నీ! ఇప్పుడా రావటం" అన్నాడు నిష్ఠూరంగా.

"ఏం చెయ్యనురా. పాడు జ్వరం ఇన్నాళ్ళు పడుకొంది నన్ను. కోడల్ని చూపిస్తావా? ఉద్యోగంలో కూడా చేరావ్. పార్టీ కూడా ఇస్తావా?"

"అప్పటికీ రేపే ముందు నువ్వు గిఫ్ట్ ఇవ్వు పిన్నీ" అని [illegible] మాట్లాడాడు రాజారావు.



నేడే దయచేయండి!
మీ గృహాలంకరణకు—
కావలసిన ఫర్నిషింగ్స్...డోర్ కర్టెన్స్
బెడ్ షీట్స్... టవల్స్... డీలక్స్ సీట్ కవర్స్!
ఆకర్షణీయమైన రంగులలో...వివిధ రకముల
ఫ్యాషన్స్... స్టయిల్స్‌లో
ఏకైక షోరూమ్!
PHONE: 73708
deccors డెకార్స్
బీసెంట్ రోడ్, V.H.R. కాంప్లెక్స్
విజయవాడ-2.

నండూరి సుశీలాదేవి నవలలు
వెలువడినవి...
అమృతహస్తం (ఆంధ్రజ్యోతి వీక్లీ సీరియల్)... రూ. 9.00
సరళీ స్వరాలు ... రూ. 8.00
చిగురాకులు ... రూ. 6.00
శ్రావణ మేఘాలు ... రూ. 6.00
అన్ని పుస్తకాల షాపుల్లోనూ దొరుకుతాయి. లేదా మీకు కావలసిన పుస్తకాల ధరలకు 1 రూపాయి కలిపి M.O. చేయండి. ఆరూపాయికి V.P. లు పంపుతాము —
డీలక్స్ పబ్లికేషన్స్, ఏలూరురోడ్, విజయవాడ-2

R.S.
DAYAL INK REGD.
దయాల్ ఇంక్
BEST FOR ALL PENS
DAYALBAGH INK FACTORY
KAKINADA

అక్కయ్యా సలహా

ఎక్కారిద్దరూ..

ఏవేవో ప్రశ్నలు అడుగుతోంది రాజ్యం. అన్నిటికీ అతను పరధ్యానంగా జవాబులిస్తున్నాడు.

"ఏమిటలా ఆలోచిస్తున్నావ్?" అన్నది రాజ్యం.

"ఏమీలేదు" అన్నాడు ఉలిక్కిపడి.

రిక్షా మరోదారివెంట వెళ్ళటం గమనించిన రాజ్యం, "ఈ మధ్య మీరు ఇల్లు మారారా?" అనడిగింది.

"ఇల్లు మారలేదు, అదే ఇల్లు. కాని ఇప్పుడు మనం వెళుతున్నది నా ఇంటికి" అన్నాడు అదోలా నవ్వి.

"నీ ఇంటికా!" ఆశ్చర్యంగా అడిగింది.

"అవును. నేను మీ కోడలు వేరుకాపురం వెలగబెడుతున్నాం."

"వేరుకాపురమా? ఎందుకూ??"


"ఎందుకేమిటి? నీకు తెలీదుగాని నా పెళ్ళయి సుజాత కాపురానికి వచ్చిన దగ్గర్నించి అమ్మ వ్యవహారమంతా మారి పోయింది. పనిమనిషిని మాన్పించింది. ఇంట్లో పనంతా కోడలే చెయ్యాలిట. తను ఒక్కపనీ చెయ్యదుట. పిల్లలు సహాయపడ బోయినా వద్దన్నది. సుజాతను నూటిపోటి మాటలనటం మొదలు పెట్టింది. సుజాత కొన్నాళ్ళు సహించింది. తర్వాత ఈ చాకిరీ చెయ్యటం తన వల్ల కాదన్నది. వేరుకాపురం పెడదామన్నది. ఏంచేసేది? ఆ రోజు అమ్మ నీకు 'వేరుకాపురం సలహా' ఇచ్చింది కదా! తను ఇచ్చిన సలహాయే కాబట్టి తనకీ వర్తిస్తుందని ఆ సలహాను నేను పాటించాను. అయితే ఎన్నోరోజులు ఇలా వేరుగా వుండములే. త్వరలోనే అమ్మ తన సలహా ఎంత మంచిదో తెలుసుకుంటుందని నా నమ్మకం. ఆ తర్వాత 'హో వేరు కాపురం'" అని నవ్వాడు రాజారావు.

రిక్షా ఓ ఇంటిముందు ఆగింది.

"దిగుపిన్నీ, ఇదే మన ఇల్లు. ఆ గుమ్మంలో నిలబడినదే నీ కోడలు" అన్నాడు నవ్వుతూ.

ఆశ్చర్యం నించి తేరుకుని చూసింది రాజ్యం. గుమ్మంలో నిలబడి నవ్వుతున్న అందమైన సుజాత కనిపించింది

అతి సుందరమైన వదనం
నవ వధువు లాంటి రూపం



క్లియరసిల్ మొటిమలను తెరుస్తుంది నివారిస్తుంది మరియు విస్తరించ నీయకుండా తోడ్పడుతుంది.




మీకు మొటిమలు వచ్చినపుడు, అనేక రకమైన సలహాలు మీకు ఇస్తుంటారు.

కాని ప్రపంచమంతటా క్లియరసిల్ సహాయం పొందిన లక్షలాది తరుణ వయస్కులు ఇచ్చే సలహా ఫలవంతమైనది క్లియరసిల్....
క్లియరసిల్ మీ మొటిమల సమస్యకు ప్రత్యేకంగా తయారుచేయబడి సురక్షితంగా, సులభంగా ఔషధీయుక్తమైనది.

ఇప్పుడు మీపైనే అధికంగా ఆధారపడి వున్నది క్లియరసిల్‌ని వాడి మీ మొటిమలని నివారించుట మరియు అదుపు చేసుకొనుట ఇదిగో ఈ విధంగా :

- ప్రతిరోజూ రెండుసార్లు క్లియరసిల్ వాడండి. ఉదయం మరియు సాయంత్రం
- మీ ముఖమంతా క్లియరసిల్ రాయండి. మొటిమలపైన కొంచెం అదనంగా రాయండి.
- మొటిమలు పోయిన తరువాత కూడా వాడుతుండండి. ఎందు కంటే క్లియరసిల మొటిమలను అదుపు చేయునిమిత్తం అదనపు నూనెను పీల్చుకొని మొటిమలని అదుపుచేస్తుంది.

అద్భుతమైన త్రివిధ చర్య —
ఒక్క క్లియరసిల్ మాత్రమే త్రివిధ చర్యగలది.



1. మొటిమలను తెరుస్తుంది. —ప్రత్యేకమైన ఔషధ యుక్త చర్య మొటిమల పై చర్మాన్ని రేపుటలో సహాయపడుతుంది.

2. మొటిమలను మటుమాయంచేస్తుంది. —హానికరంగా ఒత్తకుండానే రసి వెలికివచ్చునట్లు చేస్తుంది.

3. మొటిమలను అరికడుతుంది. —అదనపు నూనెను పీల్చి మొటిమలను మటుమాయం చేయుటకు తోడ్పడుతుంది.



మీ ముఖం అందంగా తేటగా ఉంటే, మరి మీకు ప్రతిదినం ప్రతి నిముషం ఉల్లాసకరం!

ప్రపంచంలోని నం.1 పింపుల్ క్రీమ్

DBM/2115 TL

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.


వనితలకు మనవి

కొత్తరకం వంటలు
స్పష్టంగా వ్రాసి పంపితే
త్వరగా పరిశీలించ వీలు —సం.

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు.17.

M. A. English శ్రీ వెంకటేశ్వర/ నాగార్జున ఆంధ్ర యూనివర్సిటీలకు
కరస్పాండెన్సు కోర్సు ద్వారా
శిక్షణ ఇవ్వబడును.
అప్లికేషన్లకు ప్రాస్పెక్టసులకు రూ. 5/- పోస్టల్ ఆర్డర్ ఈ క్రింది అడ్రసుకు పంపండి.
'డైరక్టరు'
స్కాలర్స్ అకాడమి
గాంధీనగర్, విజయవాడ 5—20003.

సంతానము, గర్భాశయ వ్యాధులు, సుఖ ప్రసవము, సెక్స్ అంతరంగిక సమస్యలు, మొటిమలు, చర్మ



వ్యాధులకు అనుభవ చికిత్స.
పోస్టుద్వారా చికిత్సకలదు.
డా. యస్. సరోజినీదేవి
డా. వి. మధు
(సెక్స్ స్పెషలిస్ట్స్)
సరోజ నర్సింగ్ హోమ్
H.O శ్రీనివాసమహల్,
గవర్నరుపేట రోడ్డు, విజయవాడ—1.
బ్రాంచి: జిన్నాటవర్ శీలంవారివీధి గుంటూరు1

హైదరాబాద్ నోట్ బుక్

నౌబత్ పహాడ్‌పై నిషేధాజ్ఞలు :

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వల్ల మునిగిపోయే సంగమేశ్వరాలయాన్ని తెచ్చి రాజధానిలోని నవుబత్ పహాడ్‌పై స్థాపించి, ప్రస్తుతం వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉన్న కాలాపహాడ్‌కు, నవుబత్ పహాడ్‌కు వూయాల మార్గం వేసి నగర సౌందర్యాన్ని ఇనుమడింపజేయడానికి బిర్లా ధర్మ సంస్థ ఆరేడు సంవత్సరాల క్రితం ప్రయత్నించింది. కాని, ఆ ప్రయత్నానికి కొన్ని వర్గాల వారు అడ్డు తగిలారు. ఇప్పుడువేమన సాంస్కృతిక కేంద్రాన్ని స్థాపించాలని ప్రభుత్వం తలపెడితే మరొక విఘ్నం వచ్చింది. నవుబత్ పహాడ్ వక్ఫ్ ముస్లిం ధర్మశాఖకు సంబంధించిన ఆస్తిగనుక దానిపై ప్రభుత్వానికి ఎలాటి హక్కులేదని శ్రీ మహమ్మద్ జమాలుద్దీన్ దిక్షీ స్థానిక సివిల్ కోర్టులో హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌పై ఫిర్యాదు చేశారు. పోలీసుశాఖ వారు వైర్‌లెస్ ట్రాన్స్‌మిటర్ను పెట్టి దాంతో 1979లో కొంత భాగం ఆక్రమించుకొన్నారని ఆయన ఆరోపణ చేశారు. నవుబత్ పహాడ్‌పై ఒకప్పుడు మసీదు ఉండేదని దానిని 1945—46 ప్రాంతంలో సర్ మీర్జా ఇస్మాయిల్ హైదరాబాద్ రాష్ట్ర ప్రధానిగా ఉన్నప్పుడు మసీదును తొలగించి వినోద స్థలంగా చేయడం జరిగిందని కనుక మసీదును పునరుద్ధరించాలని కోరుతూ జులై నెలలో స్థానిక పత్రికలలో కొందరు అభ్యర్థించారు. కాని నాంపల్లి గ్రామపు సర్వే మ్యాపును బట్టి 1304 ఫసలీలో (1895 లో) నవుబత్ పహాడ్‌పై దేవాలయం ఉన్నట్లు స్పష్టమైన నిదర్శనాలు ఉన్నవని, ముస్లిం పాలకులు,ముస్లిం ప్రధానుల కాలంలో మసీదును పడగొట్టడమనేది వూహించరాని విషయంగనుక పునరుద్ధరణ జరిగితే దేవాలయ పునరుద్ధరనే జరుగాలిగాని మసీదు పునరుద్ధరణ కాదని స్థానిక పౌరులు ఒక కరపత్రం ప్రచురించారు. కోర్టు నిర్ణయం తెలిసే వరకు వేచి ఉండమని సర్వ జనామోదయోగ్యమయిన పరిష్కారం కనుగొంటామని ప్రభుత్వం ప్రకటించింది.

సోషలిస్టు పోరం :

ప్రజాస్వామ్య సోషలిస్టుపోరం నాయకుడు శ్రీ హైమవతీనందన్ బహుగుణ ఆగస్టు ఒకటవ తేదీన ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులో ఏర్పాటయిన ప్రజాస్వామ్య సోషలిస్టు పోరం సదస్సులో ప్రసంగిస్తూ, రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆయా రాష్ట్ర శాసనసభ్యులే ఎన్నుకోవాలిగాని ఢిల్లీనుంచి నియమితులు కారాదని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 12 సంవత్సరాలుగా పంచాయతీ మున్సిపల్ ఎన్నికలు జరుగలేదని, అలాటప్పుడు ప్రజాస్వామ్యం ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ కమిటీల నియామకమే జరుగుతున్నదిగాని, ఎన్నికలు జరగడం లేదని ప్రజాస్వామ్యం దేశంలో కొన వూపిరితో ఉన్నదని ఆయన విమర్శించారు. శ్రీమతి గాంధి వెనుకబడిన తరగతుల, బలహీన వర్గాలు, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, మైనారిటీలు— అనే ఐదు పేర్లను పంచ పాండవుల లాగ వల్లించడం తప్ప వారికేమీ చేయడం లేదని ఆయన ఎత్తి పొడిచారు. ఆర్థిక వ్యవస్థలో మార్పు వస్తే తప్ప ధరలు తగ్గవని కేంద్ర ప్రభుత్వం మాజీ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి తమ ప్రసంగంలో అన్నారు.


ఆంధ్రకేసరి 109వ జన్మదినోత్సవం :

ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశంగారి 109వ జన్మ దినోత్సవం ఆగస్టు 23న హైదరాబాద్‌లో "ప్రకాశం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంటు స్టడీస్" సంస్థ వారు జరుపుతున్నారు. ఈ సందర్భంలో ప్రకాశంగారి జీవిత విశేషాలు తెలిపే ఛాయా చిత్రాల ప్రదర్శనంకూడా జరుగుతుంది. ప్రకాశంగారు బహుముఖ ప్రజ్ఞాశాలి. ప్రజాసేవ, పత్రికా రచన, పార్లమెంటరీ కార్యక్రమం, నాటక రంగం, ఆర్థిక కార్యక్రమం—మొదలయిన రంగాలలో అగ్రేసరులు. ఈ జన్మదినోత్సవంలో ఆయన జ్ఞాపకార్థం చేయవలసిన కార్యక్రమాలుగూడ చర్చిస్తారు. ప్రకాశం సంస్థపక్షాన జరుగుతున్న ఈ ఉత్సవాన్ని నిర్వహించడానికి డాక్టర్ ఎం. వి. రాజగోపాల్, శ్రీయుతులు సి. కొండిపి, పి. వామనరావు, టి. డి. జగదీశన్, ఎస్. వి. ఎన్. రెడ్డి, డాక్టర్ టి. ఎస్. నారాయణరావులతో ఒక సంఘం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ప్రకాశం సంస్థతో ఈ ఉత్సవంలో సహకరిస్తున్నారు. ప్రదర్శనం ఉత్సవం దేశోద్ధారక భవనంలోని సురవర ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో ఆగస్టు 23న జరుగుతాయి.

ఉపశ్రుతి :

విధానసభకు గాని, పార్లమెంటుకు గాని 45 ఏళ్లలోపు వారిని పంపరాదని మురార్జీ అంటున్నారు గదా, మీకు నచ్చిందా? అనడిగారు ఒకరు నన్ను. అయ్యా, ఈ శరీరం అనిత్యం. ఎవరు ఎంత కాలం వుంటారో తెలియదు.కనుక సాధ్యమయినంత చిన్న వయస్సువారినే పంపడం మంచిది— అన్నారొక యువ రాజకీయవేత్త కల్పించుకొని.

—తిరుమల రామచంద్ర



చిన్నప్పటి నుంచీ తనను నీడలా కాపాడిన మనిషి దూరం కాగానే మరో నీడ కోసం, తోడు కోసం తహతహలాడిపోయాడతను. ఎదురు చూడగా ... చూడగా ... అందిన నీడ తనకన్నా పెద్దది... అందమైనది ... వయసులోనున్నది ... ఆత్మీయంగా అక్కున చేర్చి కాలేజీ పాఠాలనుండి జీవితపాఠాల వరకూ అన్నీ విడమర్చి బోధించ సాగిందామె... అంతవరకూ అతను అదృష్టవంతుడే! కానీ నలుగురూ కలిసి తమను విడదీయ జూస్తే, చివరికి ఆమే స్వయంగా మరొకరి నీడలోకి పోతున్నదని అతను అనుమానపడితే...?

సెప్టెంబర్ నెల 'చతుర' సమర్పించే సమగ్ర నవల, నండూరి రామకృష్ణ రచన ''నీడ'' మనుషుల మధ్య ఆత్మీయతలను ప్రదర్శించే సరికొత్త నవల. నవలతో పాటు అదనంగా అద్భుత 'చతుర ప్రపంచం', నవ్వించే 'చతుర మినీకతలు', అడుగడుగునా ఆకర్షణీయమైన ద్వివర్ణ చిత్రాలు 'చతుర' ప్రత్యేకతలు.

ఆఫ్ సెట్
ముద్రణలో
132 పేజీలు
125 పైసలే!

చతుర

ప్రతి నెలా *1* వ తేదీకి వెలువడే నవనవలా వేదిక

సరియైన ఎనామెల్ పెయింట్‌ను ఎంచుకోవడం సరియైనదే మరి, సరియైన తీరులో దానిని వాడటమూ అంతే మరి.

రండి, అది నెరొలాక్ పెయింట్స్ నుంచి తెలుసుకుందాం.




ఋతువులు మారుతూన్నప్పుడు, వాటి అనుసారంగానే చెక్క ఉబ్బుతుంది, వంగుతుంది లేదా చీటలు వారుతుంది. చాలా లోహాలు కూడా ఋతువుల ప్రభావానికి లోనవుతాయి. వాతావరణంలోని చెమ్మ లోహాలపై పడి ఆ ఒత్తిడివల్ల వంగి విరగటం మొదలెడతాయి.

ఎనామెల్ పెయింట్లు అసలు ముఖ్యంగా చెక్క, లోహాల ఉపరితలాలను సంరక్షించడం కోసమే తయారు చేయబడ్డాయి. సర్వోత్తమమైన ఎనామెల్ పెయింట్లు, అంటే **నెరొలాక్ సింథటిక్ ఎనామెల్** 'ఎల్‌కాయిడ్ రేజిన్' అధారంపై తయారైంది. వంటయిల్లు, స్నానాలగది, తలుపులులాంటి పెచ్చులు వూడి వాడుక రాపిడికి లోనయ్యే ప్రదేశాలకి ఎక్కువ మన్నిక, రక్షణా యిస్తుంది.



నెరొలాక్ సింథటిక్ ఎనామెల్ లో రక్షణ యిచ్చే యీ ప్రత్యేకతోబాటే యింకా కొన్ని లక్షణాలున్నాయి. దీని యొక్క రంగుల



శ్రేణి ఏ రకమైన చెక్క లేదా లోహాల యొక్క ఉపరితలాసైనా తమ మెరుపుతో అందం చిందేలా రంగు వేస్తుంది.

నెరొలాక్ పెయింట్స్, ఎంచుకోవడంలో మీ ఆలోచననీ, పరిజ్ఞానాన్నీ పెంచుతుంది. మేలైన ఎనామెల్ యొక్క ప్రత్యేకతలని యీ విధంగా మీరు గుర్తు పట్టచ్చు.

1 ఇది ఉపరితలాలకు సరియైన తీరులో పట్టుకుని వుంచాలి. వంపుల్లో, అతికించిన చోట్లలో పట్టుకుని అంటుకుని వుండాలి.

2 ఇది ఉపరితలాలని సరియైన పద్ధతిలో అంటి పెట్టుకుని ఉండి, అతి తేలికగా ఎక్కువలో ఎక్కువ జాగాకి పరుచుకోవాలి.

3 దాని తెలుపంటే శుద్ధమైన తెలుపు, అన్నిటికంటే తెల్లని తెలుపు, మరి ఏ పరిస్థితులలోనైనా సరే కంగుతిని పాలిన పసుపు రంగు రాకూడదు.



4 దాని రంగు అచ్చంగా నిజంగా ఆ మెరుపుతో ఉంటూ, ఏళ్ళ తరబడి అలాగే మాయని రీతిలో ఆ రంగును నిలబెట్టుకోవాలి

5 ఇది తొందరగా అరిపోవాలి. వెయ్యడం మరెంతో తేలిక కావాలి.

6 ఇది వెయ్యడం వల్ల మరింత మెరుగైన 'ఫినిష్', మన్నిక మెరుపు, యీ రెండూ కలిసొచ్చేలా ఉండాలి.

ఇంతకీ మీరు కనుక్కునేదేమిటంటే, **నెరొలాక్ సింథటిక్ ఎనామెల్** యీ అవసరాల్నన్నిటినీ పూర్తి చేస్తుందీ అని. మరి ఎక్కువ జాగాకి పరుచుకునే దీని లక్షణాన్ని చవకగా దొరికే యితర బ్రాండులతో పోల్చి చూసారసుకోండి, అప్పుడు తెలుస్తుంది మీకు, **నెరొలాక్ సింథటిక్ ఎనామెల్** మిగతా వాటికంటే ఎంతో పొదుపైనదీ అని. అంతేకాదు యీ పెయింట్ ప్రతిచోట దొరుకుతుంది మీకు.

మరి దీంతోబాటే మీరు గుర్తుంచుకోవలసింది ఏమిటంటే **నెరొలాక్ సింథటిక్ ఎనామెల్** ని ఎంచుకోవటం అన్నది మొదటి దశ మాత్రమేనని. ఇక మా ఎనామెల్ పెయింటు నుంచి ఎక్కువలో ఎక్కువ లాభాన్ని పొందాలంటే మాత్రం, దానిని సరియైన తీరులో పెయింటింగ్ చేయించడం అవసరం.

మరి నెరొలాక్ పెయింట్స్ దీన్ని కూడా చూపిస్తుంది మీకు.



"All you wanted to know about painting" నెరొలాక్ పెయింట్స్ పుస్తకం కోసం రాయండి. ఈ క్రింద యివ్వబడిన కూపన్‌ను నింపి వెంటనే పోస్టులో పంపించండి.



నెరొలాక్ పెయింట్స్

మనసుకు నచ్చేవి, యింట్లోవాళ్ళు అభిమానించేవి.

దయయుంచి నాకు నెరొలాక్ పెయింట్స్ పుస్తకం అనే ఇంగ్లీషులోగల ఒక ప్రతిని పంపించండి.

పేరు --

అడ్రసు ---

------------------------ పిన్ కోడ్ : ------------------------

గుడ్‌లాస్ నెరొలాక్ పెయింట్స్ లి.,
మార్కెటింగ్ విభాగం, పి.ఒ. బాక్స్ నం. 16322
బొంబాయి 400 013.

ULKA-GNP-164 TEL

164-B B